GOVERNMENT OF INDIA
NATIONAL LIBRARY, CALCUTTA.

Class No. Te 894.8132

Book No. M 822 S

N. L. 38.

MGIPC—S1—36 LNL/60—14-9-61—50,000.

శ్రీ

సంగీతగులోబకావలి.

ఆరంకముల నాటకరాజము.

(గ్రంథకర్త.)

చక్రావధానుల మాణిక్యశర్మగారు.

కృష్ణాజిల్లా భీమడోలుకాపురస్తులు బుక్కుసెల్లర్.

కురుకూరి సుబ్బారావుచే

ప్రకటింపబడియె.

కాకినాడ.

స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1923.

THE ANDHRA BOOK HOUSE

రిజిష్టరుడు కాపీరైటు] Sultan Bazar Hyderabad (A.P.) 1—0—0]

Te
894.8132
M822 s
SHELF LISTED

ఆశీస్సు.

సీ. కుముదహితుండు చకోరమ్ములకుబోలె
నాహ్లాదమొనరించునట్టివాడు
రుచిరవంతములౌచు రూఢికెక్కినకథా
సారమ్ములను వెదజల్లువాడు
కూరిమిచేనాంధ్రభారతిబోషింప
మించి గ్రంథములముద్రించువాడు
రిపుజనునైన గూరిమిజూచుసద్గుణ
భూషణంబులచేతఁ బొల్చువాఁడు
గీ. సులభముగ నెవ్వడట్టి పుస్తకములమ్మి
బాలభారతి బ్రచురించు వానినతని
రాజితాద్యక్షరముల పేర్గన్న సత్క
వులహితుని శ్రీరమాపతి బ్రోచుగాక !
ఉ. శ్రీ కురుకూరివంశభవశేఖరుడాంధ్రకళాభిమానిసు
శ్లోకుడు సుబ్బరావు కవిలోకమొనర్చిన గ్రంథరాజముల్
జేకొని పారితోషిక విశేషములం దనివొందజేసి య
స్తోకవిభూతినొప్పె మధుసూదనుడీతని బ్రోచుగావుతన్.

ఇట్లు,
చక్రావధానుల మాణిక్యశర్మ.

NATIONAL LIBRARY
NO. 4521
DATE 14.11.61
CALCUTTA

ఈ సంగీతగులో బకావళి నాటకమునందు వచ్చు పాత్రలు.

పురుషులు

1 వీర కేసరి—అమరావతీపురీశుడు

2 విజయనాదుడు	
3 విజయకీర్తి	
4 విజయసింహుడు	వీరకేసరిపుత్రులు
5 విజయరథుడు	
6 విజయసారధి	కథానాయకుడు

7 ధీవిశారదుడు—మంత్రి

8 భూతము

9 మొదటి యెరుకలవాడు

10 రెండవ యెరుకలవాడు

11 సేవకుడు, అనంగసేనభటుడు

12 ఇంద్రుడు

13 సునందుడు—విజయసారధిమంత్రి

14 అంధుడు

15 నీగ్రోబాలుడు

స్త్రీలు

16 కనకలత—విజయసారధితల్లి

17 అనంగసేన—ప్రతిష్ఠానపుర వేశ్య

18 ప్రసూన—బకావళి

19 మరిమళ—బకావళిచెల్లెలు

20 వల్లిక—పరిమళచెల్లెలు

21 రాగలత—బకావలితల్లి

22 సీగ్రో ఆడుది

23 సీగ్రో పిల్ల

ఈనాటకమున

విజయనాదునకు— వి-నా
విజయకీర్తికి— వి-కీ
విజయసింహునకు—వి-సిం
విజయరధునకు— వి-ర
విజయసారధికి— వి-సా

అనియు సంకేతము లేర్పరచబడినవి.



శ్రీసామ్రాజ్యభువనేశ్వర దేవతాయైనమః ఓమ్.

సంగీత గుల్బకావలి నాటకము.

నాంది.

ఉ. శ్రీనలరారుగల్పసుమ । శేఖర మర్మిలిసత్యభామకున్
గానుకజేసి యీర్ష్యదను । గట్టగనాత్మ దలంచు నంబికా
సూనునిగ్రుడ్డి మాన్పికృప । శోభిలలోకము జూపినట్టి, వి
జ్ఞాననిధాని మావిజయ । సారధి మిమ్మనిశమ్ము బ్రోచుతన్.

[పుష్పాంజలి సభమీఁదజల్లి]

సూత్రధారుడు—ఓహో రంగస్థలశోభ యెంతరమణీయముగనున్నది! నిరంతరనిబిడీకృత సకలధర్మశాస్త్ర ప్రసూనారామస్సంచారులును పరాక్రమ విభవోపేతులునగు నీసభ్యులు మేము ప్రదర్శింపబోవు దృశ్యకావ్య రసావగాహన కుతూహలులై యెట్లు నిరీక్షించుచున్నారో! కావున నిక విళంబనము సేయక మానటిని బిలచి యద్భుత శృంగారరసనిలయమైన ప్రేక్షణికమును ప్రదర్శింపజేసెదను గాక (తెరవంకజూచి) ఓసీ నాట్యలతా! వేవేగ నీయలంకారమును బూర్తిచేసికొని యొకసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశించి) జీవితేశ్వర! ఇదిగో వచ్చితి నేమియాజ్ఞ?

సూత్రి—ఓసీ ! ఈసభ్యులు మనమాడదలచిన రూపకమును సంద ర్శింపఁ దత్పరులగుచున్నారు కావున పాత్రివర్గమును సిద్ధపఱ చుటకై నిన్ను బిలచితిని. చక్కని సుప్రసిద్ధ పురాణకథనేదేని స్మృతికి దెమ్మా.

నటి—నాథా ! ఇదివరకు బురాణకథా నాటకముల నాడుచునే యు న్నాముకదా ! ఇప్పు డేనాటకమును బ్రయోగింపదలచినారో ఆనతీయుఁడు.

సూత్రి—చెలీ ! అందుచేతనే యిప్పుడు పారశీభాషలోని గులేబకా వలి యను కథను నాటకరూపమున నాడి, బాగుండునని త లంచుచున్నాను.

నటి—నాథా అట్లయిన శ్రీయుత అయినాపురపు సుందరరామయ్య గారు వ్రాసిన పుష్పలీలావతి యను నాటకమునా ఇప్పుడాడ దలచినది.

సూత్రి—ఓసీ రంగవల్లీ ! అదికాదు శృంగారరస తరంగిణియైన నా యితివృత్తమునే మరల బ్రహ్మశ్రీ చక్రావధానుల మాణిక్య శర్మగారు సంగీత గులేబకావలి యను నామముతో రచించి పాఠకలోకమున కొసంగియున్నారు. కావున దానినిప్పుడా శ్రయించిన బాగుండునని తలంచుచున్నాను.

నటి—నాథా ! దానికంటె నిప్పుడీ ప్రసూనయందు విశేష మే మున్నది.

సూత్రి—ప్రియురాల! ఆ యంశము నిప్పుడు చెప్పిన రుచించదు మన పాత్రివర్గము చదువునప్పుడే యాప్రసూనమునుండి మకరంద ము స్రవించి హృదయానందమును కలిగించెడి కావున దాని నే యిప్పుడాశ్రయించుదము.

నటి—ఆర్యా ! నేనెట్టి నాటకము నారంభించుట నన్ను నేడు బహిష్కరించుటకా మీయూహ.

సూత్ర—ప్రియురాల! నిన్నిప్పుడు బహిష్కరించినను విజయ సారథిని బహిష్కరించిన వీర కేసరి మహాపాలునటుల నుదకు నీవల ననేకదా నే నానందించుట! కావున సుప్రసన్నమైన యీవసంతమును గూర్చి నొకసారి గానము సేయుము.

నటి—నాథా ! అటులే చేసెదను.

చం. అలరెడుపుష్పవల్లికల గంధతగొల్పగ బాంధకోటి, కో
మలులద్రుగంచలంబులకు మానధనంబులు కోలుపోవ, రా
గలలితసుప్రసూనరము గాంచిహరించి మనోభిలాషలన్
మలపుకొనంగ బుష్పవతి మాధవసంగతి నొందె! యెప్పెడిన్.

సూత్ర—బాల ! ప్రియురాల ! ఎంతచక్కగ వసంతమును గూర్చి గానము చేసితివే ! సరే ఇంకరమ్ము పోవుదము.

(నిష్క్రమింతురు)

[ఇది ప్రస్తావన]



సంగీత గులోబకావళి నాటకము.

ప్రథమాంకము.

1 వ రంగము—సభాభవనము.

[వీరకేసరి మహారాజు ధీవిశారదునితో ప్రవేశించును]

వీరకే—అమాత్యశేఖర ! ధీవిశారద !

(1 వ పాట.)

ఉ. కన్నులులేని నాబ్రతుకు కాయలు పూవులులేని వృక్షమ
ట్లన్నులమిన్న వోయినగృహస్థునిజీవితమట్లు ధర్మసం
పన్నతలేనిరాజ్యము భానుఁడులేని దివంబనా సుతో
త్పన్నములేని గేహము వ్యర్థమువ్యర్థమువ్యర్థమెంతయున్.

ధీవిశా—రాజేంద్ర ! అది నిశ్చయమేకాని అత్యల్పుఁడు మొదలుకొని అవనీ సామ్రాజ్యమేలు చక్రవర్తి వఱకును నిత్యసుఖమునే కోరుకొనుచుండును కాని అయ్యది దైవనిర్ణయమును బట్టి జరుగుచుండును. కాని తమకోరిక ప్రకారము జఱుగదు.

ఉ. అల్పునిజక్రవర్తిగ ధరాధిపు నల్పునిజేయ బ్రహ్మ సం
కల్పమురీతిగాజఱుగు గావునఁ బెంతపమాచరించినన్
బాల్పడ దేరికిన్నిరత వైభవమో నరపాల ! పూర్వక
ర్మల్పరికింప నెల్లరను మానకకష్టసుఖాలనొంచెడున్.

కావున మీరు విచారింపకుఁడు, ఎప్పుడే కష్టముల నందవలెనో కా

న్నట్టి సుఖములఁ గుందూగనలేనో, అద్యాది ప్రార్థనకర్మము నను సరించి జరుగుచుందును.

సింహకే—మంత్రీ ! ధీవిశారద !

ఉ. తాయనుపుత్రికన్ విజయ సారథిఁ గొనిపోయి కానలం
దేయెడనో వధింపుమని తెంతయు వారివధింపకీవు న
న్నీ యసమానదుఃఖమున నేడ్తురముంచితి వక్కటక్కటా
శ్రేయమె ! నీకు నో సచివ శేఖర ! భూపతియాజ్ఞమీరగన్.

నాకీ యంధత్వమును నీవు చేచేతలఁ దెచ్చిపెట్టితివి ! నిక్కంబుగ నీ యంతటి కృతఘ్నుఁడు లేఁడు సుమీ !

ధీవిశా—మహీపాలచంద్రమ ! అట్లయినను అయినను నాకు ద్రోహము రాదు.

చం. కనకలతామతల్లిసిజ గన్నుత తేజము దాల్చినట్టిమీ
తనయుని జేయుచేతిలన ఖండింపగ లేక పోతినో
మనుజవరేణ్యా! యొక్కపుడు మారణకారమైన వస్తువే
యనివడి ప్రాణముల్ నిలుప వచ్చును బ్రహ్మదయందలంచినన్.

(౨ పాట.) కావున సూత వైరాగ్యము నవలంబించుము.

వీరకే—ఓయి ! దైవజ్ఞశిఖామణీ! యొకండావిధంబుగ నీపంచమ పుత్రునెప్పుడు వీక్షింతువో అప్పుడే నీకంధత్వము ప్రాప్తించునని ఘంటాపథంబుగ జెప్పనందులకు వ్యతిరిక్తముగ జరుగునా ! అంతియె కాక యెవనిఁ వీక్షించినంతనే నాకంధత్వము వచ్చునో వాడే మరల నట్టి శ్రద్ధతనను మాన్పుట కుపకరించునని నీవు చెప్పుట విశ్వాసపాత్రముగ లేదు. నీవు నాయెడల జేసిన యపరాధము నీవిధముగ సవరించుకొనుచున్నావు.

ధీవి—మహారాజ ! బ్రహ్మదయందలంచిన నుపకరింపగూడదా యని యంటిని కాని తప్పక మీయంధత్వము నావిజయసారథియే మాన్పజాలునని నేను స్థిరకరింప జాలను.

వీర—అగునుకదా! అట్టివాఁడవేల యీవిధంబుగ నాశత్రువుఁ జంపక విడచితివి! కావున నీవే నా యీ యాపదకు కారణభూతుఁడవు మఱియు [illegible] బ్రతికించితివా! అదియును గారాదు.

ధీవిశా—అయ్యా! నా ప్రయత్నమున సుంతయును లోపము సేయలేదు.

ఉ. చాటగ బంపినాఁడ భటు । సంగతి దేశములందు నిన్న రా
ఘాటముగా నవాంబని బ । కావలి పుష్పవన ప్రసూనమున్
బోటర వంచు దెత్తునను । పుత్రుఁడొకండును దోపఁ డెంతయు
రాటవ మొందుచుండెను । బ్రహ్మవిధానముల ఘ్యుమాగదా.

వీరకే—మంత్రీ! అఫ్రసూనై కావలి పుష్పవనములోని గూలాబీ పూవును దెచ్చువాఁడెవ్వఁడో రాలేదని మనము చింతిల్ల నేల?

ఉ. ఆపదకున్ బ్రధానుఁడగు । నైదవపుత్రుని బారఁ ద్రోలిసన్
నాపసువంశమానవ్రతకు । నైమఱి యిర్వురు పుత్రులుండఁగం
దీపురుషుండునై చుమ । దీనవిపత్తును మున్నురాదె! నా
పాపపుగర్మదోషములు । నంతలముం జెఱటంచు నేర్చెదన్.

ధీవి—మహారాజ! అఫ్రసూనై కావలి యుద్యానవనమందలి గూలాబీ పువ్వును దెచ్చినవారి కర్ధరాజ్యమిచ్చెదమని చాటబంపినవార్త విని కుమారులాకర్ణించియు నా ప్రయత్నమును గుఱించి ప్రయత్నింపక రాజ్యముమాట దేవుఁడెఱుఁగును ఆ దుర్భరకష్టముల బడజాలమని తలంచుట వారి యసమర్థత విశదీకరింపఁబడుచున్నది.

వీరకే—మంత్రిపుంగవా! వారట్లుపేక్షచేసినను వారలను బ్రత్యక్షముగ నడిగి తెలిసికొందును. నా పుత్రులే నా వంతదీర్ప లేకున్న నెవరిలా నా యాపదకడ్డుపడువారు! కావున వారిని వేగనిటకు రప్పింపుము.

భవి—చిత్తము ఓరీ ! ప్రతీహారీ ! ఎవ్వఁడురా అక్కడ !

ప్రతీహా—(ప్రవేశించి) స్వామి ! మీ రాజాజ్ఞకై వేచియున్నారు.

భవి—నీవుపోయి రాజాజ్ఞయైనదని చెప్పి రాజపుత్రులను సభ్యాంతరమునకు దోడ్కొని రమ్ము పొమ్ము.

ప్రతీ—చిత్తము (నిష్క్రమించును)

[విజయనాద, విజయకీర్తి, విజయసింహ, విజయరథులు ప్రవేశించెదరు]

కుమారులు—జనకా మీకివే వందనములాచరించుచున్నాము.

వీరకేస—కుమారులారా ! ఆయుష్మంతులై దిగంతవిశ్రాంత యశోధనులై పితృవాక్యపరిపాలనాచరులై వర్ధిల్లుఁడు మీరందరి యుచితాసనముల గూరుచుండుఁడు.

అందరు—(కూరుచుందురు)

వి. నా—తండ్రి !

మ. మనుబల్యంబునుపంగ నేమిటికి సామ్రాజ్యంబుపై శత్రువ
ర్గము దండెత్తెనె ! చోరులే యెడల మార్గమ్ముల్ వడిన్ద్రోచిరే !
శ్రమములు కల్గెనె! సాధుసంతతికి దుర్మార్గాళి చేనెల్ల స
స్యములన్ బాడొనరించెనే! మృగములే మ్యా! తెల్పవే! తీర్చెదన్.

వి.కీ—ఆర్యా ! మాఅన్నగారు విజయనాథుని వాక్యములకు బ్రత్యుత్తరంబిచ్చెద నేని యెట్టి దుస్తర కార్యమునైనను జేసి మీమెప్పును బడయుదుము.

వి.సిం—తండ్రీ మీయానతి యయ్యెనేని దేశములనెల్ల హస్తగతములుగ జేసెదము.

వి.ర—జనకా ! మీయాజ్ఞయైనదే తడవుగ ముల్లోకముల జాపజుట్టగజుట్టి మీముందు బెట్టెదము.

వీరకే—(తనలో) ఔరా ! వట్టిగొడ్డున కార్పులు మెండగునదియే

కాబోలును వాగ్మూరులెన్నటికి గార్యశూరులు కాజాలరు అయినను వీరి సామర్థ్యముల నరసెదనుగాక (ప్ర) పుత్రులార

ఉ. కిన్నలగ్రుడ్డివోవగబ కీ కావలిపువ్వువన ప్రసూనముఁ
బన్నుగ దెచ్చువానికిధ కీ వంబుగనిచ్చెదనర్థరాజ్యమం
చెన్నొవిధాలజాటవి కీ రే! చేవ్రలేమటిలేవొవిరాకు నిం
టన్నసుబోవ్రనాలసి ఐ కీ డ్రవతిభుల్ఘన కార్యశూరులే.

పుత్రులార ! మాంగ్లోకముల జయించి నామోప్రలబెట్లెదమని వృథా వాగాడంబరములసేయు టిగారే కార్యముసేయగలరని సంతసించి యిమ్మనుపుడునో యి ఆప్రసూనము కు.

వి-నా—(తనలో) అక్కటా మాజ కుంకు మాయసమర్థతను గనిపెట్టినాడే ! తరువాత కార్యనిర్వాహకత్వము నెట్లున్నను ప్రస్తుతమీతని కాహ్లాదము కలుగునట్లు భాషించెదనుగాక (ప్ర) జనకా ! సర్వజ్ఞులైన మీవంటివారు కుమారులు సమర్థులైనను హీనులగా నిరసించుట పుత్రులకు శ్రేయముగార్ప దలచి కదా యింతయును మీకలంపేదో చెప్పుడు

చం. కొమరుల స్వల్పకార్యమున కీ కున్ బురికొల్పగరాదుధాత్రిదర్ప్ర
వ్యముకు నాసజెంగా బెర కీ వారసి బంపుట యుక్తమంచు ధ
ర్మముదలపోసి యోగతి బు కీ రంబుల జాటితిరం తెకాని యా
సుమముగ్రహించి రండని త్రి కీ శుద్ధిగనుమ్మనుపంగ బోవమే.

వి-కీ—అంమలకే అయిన సంవియమేమి ఒక్కత్రుటిలో నాప్రసూనరాజమును దెచ్చెదము.

వీరకే—ఆహా కుమారులార ! మీాయసమర్థతను జక్కగ సవరించికొన్నారోయి వత్సలార !

ఉ. ఈవిధిగండ్లు వోయిజగ కీ తీశ్వరసృష్టి విచిత్రవైభవం
బేవిధనుండునో ! కనుల కీ కింతయుగోపక కట్ట ! అంధకా

రావహాకూపమందు బొరలాడుచునుండెడు తండ్రి ఖేదముం
బోవగజేయ బుత్రకులె పూనకయున్న బరుల్ వహింతురే.

మీరు నాయాజ్ఞలేకయే దైవవశమున బ్రాప్తించిన నాయంధత్వము
ను దొలంగించు నోషధికలదని వినినంతనే మీరు ప్రయత్నించినావ్య
థను దీర్చుటుచితము బిడ్డలారా! యెందులకీ శుష్కాలాపములు.

వి-నా—జనకా! మీరు మమ్మట్లు నిరసింపకుడు.

వీరకే—నేను యథార్థమును స్పష్టీకరించినాను అంతియెకాక.

ఉ. ఎప్పుడు నాకు దృష్టిహరి యించెను యప్పుడె మీరదేవిధిం
దప్పనియందు యోజనయ థావిధిజేసి ప్రసూనరాజముం
జప్పునదెచ్చినన్ననుప జాలరె! నాసుతులైన నెన్ని యో
తిప్పలనొందియున్నను బి త్ప్రాణము దీర్పగలారెపుత్రకుల్.

వి-నా—తండ్రీ! మీరుచెప్పిన దంతయు యథార్థము మీకీదుర్దశ
ప్రాప్తించగనే మేమందులకై ప్రయత్నింపక యుపేక్షచేసినం
దులకు క్షమింపవలెను.

వి-కీ—(తనలో) ఓహో దైవమా! ఈదుర్భర కార్యము మాతలమీ
దనే బెట్టితివా! అక్కటా ఆప్రసూనై కావటె పుష్పోద్యాన
రక్షకురాలు రాక్షసియుని విందుము దానిచేతులో మాకు జా
వుప్రాసినద కాబోలును.

వి-సిం—(జనాంతికముగ) విజయకీర్తి! నీలోననేదియో యోజించు
కొనుచున్నావే! ఏమని.

వి-కీ—(రహస్యము) యోజించుట కేమున్నదోయి దుర్భరమైనకొండ
విరిగి తలమీద బడినదికదా! యిక జావక బ్రతుకుదుమా
యని యోజించుచున్నాను.

వి-సిం—అన్నా! నేను నటులే యోజించుచున్నాను మనతండ్రి తో
లుతనే మనతో జెప్పక దేశములలో నెప్పుడట్లు పాటింపించి

నాఁడో అప్పుడే మనకా కార్యభారము దప్పినదికదా! యని
సంతసించితిని కాని యిప్పుడు మన ప్రారబ్ధముచాలక మనమీఁ
ద నేవిఱచుకొని పడినది యిక నేమిగతియో తెలకున్నది.

వి-ర——(సమీపించి) అన్నలారా! మన విజయనామని ప్రతాకము
లు మనకొంపగూడ ముంచినవి యిక నేమనుకొనినను లాభ
ము లేదు మనలుగురిలో నొకఁడా కార్యమునకు బూనుకొని
రెండవవాఁ డుపేకుచేసిన వానితల నిప్పుడే నరుకుదు.

వి-నా——(తమ్ములసమీపించి) తమ్ములార! మీఁగుసగుసలుమానుడు
ప్రస్తుతము మనము వాగ్వ్యారతమైన జ్ఞాపకున్న మంత్రిణ
ములకిప్పుడే నీటిబొట్లు విడువవలసినదే.

వి-కీ——సరే నీయిచ్చవచ్చినట్లు చేయుము యీవ్యాజమున బరదేశ
ములనైన జూడవచ్చును అటుతర్వాత జూచికొందము.

వి-నా——జనకా! మాకిప్పుడేమియాజ్ఞ.

వీరకే——పుత్రా! ఇప్పుడేమియాజ్ఞ యని యడుగుచుంటివా! నీపరా
క్రమమెల్ల నీమాటచేతనే చూపబడి దిచాలుజాలు నడిగితివి
కావున జెప్పెదవినుము.

మ. అవనీరాజ్య రమాధిపత్యమునకీ ౯ యంధుండ నర్హుండు బు
ద్ధివిశేషంబునలో పరాక్రమభుజో ౯ ద్రేకంబునుం జూపియో
స్తవనీయ ప్రసవంబుదెచ్చి పరిశు ౯ ద్ధంబైన నాదృష్టిపై
భవమీయందగు లేక యున్ననిచే ౯ బ్రాణంబులందీయరే.

వి-నా——శివశివా! తండ్రీ! పాపముశమించుగాక మీరట్టి పితృహం
తకుమమ్ము బూన్తురా!

వీరకే——పుత్రులార! మీరునాకు నిజమైన పుత్రులే అయిన యెడల
నీవెంటనేదియో యొకండు జేయుడు మఱియును.

చం. జనకుని యాజ్ఞచేత రఘు ౯ సత్తముఁడాలిని దోడుకొంచుగా
ననములకేగలేదె! జన ౯ నాథకులాంతకుఁడైన భార్గవుం

డనుపమ మాతృకంఠముఖ । రాసినిద్రుంపఁడె తండ్రిమాటచే
తనె పితృవాక్యపాలనము । దప్పక సేయరె పుత్రులైనచో.

వి-నా.—ఆహా! ఆర్యా! ఎంతమాట పలికితిరి!

(3. పాట.)

మ. జనకా! యీవిపరీత వాక్యముల మా । స్వాంతంబులం గాల్పఁగా
జనునే! మీదగుగ్రుడ్డి మాన్పుటకు బు । ష్పశ్రేష్ఠముం దెచ్చికీ
ర్తిని జెన్నారఁగ లేమె మూఢులమె! దో । ర్వీర్యంబు లేదే! భవ
త్తనయు శ్రేష్ఠులమైన మాకు నృపచం । ద్రా! వీరసింహాగ్రణీ.

వీరకే.—పుత్రా! మీరెంతటి పరాక్రమనిధులైనను సముద్రోదకమెంత ప్రయోజనకరమో మీప్రతాపమంతనిరుపయోగము. వేయి మాటలతో నేల?

ఉ. మాటలచేత నీగఁగ । మండలమంట మహాద్భుతంబుగా
గోటలగట్టు నేర్పుమన । కుంగల దంతియె కాని కాళులా
దాటవు వీధిగుమ్మము ని । తాంతము విక్రమమున్నచో నిరా
ఘాటముగాఁగ బొమ్ము కొడు । కా! ప్రసవంబును దెమ్ము వేగమే.

ఎందులకింతచర్య మీకు సమర్థతయేయున్న వేగబోయి యాప్రసూనరాజమును దెచ్చి నాయంధత్వమును బాపుడు లేకున్న మీరిర్వురును నా మొగమునిక జూడనవసరము లేదు.

వి-నా.—జనకా! అటులైన నిదిగో నిపుడే పోవుచున్నాము. ఆజ్ఞనొసంగుడు.

వీరకే.—మంచిది వేగబోయి సఫలీకృతమనోరథులై రండు పొండు.

ధీవిశా.—రాజకుమారులార! తండ్రిగారి ప్రబోధనచేత వీరావేశముతో బోవనుంకించుచున్నారు కాని ఆబకావలియుండు ప్రదేశమెట్టిదియో మీకించుకంతయు దెలియదని నేను తలంచెదను.

వి-నా.—మంత్రివర్యా! సంపూర్తిగ దెలియకపోవచ్చు నయిన నెఱిం

గినంత చెప్పెద నాకర్ణింపుము ఆబకావలి యింద్రసభలో భరత
విద్యను బ్రదర్శించుచు నప్రమత్తురాలై సంచరించుటచే బురం
దరునిచే శపింపబడిన యచ్చరకన్నియయని వింటిమి.

ధీవి—అగునది సత్యమే కాని ఆస్త్రీరత్నము గులాబీపూవుల యొక్క
పేరసూలికను ధరించుటచేఁ గులాబైకావలియనియుఁ బ్రసూ
నైకావళి యనియు బ్రసూన యనియు గూడ వాడుదురు మఱి
యు స్త్రీమాహాత్మ్యమును జెప్పెదవినుము.

మ. నవలావణ్యవతీ లలామలనుగ ఽ న్నట్టి శ్రీధరుండైన యా
శివుడైనన్ బరమేష్ఠియైనను తప ఽ శ్శ్రీయుక్తులౌ మానులై
నవిమోహాబ్ధిని మున్గి మైమరచియు ఽ న్మాదంబుచే నాత్మకా
ర్యవిశేషంబుల వీడిబుచ్చుదురు న ఽ త్నా! యెట్లువర్ణింతునో.

వి-నా—అమాత్యశేఖర! సుందరాంగుల వీక్షించిన మనసుచలించి
యాత్మకార్యదీక్ష నగ్నిపాలు సేసి కొందురని యెఱుంగుదుము.

వీరకే—వత్సలార! అన్నియు నెఱుంగుదుననుచున్నవారే చివరకధో
గతుల పాలుబడుదురు స్త్రీయంత్రప్రభావము కడుచెడ్డది
సుమీ!

సీ. లావణ్యవతుల క ఽ ళ్యాణమూర్తులజూడ
భ్రమయుమనో వికా ఽ రములుగలుగు
రమణులతో భాష ఽ ణములాడినంత నే
యమృతంబుద్రావిన ఽ యట్టులుండు
జవ్వనితో బరి ఽ చయము జేసిన యెంత
నిజకార్యసంతతుల్ ఽ నీటగలయు
తరుణులతో విహా ఽ రమ్ము సంధిల్లిన
బ్రాణాంతమైనవి ఽ పత్తుకలుగు

గీ. నట్టికామినినే క్రియ ఽ బుట్టులోన
బెట్టిబ్రసవంబు వెత్తురో ఽ పట్టులార

సులభమన రాదు కార్యము — ౯ సూటిచెటిగి
చేసికొనిరండు సుఫల సం ౯ సిద్ధిగాను.

వి-నా—తండ్రీ! మీరందులకై శంకింపవలదు.

శా. ఆలావణ్యవతీ లలామకపట ౯ వ్యామోహవాచాలతా
జాలంబుల్ దెగద్రెంప పాలఁయన ౯ స్థైర్యంబునుం దాల్పమే
యేలా! చిత్తమునందు దత్తరిలనా ౯ యేణాక్షిమా ధైర్యముల్
వ్రీలంజేయుటసున్న నమ్ముడిక నీ ౯ వేతండ్రి మాకాజ్ఞలన్.

వీర కే—బిడ్డలార! ఆపుస్త్రీ సామాన్య వనితయని తలంచుచున్నా
రు కాబోలును.

చం. సురపతి శాపవిూయగ వ ౯ సుంధరబుట్టెను దేవవేశ్యయా
తరుణి మహాత్ములైన ముని ౯ తల్లజులన్ నిజ వీక్షణంబులన్
గరుగగజేసి వారల య ౯ ఖండతపంబుల బూదిజేసెనీ
వరయగ నెంతవాడవు బ ౯ కావలియుచ్చుల జిక్కకుండగన్

వి-నా—జనకా! అది దేవవేశ్యయైననుసరియే నాగలోక వేశ్యయైనను
సరియే దాని మాయాజాలములో మేము దగుల్కొనము మ
మ్ముల దీవించిపంపుడు కృతకార్యులమై వెంటనే వచ్చెదము.

వీర కే—కుమారులార! అటులైన బ్రస్థానవిజయమును గాంచిరండు.

కుమారులు—తండ్రీ మీకివే పదివేల వందనములు.

వీర కే—వత్సలార విజయసిద్ధిని గాంచిరండు.

కుమా—(నిష్క్రమించెదరు.)

వీర కే—మంత్రీ! ధీవిశారద!

మ. జరచేడస్నినపాడు మేని వయిగాం ౯ తుల్ గుబ్బడ్డినైతంచుదు
ర్భరకార్యంబునకై మదాత్మసములన్ ౯ రాజ్యాధికారార్హులన్
బరుపాలాపములాడి పంపితినిగ ౯ వ్వంగొంటకై సన్మణీ
బరముల్ విల్లుకు బోసినట్లు పరితా ౯ పంబేర్చె నన్నీ మొదలన్.

ధీవి—మహారాజా! మీరు వత్సలకొఱకై విచారించిన భవిష్యత్కార్యమునకు భంగము కాగలదు కావున బెంగబెట్టుకొనవలదు కానిండు మీయదృష్టము బాగుండిన వీరివలన గాకున్నను మఱియొక మహాత్ముఁడెవఁడేని యాగులాబీపూవును దెచ్చి మీమనస్తాపమును బాపకూడదా! సర్వదా మీకు దైవసహాయము కలుగును గాక మనమిక గాల్యకృత్యమునకై పోవుదమురండు.

వీరకే—మంచిది నడువుము (ఇద్దరు నిష్క్రమింతురు.)

2. వ రంగము:—అరణ్యము.

(విజయసారథి రాతిన్నెపై గూరుచుండి ప్రవేశించును.)

విజయసారథి—(ఆలోచననభినయించుచు) అహా! విధినిర్ణయములవిలంఘ్యంబులుకదా!

(4. పాట.)

ఉ. రామునియంతవాని నిజ రాజ్యపదంబును బాపి కానన
స్తోమమునం జరింపగను ద్రోలెను బ్రహ్మకృపావిహీనుఁడై
యీమెయి నన్ను గాంచదని యెంతయునంధతగల్గెనంచు నా
భూమివిభుండు నన్ను వన భూముల పాలొనరించె నక్కటా.

నాతండ్రి నన్ను గాంచుటచేతనే తన కంధత్వంబు కల్గెనని తలంచినాఁడు కాని తనపురాకృతకర్మఫలమని తలపోయఁడయ్యెను. హుం (నిర్వేదముతో) నాప్రారబ్ధమిట్లుండ నెట్లు తలపోయును.

సీ. పితకునంధతను గల్పించెదు నేను నా
తల్లికడుపున నుద్భవిల్లనేల
యుద్భవిల్లితిగాక యుర్వీశ్వరుఁడు నన్ను
జననితో వనులకు బనుపనేల
శపించుకో మృగవ్యాపారుఁడై మేము
చరియించువనిలోన దిరుగనేల

దిరిగెడుగాక వి ధిప్రేరణమునవన్
బరికించియంధత బడయనేల
గీ. శివశివా ! జనకుని యంధు చేసినట్టి
నాదుబ్రతుకేల మతిగాల్ప నారమేశ !
యిట్టిపాపపుజన్మ నా కేలగల్గ
జేసినాడవు చంపక శ్రీనివాస !

(తెరలో) ఓహో రాజ పరిచారకులార ! మహా వీరకేసరి మహారాజుగారి యంధత్వమును మాన్పజాలు గులాబీపుష్పమును దెచ్చుటకై విజయనాదాది కుమార చతుష్టయము ప్రసూనై కావలి వనమునకు బోవుచున్నారు కావున మీరందరా రాచబిడ్డల ననుసరించి పొండు.

వి—(ఆశ్చర్యముతో నాలకించి) ఆహా ! ఏమీ నా జనకుని యంధత్వమును మాన్పునట్టి ప్రసూనరాజమును దెచ్చుటకై నా యన్నలు ప్రసూనై కావలి వనమునకు బోవుచున్నారా ! ఓహో నా తండ్రిగారి యంధత్వము మాన్పజాలిన యౌషధరాజము కూడ గలదా ! అట్లయిననికేమి.

ఉ. ఏకలుషాత్మమోమునొక యిందుకచూచినదండ్రియంధుడై
వ్యాకుల మందుచుండునె! త దంధతవాపు ప్రసూనమాధరన్
జేకురుసంచునా చరిత చిత్తమువిన్న నుపేక్షసేయునే
లోకమువ్రక్కలించి యెటు లో సమకూర్చెదుగాకభక్తినై.

నా తండ్రిగారి యంధత్వమును మాన్పజాలిన ప్రసూనరాజము బకావలి వనంబున నున్నదని వినుటచే నా మనఃపరితాపమునందు సగము హరించిపోయినది యీ సంగతిని మా తల్లికెఱింగించి నేనుగూడ మారువేషముతో మా అన్నలవెంబడినే పోయి యా ప్రసవమును దెచ్చి నాతండ్రి యంధత్వమును బాపెదనుగాక.

కనకలక (ప్రవేశించి) కుమారా! విజయసారధి నేను భీష్మైకాదశి యగుట

చే నీయరణ్యైక సులీప్రాంతమందలి యుమామహేశ్వరు
నారాధింప బోవుచున్నారు మనమును పోయి యా స్వామిని
సేవింతము రమ్ము.

వి-సా—ఓహో ? తల్లీ ! అలాగునా ! ఉమామహేశ్వరార్చన
మనకును ముఖ్యమైనదియే అటులే పోవచ్చును గాని నేను
నొక్క చల్లనిమాట వింటి నమ్మ.

కనక—అదేమిమాటరా నాయనా !

వి-సా—ఏమందునా !

చం. తనుగని యంధుడైన జనకున్ నాధుని గ్రుడ్డిని మాన్పజాలు మం
దును సుమరాజమున్ గడి మి శోకతియింపగ నాసహోదరుల్
బడివడి బోవుచుండిరటు వంటి మహాపద యున్నదంచు నే
వినియు నుపేక్షసేయదగునే ! తెలసీయవె ! పోయితెచ్చెదన్.

కనక—బిడ్డా ! నిన్ను విడిచి నేనెంటిగ మనజాలగనోయి

చం. పతిక్రుపలేక యుండ్వన వాసశ్రమన్ దపియించుచుండినన్
సుతుడగు నిన్ను జూచికొని శోకమునందు సగంబుబాసి జీ
వితమును బుచ్చుచుంటి దగునే ! పసికూనవు నన్ను వీడనే
గతి బ్రతుకంగ నేర్తు గొడుకా ! సుమరాజము దేవ నేర్తువే!

నా నా నీవుమాంత్రము నన్ను విడచి పోవలదు ఆ ప్రసూనరాజము
అనేక రక్షోపిశాచ పరిరక్షితమై బకావలి వనమున నున్నదని నేను
మున్నే వినియున్నాను నీవా కార్యభారమెట్టిదో యెఱుంగక సిద్ధపడు
చున్నావు నాయనా ! నా మాటవినుము పోవలదు.

వి-సా—హుం వెళ్లితల్లీ.

సీ. అఖిలరాక్షసుల సంహారంబు గావింప
నాహస్తమున గృపాణంబులేదె !

ఆపిశాచులనెల్ల నవలకు ద్రోయంగ
నానోట దగినమంత్రములు లేవె!
దానిమోసమునకు దగుబదిరెట్లు మో
సముబన్న నాచెంత శక్తిలేదె!
ఆబకావలిసి శ తాపాగ్ని మోహాప
శము దెల్పింప విజ్ఞాన సరణిలేదె!

గీ. ఆసుమోపవనంబున నలరుచుట్టి
ప్రసవరాజముసంఘత బాపజాలు
దానినెటిగెదు బుద్ధిసుంతయును లేదె!
వేగనను బంపుమో యమ్మ! వేనువాడ.

(5 పాట)

కనక — అక్కటా! కుమార! నీవట్లు పట్టుపట్టకుము నీవు తొలుదొల్త నా రాక్షసి పిశాచాంగులనోర్చి యానగమున బ్రవేశించుటయే దుష్కరము ప్రవేశింతువో తరువాత నా వేశ్యామాయలలో దగుల్కొనుట నిక్కము కావున.

చం. చనదగ దెన్ని చెప్పినను సాధ్వి వేశ్యలు చేయుమాయలం
గునను దైన నేరవు వి ధూతుడవల్లన జంద్రనాక్రమిం
చినగతి మాయమాటలను జెప్పి స్వకార్యము నగ్నిగాల్చునో
యనుగుకుమార! నీకుదగునా! వెలనాతులతోడి కార్యముల్.

వి-పా — ఇసీ! బీరురాల! ఏమిపలికితివే!

ఉ. ధీరునకున్ గుమారివయి ధీరుని పాణిగ్రహించియుండియున్
ధరునిబుత్రి నన్ను గని ధీరచరిత్రములన్ బఠించి మా
తీరునన్ను గాంచగను ధీవరు తండ్రికి గండ్లమోవ దో
స్సారత బూవుదెచ్చి కలువంబును బాపెదనన్న నొప్పవో.

తల్లీ! నా పితరునకు నా వలన గలిగిన విపత్తును నేను మాన్పెదనన్న

సమ్మతింపకున్న దానవు నేను నీమాటల నిక విశ్వసించువాడనుకాను నీ సమ్మతితో బనిలేకయే పోవువాడను (వెడలఁబోవును)

కనక—ఆ తాళుము తాళుము (చేయిపట్టుకొని) వత్సా! అటులే సమ్మతించెదను గాని నీవు పోయినచోట నీ కార్యము సఫలమైయెందో లేక విపత్తుల పాలైపోయెదవో యేమోనాకెట్లు తెలియునోయి నా మనంబు శంకాకులిత మగుచున్నదికనా.

వి-నా—అమ్మా! అటులైన నీవీఖడ్గమును జెంతనుంచుకొనుము దీని కాంతి యెప్పుడు తగ్గునో అప్పుడు నాకేదో విపత్తు మూడెనని తలంపుము (ఖడ్గమిచ్చి) మఱియును నాకార్య సఫలమగునట్లు నన్నాశీర్వదించి పంపుము యెల్లినను నేను పోవక తీరను.

కనక—నాయనా! అటులే యాశీర్వదించి పంపెదనుగాక.

సీ. పుట్టించి పోషించి గిట్టించు పరమేష్ఠి
విష్ణ్వీశులైనయా వేల్పులార!
కాలంబు దెల్పుచు కాంతినిచ్చెడు చంద్ర
ఖరకరముఖనవ గ్రహములార!
యెనిమిది దిక్కుల నెనసి రక్షించుచు
వరలుచునుండు దిక్పాలులార!
సకల జీవాజీవ సంసృష్టిసేయు మూ
లంబైన పంచ భూతంబులార!

గీ. నామనోనాథు గుర్జ్జి మా స్వంగబుష్ప
రాజమును దేవనెంచి యుగ్రారణ్యములకు
బోవయత్నించు వీనినా పుత్రుమీరు
కావరే నందనముసేతు గరుణమీర.

వత్సా ! నీవు సుఖంబు, బోయి సులభంబుగ గార్యఫలమును బొంది క్షేమంబుగ రమ్ము. నేనే పతివ్రతనైతినేని నీ కార్యమునందు తోడ్పడు గాక.

వి-సా—తల్లీ ! పోయివచ్చెద నికిదే నమస్కారము.

కనక—బిడ్డా ! చిరంజీవివై సఫలీకృత మనోరథుండవై సుఖంబుగ గీర్తిలక్ష్మిని జేపట్టి రమ్ము పొమ్ము.

(ఇద్దరు నిష్క్రమించెదరు)

National Library,
Calcutta 27

సంగీత గులోబకావళి నాటకము.

ద్వితీయాంకము.

1 వ రంగము—ప్రతిష్ఠాన పురవీధి.

(విజయసారథి ప్రవేశించును)

విజయసా—ఆహా! ఈ ప్రతిష్ఠాన పురసౌందర్య మెంత రమణీయముగ నున్నది!

(6 పాట.)

శా. ఔరా! సౌధసుధామరీచికలుచం । ద్రాంకంబు మాయింతనెం
తో రమ్యంబుగనున్నత స్థితులఁజే । యు వీధికిన్ హర్ష వి
స్తారంబున్ గలిగించె నీవరప్రతి । ష్ఠానాఖ్య పట్నంబహా
శౌరిస్థానమ ద్వారకాపుర మహా । సంపత్తులన్ మించెడున్.

ఆహా! ఈ పట్టణమున వసించినవారిని మహాభోగ పరాయణులనక తప్పదు.

చం. అడవుల గొండలన్దిరిగి । నట్టిశ్రమల్ హరియించెనిందు నే
నడుగిడగానె యీ పురసు । ఖాతిశయంబు నుతింపశక్యమే
వడివడి నేగుదెంచితిని । భ్రాంతలఁటి చరింపనైన నె
వ్వెడలను నాకు గన్పడక । యేగిరి వారదియేమి చిత్రమో.

కానిమ్ము పట్టణమునైన వారిజాడ దెలిసికొనలేకపోదునా!

(చూచి) ఔరా! ఏమిచెప్పవమ్మా యీగోడకు వ్రేలంగట్టినది! ఆహా

చం. కడుసొగసైన చిత్రఫల । కంబిది దీనినిగాంచినంతనే
యెడలున బుల్కలుంబొడమె । నూరక చిత్తము సంచలించె ని

ప్పడతి నిజస్వరూపశుభ - వైభవము న్గనులారఁజూడ నె
వ్వఁడు మరుబారికగ్గమయి - ప్రాణము దానికిధారవోయఁడే.

ఆహా! ఈ మెలనాఁగ యందం బేమని వినుతింతును!

సీ. నీరజాతము వేలు - నీరజాతముఁబోలు
కందోలుసుందర - కంధరంబు
కంధరమ్మును మీరు - గుంధరమ్ములతీరు
కచభారములనారు - కుచభరంబు
కాంచనంబునుబోలు - గాంచనంబునుమించు
నాతిమైకాంతియా - నాససొబగు
ఘసలమ్ములనుమించు - గిసలయమ్ములనెంచు
నలికాలకములు పా - ణులసారంగు.

గీ. నారయీనాఁసిరికివె - య్యారులైన
జాలుదారె! దీనియందంబు - సన్నుతింప
గలుపకైనను వేనోళ్ల - దిలువకైన
శక్యమే! భామలోశబ్ద - సమితికలదె!

ఈ చిత్రఫలకమ్మును జిత్రింపబడిన యీ సుందరాంగి యెందైననుండు నో లేక చిత్రకారుడు తన కరలాఘవ మీరీతి జూపించినాడో నిజం బుగ నున్న యెడల

ఉ. చూచినవారు నవ్విననుఁ - శుంఠయితండని నిందజేసినన్
రాచకొలంబు సర్వమును - రవ్వలపాలయి పోవుగాక నే
నిచపలాక్షిఁగౌఁగిటను - నెంతయు దారిచి ముద్దులాడి, కే
ళీచతురత్వమేర్పడఁగ - ళీయనిపించనె! వేయియేటికిన్.

(నిదానించిచూచి) ఓహో యీ చిత్రపటముక్రింద నేదియో వ్రాయబడియున్నదె చదివెదనుగాక ఓ సరసాగ్రగణ్యులార!

4521 dt 14. 11. 61

శా. ద్యూతప్రక్రియ మీరలేగెలిచి న । న్నోడించినన్ నా ధన
వ్రాతంబున్ గొనుకొంచు నన్నునుభవ । త్వాదద్వ యీదాసిగా
బ్రీతిన్ జేకొనుడట్లు కాకమఱి మీ । రేయోడినన్ మీసిరుల్
జేతఃప్రీతిని నాకొసంగుచును దా । సీభూతులైయుండరే.

అట్లు నాతో జూదంబాడలేనివారు నీకోడిపోయితిమని యీక్రింద మీ చేవ్రాలుచేసి మరలిపొండు" ఇట్లు కంకణము గట్టుకొని ప్రచురపరచిన అనంగసేనయను వేశ్య" ఔరా! ఏమీ! యీ యనంగసేన మనోగర్వము.

ఉ. భీతియొకింతలేక నడి । వీధిని బత్రికగట్టె దీనితో
ద్యూతమునాడి గెల్వఁగ । నోపునతుడొక్కడు లేకపోయెనే!
వేతలపోతలేలయిక । వేశ్యనుగెల్చి తదీయసంపదల్
బ్రీతిగస్వీకరించుచుహ । రించెదదాని యఖర్వగర్వమున్.

ఓహో! దీనితో జూదమాడువాడే ఢంకాను మ్రోగింపవలెనట ద్యూతమునకును రణమునకుబిలచినప్పుడు పోవకుండుట రాజధర్మము కాదు కావున నేనీవేశ్యతో దప్పక జూదమాడి గెల్చెదనుగాక యిపుడీ ఢంకాను మ్రోగించెదను (తప్పెట వాయించును) అదిగో మరల గృహములోనుండి తప్పెటమ్రోత వినవచ్చుచున్నది అందుచేత వచ్చుచున్నానని తెలుపుచున్నది కాబోలును అదిగో యెవ్వతెయో యిటులే వచ్చుచున్నది.

ఉ॥ ఎవ్వతెయో యొయారముగ । నీదెసకున్ జనుదెంచుచుండె నీ
జవ్వనిదాసికావలయు । జక్కదనాలకు జిక్కయాచు దా
బుఫ్వాలకావిపావడను । బొల్పుగదాల్చి వచ్చుచుండె నా
పువ్విలుకానిచేతి నవ । మోహనబాణమనంగనద్దిరా.

బలే బలే; ఏమి దీని యొయ్యారము ఏమీ దీని సొగసు.

రమణిక—(ప్రవేశించి) స్వామి! మీకివే పతివేలదండములు.

వి-సా—రమణీ! నీకు భద్రమగుగాక! నీవాయనంగసేన కేమగుదువు?

రమ—అయ్యా నాపేరు నీకెవరు చెప్పినారు?

వి-సా— నీ శృంగారమే చెప్పినది యింతమాత్రమున కొరులుకా వలయునా!

రమ—(తనలో) ఓహో యీతడు చూచినంతనే నాపేరు దెలిసికొనెనే! యీతడు తప్పక మాయనంగసేనను ద్యూతమందు జయించునని తోచుచున్నది (ప్ర) అయ్యా నేనామె చేటికను మీరీఢక్కా నెందులకుమ్రోగించిరి?

వి-సా—ఎందులకై మ్రోగింపవలయునో అందులకై మ్రోగించితిని.

రమ—మీరాయనంగ సేనతో ద్యూతమాడిగెల్తురనినా మీయూహ?

వి-సా—ఆ! సందియమేమి!

రమ—మీవంటివారిదివరకనేకులువచ్చిమోసపోయినారుసుడీ!

వి-సా—నావంటివారుకాని నేను రాలేదుకద!

రమ—మీరేవచ్చిన నిట్లు విచ్చలవిడి చరింతురా!

వి-సా—చరింపక భయమా!

రమ—బందెలో గృశించుచుందురుకదా!

వి.సా—ఆ ఏమీ అనంగసేన భుజలతాబంధకారాగారమునా?

రమ—కాదుకాదు యినుపసంకెల దగిలించుకొని నల్లరాతి చెరసాలలో.

వి-సా—మీయనంగసేన మాయాద్యూతము నాచెంతబనికిరాదు.

రమ—ఏమీ! మాయాద్యూతమా!

వి-సా—ఆ అగును నిశ్శంశయముగ మాయాద్యూతమే.

రమ—(తనలో) ఇతడు మా యనంగసేన పిల్లినెత్తిమీద దీపముబెట్టి యాక్రీడను మూషికమునుంచి మెటికలువిరువగానే పాచికల సవరణజేయునట్లు లెంకకు నలవాటుచేసిన సంగతి యీ వన్నె

కాదు తెలిసికొనెనా యేమిచెప్పనూ (ప్రి) అయ్యో! మా యాద్యూతమునుట కాధారము లేదే!

వి-సా—అట్టిభిల్లిని మ యా ద్యూతమునగాక ధర్మద్యూతమున గెల్వ గలుగునా!

రమ—(తనలో) ఓహోహో మాసఖి పిల్లినెత్తిని దీపముబెట్టి యా మునిని తెలిసికొనినాడు (ప్రకాశము) రాజపుత్రా! మాయా ద్యూతమును మెడ నిదివరకనేకులు తెలిసికొనలేకుందురా!

వి-సా—ఓసీ నాచెంత నీబూంకులుమానుము యిదివరకే లికలు దానికి వశులౌటచేత ధర్మద్యూతమున రాగు నేనంగీకరింపను.

రమ—(తనలో) ఓహో! పిల్లిచెంత నెలుకయుండుటనిగూడ దెలిసికొ న్నాడే. యిక నీతడింతప్పక మాసఖినోడించితీరునుగాని నేడీతని కితెంబుమ మాయనంగనేనకు గర్వభంగమైన నేనానందించెద ను (ప్రకాశము) స్వామి! పిల్లియు నెలుకయు నామెచే బెంప బడుచుంటచే జనువున నాటసమయమునందుండగలవు అంత మాత్రమున మాయాజూదమనరాదు.

వి-సా—(తనలో) ఓహో యీ సంభాషణతో బిల్లియు నెలుకయు గూడ నాసమయమున నుండునని తేలినది అందువలన వాటి యుపయోగమేదో యుండవలయును. యీ రెండును పారిపోవు టకొకముంగిస నొకదానిని గొంపోయెదనుగాక (ప్ర) ఓసీ ర మణీ! నీవు మంచిదానవు గనుక చెప్పుచున్నాను. ద్యూతస మయమువందు బిడాలమును మూషికమును లేకున్న ననంగసే నపాటులెట్లుండునో నీయంతరాత్మకే యెఱుక. అంతకుమించి నేనిప్పుడు పలుకరాదు నీకు నేను జయించినపిమ్మట గొప్పపా రితోషిక మిచ్చెదను.

రమ—అయ్యో! ఆ గొడవలన్నియు నాకేల మిమ్ములదోద్గొని ర మ్మన్నది కావున లోపలకు దయచేయుడు.

వి-సా—నిప్పుడేయి యనంగసేనవచ్చి స్వయముగ దోడ్కొనిపోవలె
ననిచెప్పుము మర్యాద నతిక్రమించినవారు శిక్షలకు బాల్పడు
దురని చెప్పుము పొమ్ము వేగ దానిని బంపుము.

రసు—చిత్తము (త. లో) నేటితో నసంగసేనకు బరాభవము స్థిరము
(నిష్క్రమించును.)

వి సా—సహవ్వా! నాకు నా ప్రాణసఖి సంభాషణమే నాకుపకారము
కలిగించి నేను నిల్లినింకయు పెనిమిటియు బల్కగనే యీచే
ష్టిల్లియన్నియు స్థిరము జేసికొని అనంగసే దూ్యతసమయము
నందు మెలగిన సమీపమున నుంచికొనునని నిస్పష్టపరచి
నది. నేను దానికి బ్రతిక్రియనాలోచించి ముగిసనొక దానిని
గొంపోయెదగాక.

(అనంగసేన ప్రవేశించుచు)

అనంగ—(8 పాదం) (తా ...) హా! సఖీ! యీ భువనమోహ
నాకారుని సౌందర్యము

చ ॥ ఇది వేళ కెందరో ప్రకు కీర్తించిన్న జయించవచ్చి సం
హ వలను మాకొసంగి చెలి బాధ నిగుడించుడలేదె! నా
మది యుప్పొంగజొచ్చెనె! యి మానుమసుందగుపిజూడ, న
గ్నిదగ్ధ వెంగీతిగర గెగ ధపితవ్యమదెట్టులు ఎదో.

వహ్వ యీయుందగా బోలిన నాగ ఘగ దరాదిబృందారక సంగో
హమ్ము గాడ గాన జాలము కాహ చూచినకొలది నాహృదయసీమ
నానందతరంగమ్ము లధికములగుచున్నవే!

సీ. సకలకల్యాణ లక్షణములీమోహనా
కారుపైమివ్వల జెన్నారుచుండె
సామ్రాజ్యలక్ష్మికా స్థానపీఠిక వోలె
వక్షస్థలంబు భాస్వంతమయ్యె

విజ్ఞానరమ తాండ । వించెను శమము,
మహిత మోముఖ చంద్రి । మండలమున
అసమాన విక్రమ । లసమా మైభుజ
శాఖలొప్పెను । కల్పశాఖుల గ.

గీ॥ ఇట్టి త్రిభువ సుందరు । గాయ నట్టి
దానిజన్మము వ్యర్థము । ధాత్రిఁ
దన తెలుగును ద్యూత వి । ద్యా విధానము
నెట్టులో పిరంగిలయుగ । బట్టుపట్టి.

యీ మనోహరాంగునితో సంభాషించి యతని నా మనః కమలము కంపించుచున్నది కావున సమీపించెదనుగాక. (సమీపించును.)

(9) పాట.

వి-సా-ము. ఆదిగా! యీ కోమలనాగ నెన్నడలయో । యూర్యారంబు వేశ్యా [నహా
పవియూర్వశ్మిదాని తీన నగా । భాగ్యల్లోలాంగ్యా సం
పద ల్పాంకల నొప్పవస్తునుకు నో । భల్ హార్చ్చసంపూర్ణ శా
రదచంద్రిన్యతివింద నెమ్మొగము నా । రా! యెంత సౌంద [ర్యమో

అనంగ—ఓ పురుషకిం రవా!

కం. స్వాగతమో విటరాయడ
స్వాగతము స్వీకరింపు । నరిగి ఏమా
రాగరసాబ్ధిని దేలిచు
రాగదె మాంగ్రహము శుభ ప । రంపరలందన్॥

వి-సా—ఓసీ అనంగసే !

కం. రాగము లేక యెపైకను
రాగము జూపించు వేశ్య । రమణికి మా సం

యోగము ద్యూతమునందు
రోగము గలిగించునేమొ । యోజన గనుమీ॥

అనంగ—ఓ పురుషాగ్రణీ! మీ పేరెయ్యది కులమెయ్యది?

వి-సా—సుక్షత్రియకులమే నాకులము నామము విజయసారథి యందురు.

అనంగ—మహానుభావ! గెల్చుటకు నోడుటకు దైవాధీనములుకదా అద్దాని నెవ్వరు ముందుగ నిర్ణయింపగలరు దయయుంచి గృహములోనికి విచ్చేయుడు.

వి-సా—ఓసీ! అనంగసేన!

ఉ. ఏనొక రాజపుత్రుడను । హీనపుజాతివి వేశ్యవీవు నీ
జానెడు పొట్టనింపుకొన । సత్పురుషావలిద్యూతమందునన్
మానుగ నోడబుచ్చి ధన । మండలి గైకొని గర్వమంది వి
జ్ఞానము లేక వందనము । సల్పకయుండిన నెట్లు వచ్చెదన్.

అనంగ—ఆర్యా! వందనము సేయకుండుట నాయపరాధమే క్షమింపుడు.

సీ. ఇదిగో నమస్కారం । మిక రావె విటరాయ (నమస్కరించును.)

వి-సా—శుష్కవందనములు । సుఖములిడునె

అనంగ—పుష్పహారంబిదే! । పురుష! చేకొనిరావె (పూదండవేయును)

వి-సా—భుజలతాహార విస్ఫూర్తి యగునె!

అనం—కర్పూరవిడెమిదే । కైకొనరాగదే (తాంబూలమిచ్చును)

వి-సా—ముద్దులులేని తాం । బూలమేల!

అనం—యూరకేవచ్చునా । ద్యూతమాడక సఖా!

వి-సా—యోజనలేలనా । కే జయంబు

అనం—గీ. చాలుమాటలతోడనే । వేళగడచె

వి. శా — మాటలేకున్నఁ గలుగునే మన్ననంబు

అనం — నిన్ను మన్నింతురా వెఱ్ఱి పాపి సీయ ముసఁగి

వి-సా — నీదు కెమ్మోవి తేటతేనియ నొసఁగుము॥

అనం — ఓహో! రాజకుమార యుక్తులకు బ్రయుక్తి బన్నుచున్నావే?

వి-సా — మాయుక్తు లెప్పుడును పైవే కదా

అనంగ — విజయసారధి!

మ. నను జూదంబున గెల్వకుండగనే విశ్రాణంబుగా బల్కి నం
తనె చేకూరునె! మామకీన భుజబంధాశ్లేష సౌఖ్యంబు చుం
బన సౌభాగ్యము నాదు మోవిసుధ సామ్రాజ్యంబు దేవేంద్ర భో
గనిధానంబును భూమిపాలసుత లోకగ్రామణీ! ధీమణీ.

వి-సా — ఓసీ అనంగసేన నిన్ను ద్యూతమందు గెలువలే నియేనా నీ యభిప్రాయము?

చం. అరనిమిషంబులోన విజయంబును గాంచి త్వదీయవిస్రా మా
ధరసుధ గ్రోలి కౌగిటను దార్చి చుంబన మాచరించి నీ
సిరులను గాముకేళి సుఖసిద్ధియుఁ గాంచెద జూడుమిప్పుడే
యరమర లేల రమ్ము వెలయాలిరో! నీగరువం బడంచెదన్॥

(యిద్దరు నిష్క్రమింతురు)

2 వ రంగము కేళీ మందిరము.

రమణిక — (ప్రవేశించి) నేను వచ్చిన రాకుమారుని మాయానంగసేన ను ద్యూతఖేలనమునందు బరాజితునిగా జేయునని తలంచెద ను మాయజమానురాలి యాజ్ఞాప్రకారము నేనీ పిల్లినెత్తిమీద దీపము పెట్టి యెలుక క్రిందనుంచి పోయెదనుగాక (అట్లు చేయును)

(విజయసారధి అనంగసేనయు బ్రవేశించెదరు)

అనంగ — ఓ రాజమరాళమ! యీసింహాసన మలంకరించుము.

వి-సా — అటులే కూరుచుండెదను. ఓమరాళీ! నీవును నాసన్నిధిని గూరుచుండుము.

ఇద్దరు — (కూర్చుండెదరు)

అనంగ — ఓ సరసశిఖామణీ! మీచాతుర్యము నేఁడే చూచెదను గాక ద్యూతమునకు ముందుగా నించుక గాన సుధారసమును ద్రావెదరా.

వి-సా — అనంగసేనా! అందుకు సందియమేమి!

సీ. వార్గశ్రీమంబులు మావ్రశాఖములలోత్త
సంగీత మొకదాన జనుడు కాదె!
కార్వ్యదీక్షలగలుగు కమునాదిగోపాల
గానంబు విజ్ఞ గరిమ కాదె!
బహళికవాపి సంగీతమ్ము చిత్తముల్ కరగ జేయు
గానంబు చామర గ్రాహి కాదె!
ఆనందవార్ధిని యోగ్యులలరాగ సంగీతంబు
గీత బుపియు నాటే యూరించె!

గీ. శ్రీవణపేరు సుధారసంబ్రవము కాదె!
విమలగంధర్వసత్కళా విభవమెల్ల
నట్టి మోహనసంగీత మాలకించు
వెంగలిచె! వర్ధన అనంగసే!

అనంగ — అటులైన నాలకింపుము (సంగీతము పాడును)

(9) పాట

వి-సా — బాగు బాగు అనంగసేన!

చ. శిలలు చెమర్చె వ్యాధముల జెల్వపు బల్లవముల్ జనించె బ
క్షులు చెవులప్పళించె సుర సుందరి కోమలగాత్రవైఖరీ
కలనను నీవు రాగముల గల్పనసేయగ నంగసేన! నీ
వ్వులఘు తరప్రమోదర సమ్మును మునించితి వేమి చెప్పమర

అనం—ఓ భూలోకపంచబాణ! గాఁ దలి యభిమానంబు చేత మీ రట్లనుచున్నారు గాని నాగానము త సుఖప్రదమని నేను తలంపను.

వి-సా—కాక నన్ని విధములఁ గానీ వ్వాక్యము యత్యంత సుఖప్రదమే సుమీ. దియనుగాక నీవనంగిసే కేదగుకొను యేమంటావా!

సీ. పంచబాణునకు నో పద్మాక్షి పేర్మిఁ జేసెను
సాఖ్య బహుమాన్య మోహాపరంచె
సురుచా వమాబోలు తెరు నీ కన్నెను
వైరియై నా దవంగసాగె
సించువిల్లుని నా యముయు దరుని
యాలకాశిరో దలనవ్వడంబడె?
కంతునిగోరు నీ కాంత! నీ శీతేక
ణాముల నాన దిసి ప్రియముజేసె

గీ. అక్క లారా! నారదుఁ ముగుదుని
సునుజిల్క నెక్కలు నేకపికాది
గవము శ్రీవణపుటముల వ్రక్క లించె
గాఢ నంగి సేవ కావె! చెలియ.

ఓ వేశ్యారత్నమ నీగాన సుధారసమును గ్రోలుటచే నాకు నొడలెఱుంగ నంతటినిద్దుర వచ్చుచున్నది.

అన —(లేచి) ఈసిద్దుగసమయమున నితని నోడించుట గడుసులభము కాని ద్యూతమునది పెదనుగాక (ప్రకాశము) మనో హర! అప్పుడే నిద్దురవచ్చుచున్న మాటిదూతమాడుట యెప్పుడు న న్నుగెల్చి నగసాలాపగోష్ఠినుండుట యెప్పుడు?

వి-సా—మించిపోయినదేమి తరువాత నిన్ను జయింపగూడదా!

అనం—ఏమోవిూరే జయింతురని యెట్లునిశ్చయించెదరు?

వి-సా—తరువాత విషయము జెప్పజాలను కాని ద్యూతవిషమునని న్ను జయించుటనిశ్చయము

అనంగ—తరువాత విషయమునేది?

వి-సా—అనంగ తంత్రమ్మున.

అనం—అబ్బో! యీగడప దాటినగదా!

వి-సా—ఈగడప నిదివఱకే దాటితిని. సంశయముమేల ఆగడప సంగతి నిగురించియే యాలోచించుచున్నాడను.

అనం—కుటిలచేతనా!

వి-సా—కాదు పోటరితనము

అనం—పోటరితనము జూపుటకు రాచరికముకాదు పాచికలు

వి-సా—రాచరికము గనుక నే పాచికలగెలుపు

అనంగ—శుష్క వాక్యములకేమి దుష్కరముకదా!

వి-సా—శుష్కములుకావు సూనృతములే పుష్కరుడనై నిరిష్కములగెలిచెదను.

అనం—నివర్గభములవలె పత్యక్షమైన దానికింతముష్కరమా!

వి-సా—ముష్కరముకాకేమి మునుపాటికిని ముష్కరమే.

అనం—అటులైన సిబంగారు పాచికలు మీరుకైకొనుడు నేనివెండిపాచికలను గొనెదను (పాచికలిచ్చి) మీరింకులకై యొలిపందెమున నెంతయొడ్డెదరో యొడ్డుడు.

వి-సా—నేనిదే రెండులక్షల బంగారునాణెముల నొడ్డితిని. యొలిపందెము నాది నీవెంతకాచితివో చెప్పుము.

అనం—నేనును రెండులక్షల నొడ్డితిని మీరోడితిరేని మీధనంబంతయు నాకిచ్చి నాకారాగృహమునవుండుడు. నేనోడితినేని నాసర్వసంపదలను నేను మీయధీనము. పైపందెములు లేవు చంపుభ్యగలవు.

వి-సా—ఓహోహో యనంగసేనా! పిటుకులు నా చెంతబడినకిరావు నత
కు బైరాటలు బైపందెములు కలవు దోషకాడిన సగము గెల్పు
రెండుజోడులు పండిన పూర్తిగెలుపు.

అనం—సరే ఆడుము

ఇద్దరు—(ఆడుదురు)

వి-సా—ఇదిగో చూచితివా! నీకంటెముందుగ నాజోడుపండినది

అనం—సరియే యిదిగో పందెముతో నాజోడునుపంతును

వి-సా—నీజోడు నాచేబడిగాని పండదు

అనం—పరిహాసము కేమి యిదే నాజోడు పండినది

వి-సా—నీరెండవజోడు పండకుండ నారెండవజోడిప్పుడే పండగలదు
చూచుచుండుము (పందెము వేయును)

అనంగ—(మెటికలుపిగువ పిల్లితలవంచును)

వి-సా—(మూగిసను విసువబలి పారిపోవును దీపమారిపోవును)

అనంగ—ఓహోహో మోసముచేసెదవా! రాజపుత్రి దీపమార్పెదవా!

వి-సా—నీవిదివరకనేక దీపములార్పుటచే దేవుడే నీదీపమార్పినాడు

అనం—(విజయసారథ చేతులు పట్టుకొని) ఓయీ మాయకాడా
నీచేతులు నేను దీపమువచ్చువరకును విడువను ఆగుము.

వి-సా—ఏమి యోనుచేత?

అనం—సిన్న దీపమువచ్చులోపల బడిః పందెమును మార్చెదవు ఓసీ
రమణీకా వేగదీపికను దెమ్ము.

వి-సా—అటులైన నీపడినపందెము స్థిరమైన దేనా!

అనంగ—(తనలో) యీపాపుగా నెలుకసవరణ చేయకుండునా!(ప్ర)
ఆ ఖాయమె ముమ్మాటికిని ఖాయమే

రమణిక—(దీపమును దెచ్చిపెట్టును)

వి-సా—నాపందెమొంతపడినదో నీవేచూడుమా

అసంగ—ఏమీ నీపందెమా చక్క పగడంపడినది

వి-సా—అట్లైన నా రెండవ జోడు పడినదే నీవోడిపోతివి అనంగనే నా తేతెమ్ము నీధనాగారముల బీగములు (మొలలోనితాళపు చెవులను దీసికొనును)

అసంగ—(తనలో) అక్కట! కపటద్యూతమును గల్పించి యిది వరకే రాజపుత్రులబరిభవించి వారల జెఱసాలనలంచుంచిన పాపఫలము నేఁడు బద్ధలైనది అయినను నాకు దగు రసికాగ్రగణ్యుడు లభించినందులకు నానందమునే పొందుచున్నాను (ప్రకాశము) ఓ నవమన్మథాకార! విజయసారథ!

చ. తొలుత నె చెప్పినాడ వల । ద్యూతము నందు జయింతునంచు న
ట్టులె నను గెల్చినాప్పటకు । నొంకరిమాటల తోడ నేల నా
యలఘుభుజాలతో గృహము । నందున జేరి సమస్త బంధనం
బులగు సుమేషుయుద్ధమున । బూర్ణజయంబును గాంచగల్గుదే!

వి-సా—నేనందులకు బ్రత్యుత్తరమిదివఱకే యొసంగితిని ఆవిషమున నిన్ను జూచినది మొదలు నాకు భయమేతోచుచున్నది యేమందువా!

సీ. వదనమా సౌందర్య । సదనమైనను మోహ
పంద్రిలో ముంచున । న్భయము తోచె
చూపులా మారుని । తూపులైనా మది
వ్రక్కలించెడునంచు । భయము దోచె
గుబ్బలా మరుపైడి । కొండలై వక్షంబు
బగులజేయునటంచు । భయము దోచె
బాహులా మన్మథ । పాశంబులైనట్టి
పడవేయునంచును । భయము దోచె

గీ. పలుకులు ననంగ సేనలై । పఱగునట్టి
శుకపిక వ్రజ పరభృత । నికరమట్లు

చెవులుచిల్లులువడగగూసె నుభయంబు
దోచె మరునని విజయంబు దుర్ఘటంబు.

అనం—ఓహో; ఎంతవగకాడవు యెంతనెరజాణవు యెంతచతురుడ
వోయి విజయసారధి ! నీకీభయములుచు తప్పవు పంచబా
ణయుద్ధమున నపజయమును తప్పదు.

వి-సా—ఏమీ ! తప్పదా

అనంగ—ఎంతమాత్రమును తప్పదు

వి-సా—ఎందుచేత

అనం—నా బాహులతాబంధమ్మున జిక్కుటచేత

వి-సా—నామనసు చిక్కలేదే యీశరీరము మాత్రము చిక్కిననేమి
చేయగలవు.

అనం—ఒక్కశరీరమేగాదు నీహృదయముగూడ నాయాధీనమైనది.

వి-సా—అదినిముత్తవ్వతిరమైనగాదు

అనం—నాముత్తవ్వతిరముకానిమాట సత్యమేకాని నాతరమైనది.

వి-సా—ఎట్లయినది.

అనం—తస్కరించితివి,

వి-సా—ఓహో నీకు ద్యూతమునందేగాక చౌర్యమునందుగూడ బరిశ్ర
మకలదా !

అనం—ఆరెంటికిని జతనేగదా !

వి-సా—సరే బాగున్నది అట్లయిన నీవుతస్కరించిన ధనమును గొం
పొమ్ము.

అనంగ—ఇదిగో గొంపోవుచున్నాను (కౌగిటబట్టితీసికొనిపోవును)

(నిష్క్రమణము)

3. రంగము—కారాగృహము.

(విజయసారధి అనంగసేనతో బ్రవేశించును)

విజయసా—అనంగసేన ! ద్యూతమునోడించి వారివారి సర్వధనంబులజేకొని నీవు కారాగారమునం బుంచిన వారలనీవలకు రప్పింపుము.

అనం—మనోహర ! ఆ చెరసాలబీగములు మీచెంత నేయున్నవి కదా !

వి-సా—అటులైన సరియే (బీగములదీసి) ఓ కారాగృహబద్ధులార ! మిమ్మందరవిడచిపుచ్చెద నీవలకువచ్చి మీమీకులగోత్రనామములజెప్పుడు.

[శిక్షితులు ప్రవేశించెదరు.]

1 పురు—అయ్యా నేను ఘూర్జరనాథునిపుత్రుడను రామజీవనుడను.

2 పురు—నేనువంగరాజసూనుడను నన్ను గుమారప్రసాదనియందురు.

3 పురు—స్వామి ! నేనుకళింగ మహీపతికొమరుడను సంజీవపాత్రుడందురు.

4 పురు—మహానుభావ నేను నాసోదరులమరావతీపురాధీశ్వరుడైన వీరకేసరిమహీపాలుని కుమారులము కారణాంతరమున దేశసంచారము సేయుచు నీయనంగసేనతో జూదమాడి యోడి యీయవస్థననుభవించుచున్నాము. నాపేరువిజయనాథుడు యితడువిజయకీర్తి యీతడువిజయసింహుడు యీతడువిజయరధుడు దయయుంచి మమ్ము విడచెదరేని యెన్నడిట్టిపనులకు బోవకబుద్ధికలిగి బ్రతుకువారము.

వి-సా—ఓరాజపుత్రులారా !

చం. తెలిసియొబుద్ధిలేకయొ ! ప్ర । తిష్ఠయటంచుమదిందలంచియో
పలుగుతనాననీచెలియ । పట్టిప్రతిజ్ఞతథావిధంబుగా
గలుషము నీచకార్యమును । గౌరవహీనమటంచు నెంచకీ
కలనను జూదమాడిచెఱ । గష్టములందగమీకు శ్రేయమే.

4 పురు—చిత్తము మాయవివేకమే మమ్మిట్టులలచినది యనుగ్రహించుడు.

వి-సా—మఱియునో రాకుమారులారా !

శా. ఏయే మూర్ఖుట కార్యభారములనొ తేమాళ్లపై దాల్చిమీ
రీయుగ్రాటవులన్ బురంబులభయో ద్రేకంబులాకొండలన్
గాయంబుల్వడిదూలనేగుటకుసం కల్పంబులన్ జేసిరో
ఆయా కార్యములన్ స్మరింపకిటద్యూ తాసక్తిమైనుందురే.

కావున నెన్నటికి నెట్టివారును ద్యూతాసక్తిచే మెలంగరాదు.

4 పురు—చిత్తము మేమిక మేల్కొలిపి వర్తింతుము మమ్ము విడిపించుడు.

వి-సా—నేనుగోరిన యా వాలోకట్ట యొసంగెదరేని మిమ్ముల విడిపించెదను సమ్మతమేనా !

4 పురు—అయ్యా ! తప్పక నీయాయా వాలుక కంగీకరించెదము.

వి-సా—అట్లయిన సరియే ఓరీ సేవకా ! విసాయునకు నక్షరములు కమ్ముద్రికనుగాల్చి పరనారీగుని వీపులమీదను రకు వేసి వీరివీరిధనంబులను వీరికిచ్చియంపివేయుము.

సేవకుడు—చిత్తము (శిక్షితులతో నిష్క్రమించును.)

అనంగ—మనోహరా ! వీరలనివిధంబుగ నచ్చువోసి విడచుటకు హేతువెయ్యది.

వి-సా—ఆముద్రిక వలన వీరిని నీబదికము నుండి నేను విడిపించినట్లు స్పష్టపడగలదు వారిలో నా అగ్రజులు నల్వురున్నారు నన్ను గాంచుటచే సంధత్వముకలిగిన నాతండ్రిగారి గుడ్డితనమాన్పుటకై ప్రసూనైకావలి యుద్యానవనమునందలి గులాబీపూవును దెచ్చుటకుబోవుచు మధ్యనీజూదమునడి యిట్లు చెరదగిలినారు నేనును వారివెనువెంటనేపోయి యాగులాబీపుష్పమును

దెచ్చుటకై బోవుదు నీవృత్తాంతము నారసి నిన్నరసి జయంబు బడసి నిన్ను గలసి అలసి సొలసి యాయరసికుల విడచితి.

అనంగ—ఓహో ఆలాగునా! జీవితేశ్వర ఆపత్సూనై కావలివనమున నాగుండెలడలుచున్నవి కదా!

వి-సా—ప్రియురాల! అదేమి!

అనంగ—నాథా! ఏమని చెప్పుదును.

ఉ. భూతములా సఖీమణికి । బోటులు భీకర భూరి కాం..
ప్రేత మెయుస్కి-పట్టు .ర । వర్గము చేరెడుచోటు కాను నా
ప్రాణ ము దెట్టులున్నదో! ధృ । వంబుగ గాలుని చెంత కేగినన్
బ్రీతియొకాని యచ్చటజ । రింపగబోయిన సున్నపచ్చుటల్.

వి-సా—ఓహో అబలాజనులు సహజభీరువులు కదా!

మ. చపలాక్షి! యడలంగ బోకుమిక నీ । స్వాంతంబునన్ భూతదై
త్యపిశాచంబుల వేమి సేయగలవా । హా యొక్క-ఘోరంబు చే
డపియింపంబడి ప్రాణముల్విడువ వే । తాళ్ళ హింసంగదే
కృపతో నన్నుపగదే సునుము గీ । ర్తిన్ దెచ్చి నిన్నేలెదన్.

అనం.—అక్కటా మీరట్లసి. నేమంను అన్నా సరిగా మీమనోహరాకారమును గనులార జూచి యానందింపకుండగనే భగవతుండంతరాయమును గల్పించెను కదా! నాథా! మీరాబకావలివనమున బ్రవేశించుట సులభమని తలంచుచున్నారు కాబోలును అయ్యది హానవమాన్ప్రవేశ్యము మానవమర్త్యరీత్యముసుడీ నేనెఱిగినంతవరకు జెప్పెదవినుండు.

సీ. ఆసిపత్రివనమట్టు । లలతి పెద్దుండ్లచే
కుగుపెట్టగలేని । యడవిదారి
భూతరాక్షసగణ । ప్రేతర్భటులచేత
గుండెలబగులించు । గొండదారి

వ్యాఘ్రభల్లుకసింహా భయదధ్వనులచేబ్ర
తిధ్వనించుచునుభీ తినిడుదారి
ప్రళయాగ్నిరీతిదా వాగ్నియే శిఖజీ
వులగాల్చుచుండును గలపుదారి.

గీ. దట్టముగవృక్షచయముంట దపనరశ్మి
చొరకనిరతంబు రాత్రియే పఱగెనంగ
నొప్పునా భీకరాటవి నొప్పులొలుకు
నివు చరియింపనేర్తువే నిక్కముగను

వి-సా — సరసిజాక్షీ! నాకిసుమంతయు భయంబు లేదు నీవట్లు పలుకకుము.

గీ. నన్నుజూచినకతన నం ధత్వమునకు
బాలుపడి యీప్రపంచపు వైభవంబు
గాంచలేకుంటి నాతండ్రి కష్టదశను
మాన్పగా బోవవద్దను మాటదగునె.

అనంగ — నాథా! అట్లైన మీచిత్తము మీరటకే పోవచ్చును కాని ఆప్రసూనైన కాంలితొల్లి యింద్రునిచే శపింపబడి భూమిమీద నవతరించిన యప్సరమట కావున

సీ. కనువిచ్చిచూచిన కళ్యాణపుష్పోప
వనమట్లుతోచునా వనితమూర్తి
పలుకరించినసుధా వర్షంబుగురియించు
నాప్రసూనాంగి తీయనిపలుకులు
దరిజేరనెట్టివి ద్వన్నుతు చిత్తముల్
గఱగించునాదివ్య కాంతమహిమ
పరిచయంబొనరింప భవ్యనైనదాసుగా
జేయునా నెరజాణ సీతలెల్ల

గీ॥ అట్టి భువనప్రసిద్ధయై ♦ నట్టిదాని
యంతికంబును జేరిన ♦ యాత్మకార్య
తతులు గంగనుగల్వ సి ♦ ద్ధంబునావె
యెట్టులరిగెదొ దెచ్చుట ♦ యెట్లొసుమము॥

10 పాట.

అంతియె కాక మధ్యమార్గంబున ననేక భూతకోటి పాతబడక క్రూర రాక్షసుల కాహారము కాక ఆమె చెంతకు వెడలుటయే దుస్తరము. యెట్టెటులో చేరెదరు కాక ఆమె యాగ్రహము కు పాల్పడకుండుట దుస్తరము దైవవశంబున నామె సుప్రసన్నురాలైన నామెవలలో బడక స్వకార్యమును మరువక సఫలీకృత మనోరథులై వచ్చుట దుస్తరముకావున బహుభద్రముగ బోయి మార్గమున నేమఱక వర్తించుచు భూతరాక్షస గణంబుల నెట్లో తప్పించుకొని పోయి యాప్రసూనై కావలిని వశపఱచుకొనియో లేక భయముజూపియో పరాక్రమో పేతులై యాపుష్పరాజము సంగ్రహించి తెచ్చి మీప్రతిన నెఱవేర్చుకొనుడు నన్ను మాత్రము మరువకుడు.

వి-సా—ప్రియురాల నన్ను నేమఱచి నప్పుడుకదా! నిన్ను నేమఱచుట నేను కృతకార్యుడనై వచ్చినపుడు నిన్ను దోడుకొని పోవుదాను సంశయింపకుము.

అనం—మహాప్రసాదము మీ కార్యము సఫలమగుగాక మనోహర!

చం. టుమువిడనాడి యుండినని ♦ మెమమదోత్కయుగంబు కాగ స్వాం
తమునకు దోచుదీవ్రపరి ♦ తాపము కల్గును క్రూరమారబా
ణములకు పోలిపోదురస ♦ నంబునకున్నము చేమచేమ బ్రా
ణము లెటునిల్చునో యనుచు ♦ నామదితల్లడమందు చుండెదన్.

వి-సా— ప్రియురాల! అనంగసేన

ఉ. కన్నులమూసి యొట్టిటులో కాలముబుచ్చుచు గొన్నినాళ్ళనే
[illegible] బోయి యాకుసుమ రాజము నెట్టులొ సంగ్రహించి, నీ
సన్నిధి జేరిని [illegible]సము సౌఖ్యములందని వొండజేసి యం
తన్నినుదోడు గొంచు నిజధామము జేరెద నోర్పుసేయుమా.

నాకిక నాజ్ఞనియును.

అనం—ప్రాణేశ్వర! నేను మీతో గొంతదూరము నడుకును వచ్చెదను మీకార్యము సఫలమగుగాక! రండు పోవుదము.

(ఇద్దరు నిష్క్రమించెదరు)



సంగీత గులోబకావళి నాటకము.

తృతీయాంకము.

1 వ రంగము—భీకరారణ్యము.

[విజయసారథి ప్రవేశించును]

వి-సా—ఆహా యీభీకరారణ్య మహాసిద్ధుఁడు చెప్పిన చొప్పుకంటెను భయంకరమై యున్నదే! అక్కట! ఇందు దెరువేకానరాకున్నదిగదా!

11 పాట.

సీ. కాబోలునిదిభూత । గణముపిన్నులదిని
మత్తుచేదొల్లెడు । మహీతలంబు
కాబోలునిదిహరుల్ । గజకుంభమాంసముఁ
దినిముత్యములనుమి । సినతలంబు
కాబోలునిదిగోవ్యా । ఘ్రములుగోవులదిని
చెలగినెమ్ములవిడ । చినతలంబు
కాబోలునిదిగోరా । తుసులుమద్యముద్రావి
స్త్రీలతోగ్రీడచే । సినతలంబు
గీ. అవియెకాబోలు వనసూక । రాళిపొదలు
నవియెజంబుకములు చెలఁ । గాడుతలము
లవియెసర్పములుండు వ । ల్మీకతతులు
గుండెలదలవె! దీనినె । వ్వండుగనిన.

ఆహా యీభీకరారణ్యమున బ్రవేశించుటకా పురారాతికైన భయము దోపక మానదు.

చం. అవిరళపత్రసంచయము లంతటఁదట్టముగాఁగ నల్లుటన్
రవికిరణాళి పీవనిజొ రంగ నశక్యము సూవెయందు కే
కవియెలుఁగంగ నేర్చు జపి కానని చోటులటంచు బండితుల్
దవిలి వచించుచుందురు తథావిధి సత్యము సాకరిత్రయే.

ఓహోహో వర్ణనాతీతమైన భీభత్సరసముగ నున్నదే!

ఉ. కత్తులమీఁద ముండ్లుగల కంపవమీఁదను సూదిరాళ్లలో
నెత్తుట కాల్వలందు మరణించిన వాండ్లనిడ్చికొంచు నా
పత్తులఁబెట్టునా యముని బంటులటంచు వచింతురిప్పుడీ
గొబ్బుగ నస్థలికి నుద్వేగినారికి మార్గమీడ్గొకో.

అందులకు సందియమేల యీయారణ్యము తప్పక యమలోక మార్గమును మించి భయంకరమై యొప్పుచున్నది.

ఉ. అల్లదె భూతరాక్షసుల భీకరమౌ వటవృక్షముంద పై
బిల్లల గర్భముం దదిమి వేడుకగోత్రులుగంతు వేసెడున్
ద్రెళ్ళుచు నెల్లుగొల్లతిల క్రిందుగ నూడలఁబట్టి యెక్కుడర్
దల్లడమంద జేయదె! జనంబులదీనినిగన్న వారలన్

[భూతమొకటి ప్రవేశించును]

భూత—అల్లలల్లా అరే అరే హరాత్మా.

గీ. ఎవ్వఁడప్పురోరి నిచ్చల్ క్రొవ్వుబట్టి
భూతరాక్షససంచార భూమియైన
యావనముఁ జొచ్చినాఁడప్పు మానవుండ
విన్ను భక్షింతు నిప్పుడే నిలువుమెకుర.

వి-రా—(తనలో) అక్కటా! ఈ పెనుభూతము నాపాలికి యమదూతవలె వచ్చినదికదా! కానిమ్ము ధైర్యలక్ష్మి నన్ను వరిం

చుము ఓ ధర్మదేవతా! నా జనకుని యంధత్వమును బాప దలచిన నాకు సాయపడుము ఓ మదీయజననీ పతివ్రతా ప్రభావమా! నన్ను రక్షించుము (ప్రకాశము) ఓరీ భూతరాజా!

కం. ఆత్రముతో నార్భటునీ
గోత్రదరీముఖము నెల్ల ఘూర్ణిల జేయన్
క్షత్రియపుత్రుఁడు జడియునె
చిత్రవధన్ జేతు భూత శేఖర రారా!

(ఖడ్గము ద్రిప్పును)

భూత—ఓహో యీమానవుఁడెంత క్రొవ్వుబట్టినాఁడు నాతో జలగాటమా! సరే!

[పంచచామరము.]

అరే! దురాత్మ భీతిలేక యస్మదీయకాననాం
తరంబుజొచ్చి నావుగామ దంబడంచివైతురా
బిరాననాదు దంష్ట్రలందు బెట్టి చప్పరింతురా
యురంబుజించి నీదురక్త ముల్లసాన ద్రావెదన్.

అరే అలలలల్లా మానవాధమా.

వి. సా—(పంచచామరము.)

దురాత్మభూతనాధ యింత దుర్మదంబు పెంచెనే
దరావరాత్మజుండ నాప్రతాపమీవెఱుంగనీ
ఖరాసిచేత నీశిరంబు ఖండనంబు సేసి యీ
యరణ్యసీమ బ్రోచువాడ నార్పులేల రమ్మికన్.

(భూతమును కలియబడి జుట్టుపట్టుకొని పడగొట్టును.)

భూత—ఓహో మహానుభావ! రక్షించుము రక్షించుము. నీపరాక్రమమెఱుంగక నీతో గలహించితిని ప్రాణదానం బొసంగుము.

వి-సా—ఓరీ నీగర్వమిక్కడికి బూర్తిగనడగినదా!

భూత—చిత్తమడగినది రక్షించుము కుత్తుకనొక్కకుము.

వి-సా—నిన్ను రక్షించిన నాకేమియుపకారము జేసెదవు.

భూత—అయ్యా! నా వ్రేలియుంగరమును దీసికొనుము దీనిని రాతిమీద గీచినప్పుడెల్ల నేనువచ్చి మీయభీష్టములనెల్ల దీర్చుచుండెదను.

వి-సా—మంచిది (ఉంగరముదీసికొని) ఓయీ నన్నెత్తుకొనిపోయి ఈ[illegible]ములో బకావలి వనమున దింపగలవా!

భూత—అట్లే తీసికొనిపోవుటకు నా భుజములమీద నెక్కుడు.

వి-సా—ఇది మిక్కిలి మహోపకారమయ్యెను (అట్లు చేయును.)

భూత—(తీసికొనిపోవును.)

[తెర పడును.]

2 వ రంగము:—ప్రసూనవనము.

వి-సా—(ప్రవేశించి) ఆహా! ఆభూతనాథుని సహాయమునం జేసి ప్రసూనవనము నెట్లో జేరితిని!

ఉ. భావిఫలంబుచే కుతుకము / పట్టున మేల్శకునంబులౌను నా
కీవిధి భూతరాజుకృప / యేడ్పడుటన్ బ్రసవంబు హస్తగం
దే! విలసిల్లెనంచు మది / నెంచెద ధైర్యము విస్తరిల్లె హా
దైవసహాయముం గలుగ / దప్పక దుర్ఘట కార్యమున్నదే.

నేనీవనమందున్న ప్రదేశములనెల్ల వెతకి యాప్రసవరాజమును సంగ్రహించెదనుగాక (ఆకసమువంకజూచి) ఓహో నేడు పూర్ణిమకదా!

సీ. తొలిదెసనెలత ము / ద్దుల మోమునందు సొం
పుగ నొప్పు కస్తూరి / బొట్టనంగ
విటుల డెందములను / భేదింప మారుండు
గురిచేసిన పిరంగి / గుండనంగ

దలపించెను చకోర దంపతులనుగూర్ప
దొంతికిఁ సంయోగ కరణియనగ
ఆకలిగొన్నది వ్యాళికన్నము నార
గించ బ్రోప్పించిన కంచమనగ
తిమిర వారణముల దెఱలింప వేసిన
సమయపురుషుని చేతి చక్రమనగ

గీ. కలువపడతుల నవరించు కాముకుండు
రిక్కగత్తెల గూడెను టక్కులాడు
మరుని గూడి పాంధుల మాడ్చువాడు
చందురుడు బయలుదేరెనా చదలనదిగో.

ఆహాహా ఆసుధాకరుండప్పుడే పుష్పవనము కెంతశోభ నిచ్చుచున్నాడో! యీ యానందము కుసాటియైనది వేఱొండు లేదుకదా! అప్పుడే యీపూపుం బొదలెట్లు విస్పష్టముగ గన్పించుచున్నవో.

సీ. ఆదెసకుందల తాదైత కాబోలు
గుమగుమతావుల గుప్పుచుండె
నిదెసచాంపేయ హేమాంగి కాబోలు
రంభాఫలసుగంధ రాజివిసరె
ఇదెనిశాకాంతయూ సుదతి కాబోలును
లలితపరిమళ లహరినించె
అల్లదెస్థలపద్మ వల్లి కాబోలును
మితిమీరుచున్న సౌరభ స్థితులలరె

గీ. నదెకతంబమహీరుహ మిదెవకుళమ-
నల్లదే ఫుల్లకల్హార పల్లవోష్ఠి
మంచివాసనలను గుమ్మరించుచుండె
నరులకీ పుష్పవనకేళి దొరకునొక్కొ.

ఓహోహో అల్లదే మకరందము నంగుపారఁ ద్రావి మత్తెక్కి యాచంచరీక మిథున మొకదాని నొకటి గౌఁగలించికొని యీకదంబ కుసుమ గుచ్ఛశయ్యపై నోలి నిద్రించుచున్నదో యీఁతీయపుమిడి బెత్తమును విరచి వీటిని మేల్కొల్పుదునా! కూడదు కూడదు. దంపతుల నిద్రాభంగము గావించినను మహాదోషమును సంభవించెదను. ఏనాఁడెవ్వరి నెడబాపితినో యీనాఁడు తండ్రిచే బహిష్కరింపబడి యిట్టి కష్టములకు బాల్పడితిని ఔరా! ఈపుష్పోద్యాన రామణీయక మెంతచూచినను తనివి దీరకున్నదే.

(12 వ పట.)

సీ. ఎందుజూచినలతా బృందంబు లేతోఁచు
వలరాజు కేళికా భవనమనఁగ
ఏవంక బుష్పసందోహంబు లేతోఁచు
బంచాస్త్రునుండెడు మంచెలనఁగ
నెచ్చోటజూచిన బచ్చాకుగుబురులే
పచ్చవిల్తుని కేళి రచ్చలనఁగ
నేతావుఁ గుసుమ వ్రాతపరాగమే
మరునింటి రతియాడు ధరణియనఁగ

గీ. అచటనిచ్చట నాసీమ నాస్థలమున
గన్నులకుబండువై పుష్ప కాననంబు
కానుపించెడు:సురసుమో ద్యానసీమ
దీనికెనయౌనె! వర్ణన కేనికేల!

కాని నాకోరికగల గులాబీపువ్వులత మాత్రము కనుపడుటలేదు అది యొందున్నదో తెలియకున్నది. అయినను స్థలాంతరమునున్న దేమో కనుగొందును గాక (నడచి) అదిగో ఇందే గుల్బాబీపుష్పసౌరభము నాసికాపర్వము జేయుచున్నది (చూచి) ఆహా!

ఉ. నాజనకాంధతఁ మలపి ౹ నన్ను గృతార్థుని జేయు బుష్పపుం
రాజము రాగదీధితిని ౹ రాజను సద్గుణభూషితోమధీ
రాజము చిత్రవర్ణదళ ౹ రంజితతేజము స్వర్గసుందరీ
భ్రాజమును న్మనః ప్రసవ ౹ రాజముగూర్చి నమస్కరించెదఁ.

కాని ఆపం మేష్టి చేతలకు నవ్వువచ్చుచున్నది కదా!

సీ. మణులగొంపోయి కా ౹ ననములగొండల
బెనురాళ్ళలో బూన్చి ౹ వేసినాడు
ముత్తియమ్ములను గొం ౹ పోయి మత్తకరీంద్ర
కుంభస్థలమ్ముల ౹ గుప్పిచ్చినాడు
కస్తూరినల్ల మృ ౹ గంబుల పొక్కిళ్ళ
వంచనబుద్ధి బు ౹ ట్టించినాడు
అమృతంబు గొంపోయి ౹ యహిశిరంబులగోఱ
లుండుచోటున వెగి ౹ ల్కొల్పినాడు

గీ. లలితరుచుల జెలగు నీగు ౹ లాబిపూవు
దీసి పెనుముండ్లలో సృష్టి ౹ జేసినాడు
తగునె యీపెడబుద్ధి పి ౹ తామహునకు
దాతలకు దాతకేల మాం ౹ ద్యంబు గాదు.

అగుగాక ఆబకావళికాని యీమె చేటికలు గాని మేల్కొనకుండ నీప్రసూనరాజమును లతనుండి తరలించి భద్రపఱచికొందును గాక (అట్లు పుష్పమును గోసి కన్నుల నద్దికొని) ఆహా యీప్రసూనముయొక్క రమణీయత అద్భుతముకదా!

(13 పాట.)

సీ. నానాసులతికా ౹ నారీమణులయధ
రారుణకాంతుల ౹ నవఘళించు
కల్పప్రసూన సు ౹ గంధప్రవాహమ్ము
బరిమళవ్యాప్తిచే ౹ బరిభవించు

నాహ్లాదసంపద నువదిపగనా
యమృతాంశుమండలి నవహసించు
సుగుణసంపదకు న సూపరదోగ్ధ్రి
వాసిసంజీవిని నిచడించు

గీ. నిట్టిగొనముల పుట్టయై పట్టిపరిసవ
రాజములభించె నాకీరి తేజరిల్లె
దీనిస ఖ్యతిసేయువా గ్జానిశైలి
దరమె! నేనరరోగా స్ప ధాస్థలమున.

ఈ పని నిగ తర్వాత సంపదగలిగి యీగులాబీపూవును నాకంచు కాంతరము భద్రపఱచెదనుగాక (జేబులో బెట్టుకొని) ఇక్కడికి పుష్పోద్యానమంతయు బూర్తిగ దిలకించితిని కాని ఆహ్రిసూనైకావలి యొందున్నదో తెలియకున్నది కానిమ్ము మిక్కిలి శ్రమపడి యింత దూరమువచ్చి యిట్టి శృంగారవన సౌఖ్యమనుభవించునా హృమదామ శా జూడకపోవుట భావ్యముగాదు (పరిచూచి) అల్లదే యాకేళిన నేదియో కనుపట్టుచున్నది పోయిచూచెదను గాక (సమీపించి) ఆహాహా.

సీ. ఇదెకదా! ఆహ్రిసూ నైకావలీకాంత
నివసించునట్టి మణిగృహంబు
అదెకదా! యాకాంత యలసించిదిగ్గించు శు
భాంకపరివాళ ప ర్యంకవిరము
అవెకదా! శృంగార మైనమంచముచుట్టి
వేరిలెనుముక్తామ ణీలతికలు
అల్లదెవాయువుల్ మల్లడిగొనగవీ
చెను పైడిసాలభం జికయుగంబు

గీ. హంసతూలికతల్పంబు నందు మేను
సేర్చిజల్తారుపూవ్రల జెలగుకట్టు
వల్వముసుగిడి నిద్రించు జెల్వయదియె
గూల్పగావలియనంగ సంకోచమేమి.

ఇంతవఱకునువచ్చి యీ పుత్తడిబొమ్మను నయనసాఫల్యమగునటుల జూచి సంతోషింపక వ్యర్థముగ బోవరాదు (సమీపించి) ఈమె కప్పుకొనిన పట్టువల్వను దొలగింపక యీమె సౌందర్యము నెట్లు చూడగలుగుదును కావున నా పటంబు దొలగించియే చూచెద దరువాత నేమైనను సరియే (ముసుగు మొగమున దప్పించి) అద్దిరా! ఇది యీ ముద్దియమోమేనా! కాదా!

(14 పాట.)

సీ. ధర్మసూన్యతచేసు ధానిధకివినుండి
వసుధనీగతిజాతి పడియెనొక్కొ
బ్రహ్మతో గలిగిలా వణ్యపుంజంబెల్ల
ముద్దయై యీరీతి భూమిబడెనొ
భువనసౌందర్యవి భూతియీవనమువీ
క్షించివిభ్రాంతము చ్ఛిల్లెనొక్కొ
అకళంకసత్కళా నికరమన్యులజేర
బాగుండదనియింట డాగెనొక్కొ
గీ. లేకయుండిననా ప్రసూ నైకవల్లి
వదనమండలమింత సౌ భాగ్యగరిమ
నొప్పునే! సామదికిదొంటి యొప్పిదంబు
తప్పనే చెప్పజాలను తయునిజంబు.

(నిదానించి) ఆహా చెప్పలేనేమి! ఈ కళామండలము తప్పక యీ ప్రసూనముఖమండలమే! సందియము లేదు ఏమందురా!

మ. అవిగో ముంగురులిందిరానీలములనా । నర్ధేందు ఫాలంబుపై
గవిసెన్ నాసిక జంపకంబని భయో । త్కంఠంబుచే నమ్మదల్
గవ యుర్వంకలకున్ దొలంగెనవగా । గందోయియొప్పెన్ గళా
ధవ ఖండంబులు చెక్కుటుల్, చెవులు ని । త్యశ్రీలమించల్లదే.

ఆహా యీమె గళంబెంత రమణీయముగనున్నది!

కం. కందర్పుడు విటమనముల
జిందరవందఱగఁ జెదర । జేయగనూదే
చిందంబీ చెలికంధర
కందమ్మోయనఁగవచ్చు । గచభారంబున్.

ఏమైననుసరియే యీవల్వ మఱికొంచెము తొలగించి చూచెదనుగాకఁ (పటము నాభివరకు దొలగించి) ఆహా! నిజముగ నిక్కడ మన్మథుడు తాండవ మాడుచున్నాడుకదా.

మ. అవిగో మారుని రెండు దుర్గముల తం । డత్యంతమిందూడియే
భువనంబందలి పాంథసంతతులనీ । పూబోడి దృక్కోణబా
ణవిశేషంబులగూల్చి పీల్చితుది స । న్యాసంబునిప్పించునీ
యదిగగ్గోలుపడంగ జేసెనునా । హా! యేమికానున్నదో.

హుం ఏమికానున్నదో యని యంటినా! ఆహా! ఏమి! నావెర్రి! ఏమికాదలచినదో అది యగును అందులకిప్పుడు విమర్శతో బనియేల నా హృదయమనెడు తురంగమునకు బగ్గములసడల విడచెదను అదెంతవఱకు బోవదలచినదో అంతవఱకును బోవగలదు నేనిప్పుడు కళ్లెమును బిగించినను ఆగునదికాదు పొమ్ము పొమ్ము చిత్తమా! నీ యిచ్ఛవచ్చినంత దూరమును పొమ్ము పోతివా! అహా సరె యిప్పుడీ కాంతాలలామ తెరువాత ముసుగుగూడ దీసివైచెదను (అట్లుచేసి) ఆహా శృంగారముల కొలను బంగారముల కలశముకదా! యీ పురంధ్రిరత్న సౌందర్యము.

(15 పాట.)

చం. బిసములుబాహుయుగ్మమర విందమొయీనగుమోముమైరుచుల్
పసగలనీరమేకటియు బంగరుత్రొక్కుడురాయి కండ్లు బే
డిసలు కచంబుశైవలపు ంవి, కుచంబులు చక్రివాక యు
గ్మసమము మన్మథాగ్నులను గ్రాగి వారలు స్నానమాడ నీ.

యసదృశకామినీ హ్రిదయమునద్దిర ! బ్రహ్మసృజించె వేడ్కతో ఎవ్వడేని యీ ప్రసూన సరోవరంబున స్నాన మాచరించినవాడే ధన్యుడు లేకున్న వాని జన్మ వ్యర్థమే కావున.

చం. గురుడట సింధుడై కడుజ గుప్పనుగుల్లుచు నున్నదల్లినా
తెరవు గనంగజాలక యు దేవనిగా విలపించుచున్న సి
తరుణిని జెల్మిచేసికొని తద్దయు మన్మథకేళి దేలుచున్
బరమసుఖంబు నందుచును భావనతగ్గనుపాడ నెంతయున్.

అక్కటా ! ఈమెను నిద్రినుండి లేపిన నాగ్రిహించునో అనుగ్రిహించునో తెలియకున్నది అయిన నొక్క సారి చంద్రిఖండముల బోలిన నీమె కపోలసీమ ముద్దిడుకొందునా ! ఈ కల్పవల్లరుల బోలిన బాహువుల నా మెడకొకసారి బెనవైచికొందునా ! తరుణప్రివాళమును బోలిన నీమె యధరసుధారసము దనివి తీరగ్రోలుదునా ! ఓహో ఆమె సమ్మతిలేక నిట్లు చేసిన మొదటికే మోసమగునేమోకదా ! అవునది నిక్కమే ! అక్కటా యీ వ్యామోహమునం జేసి నేను వచ్చిన కార్యమును నీట గలపరాదు యీ పురంధ్రి సమాశ్లేష సౌఖ్యము విడువరాదు ఏమిసేయుదును తండ్రిగారి విపత్తు వెన్కకును యీ ప్రసూనసుఖము ముందుకును నన్నుయ్యాలవలె నూపుచున్నవి. కాని యొకటి చేసెదను నా వ్రేలి యుంగరమీమె యంగుళినమర్చి యామె యంగుళీయమును నా వ్రేలి నుంచికొనెదనుగాత తరువాత నేమిజరిగినను సరియే (యుంగరముల మార్పును) సరే యిక్కడికే కార్యము

నెరవేరినది. అంతియెకాక నా యాకారలక్షణము లీమెకు గోచరము గునటుల నా చిత్రఫలకముగూడ నిమెపక్కలో బెట్టి పోయెదను (అట్లుచేసి) ఇక్కడి కిదియును జరిగెను కాని యింతటితో నిమెను వి డచిపోవ గాళ్లాడకున్నవి అన్నన్నా! పంచబాణ! నన్నింత వేధించు చుంటివిరా! నీకు సమయము దొరికినదిలే కానిమ్ము యీమె నిదుర మేల్కాంచువరకు నేనిచ్చట కనతిదూరమునకు బోయి యుండెదను తరువాత మేల్కాంచి నన్ను రోయుచు రాకుండునా (కొంతదూరము నడచి) అక్కటా! ఊరక పోవ నా మనస్సొప్పకున్నది ఒక్కసారి ముద్దిడుకొని పోదునా! (సమీపించి ముద్దుబెట్టుకొని) ఆహా యిప్పటి కీ ప్రసూనభాగధేయము నాకు గొంతలభించినది నేను ముద్దిడుకొన్న ను యీమె మేల్కొనలేదే యిక పోవుదునా! అయ్యో అసంపూర్తి యయ్యెను కదా! యీ యదృష్టహీనుని సుఖము, నాకీ సంపూర్ణప్ర సూన సుఖభాగధేయమును గూర్చువారెవ్వరు?

ఉ. మీకు నమస్కరించెద స మీపవనగావళులార! యీ సతిన్
జేకుర జేయుమా! శశిమ యూఖగృహామా! దయయుంచుమాశుకీ
కోకిలలార! నాదుపలు కుల్ జెవిజేర్పరె పుష్పరంజితా
స్తోకలతాళులార! ప్రణ తుల్ పొనరించెద గూర్పుడీసతిన్.

ఏమీ యీ వనస్పతులలో నొక్కటియు నాకు దోడుపడుదుమని వా గ్దానము సేయకున్నదే!

కం. ఓపిగ్రిమ పర్యంకమ!
యీ వనితకు నా మరాళి నెఱిగింపగదే
భావభవక్రీడలసం
భావితుగా జేయుమను మి ప్రణుతిన్ సేతున్.

ఔరా! ఎంతటి మహాంధకారమున మునిగిపోతిని దైవమా!

ఉ. ఆవిధి దండ్రిమాటవ్యాద యంబున దోపభయంబుచేతనే
పోవగజాలుగాని పద ముల్కి సాగవదేమిపున్నెమో
యీ వనితాశిరోమణి ము ఖేందుకళానికరంబు వెన్కకున్
జేవదలిర్పలాగెడు వి శేషముగా సరికట్టెనక్కటా.

ఒకవేళ వచ్చిన కార్యమును మఱచి యిచ్చటనేయున్న నీమె మెలకు వగాంచి కోపగించునేమో కావున నేనిచ్చటనుండి కదలి యీ సమీపముననే యుండెదనుగాక (నిష్క్రమించును)

ప్రసూన— (మేల్కాంచి ఆతురతతో నలువంకలజూచి) ఆహా ఇదేమి విచిత్రము.

16 పాట.

మ. కలయో! నిక్కపుమోహకావలినినే గానో! మహామాయయో
జలజాతోద్భవుకల్పనంబో! యకటా! సౌందర్యపుర్షుండొకం
డలతిన్నాదరిజేరి ముద్దిడుచు గాఢాలింగనంబిచ్చిన
న్నలరంజేయుచు నంతలోన చనెనా హా! యెంతనిర్భాగ్యనో.

ఇది నిజమైనయెడల నర్థాంతరసుఖము దా ననుభవించి నన్ను విరహాబ్ధినిముంచి పారిపోవునా! అట్టి వెఱ్ఱివాడెందైన నుండునా! మానవమాత్రుడే యిటకు రాజాలడు వచ్చుగాక నా సౌందర్యమును గన్నులారజూచి గాఢాలింగనంబిచ్చి ముద్దిడుకొని యంతర్ధానమగునా ఇసీ యిదియంతయు స్వప్నమేకాని వేఱుకాదు (ఆలోచించి) అక్కటా ఆ చర్య యంతయు నిక్కముగ జరిగినట్లు నా మనసునకు బోధకట్టుచున్నది కాని మతి భ్రమించినవారికి స్వప్నములు కూడ సత్యములుగనే కనంబడును. కాని నేను శయనించి యున్నపుడున్న వైఖరి యిపుడు మాఱిపోయినది. కారణమేమో కానరాదు (పరిశీలించికొనుచు)

సీ. కట్టుకొన్నట్టినా కాంచనంబరమేమొ
తొలగించినవిధాన దోచుచుండ

మదికిజ్ఞప్తికివచ్చె । నిదురమేల్కొనిచూడ
బైటచెరంగేమొ । పాసిపోమొ
ముఱువుగా దిద్దిన । ముంగురులవియేమొ
చెదరిచీకాకయ్యె । సిగ్గుసిగ్గు
(అద్దమునజూచుకొని ఆశ్చర్యముతో)
గండస్థలమునను । కరికాదళమ్ముల
నొద్దువెట్టినచిహ్న । ములుకనుబడె.

గీ. లేకయుండినకేళికా । లీలలిట్లు
స్పష్టముగదోచునొక్కొ! యే । వన్నెకాడొ
నిద్దురను సౌఖ్యమును జేరి । ముద్దులాడి
మోసమును జేసి తానెందు । బోయినాడొ.

అన్నన్నా! ఆ సమయమున నాకు మెలకువ రాదయ్యెనుగదా! కాని వానిసౌందర్య మిప్పటికినినాకన్నుల గట్టినట్లగపడుచున్నది. అందుచేత సుందరాంగుడో వచ్చినమాట సత్యము. ఆసమయముననే యా పురుషుడు నాకు గలలో గన్పడినమాటయు నిజమే కాని నావంటి యదృష్టహీనురాలును ఆ సుందరాంగునిబోలు దురదృష్టుడు నీభూమియందు లేరని నేను చెప్పగలను. అన్నన్న ఓహోయాసుందరాంగ తస్కరా! యెంత అవివేకమైన పనిజేసితివోయి ఓసీ ప్రియా.

ఉ. తాగుమ తాగుచుండెడు సు । ధాకలశంబును నోటినూడి, దు
ర్యోగముచేత లాగికొని । యొక్కడుపోవగవాని జన్మకా
డాగుమారింపజేయగల । డా! యికనేటికివాడుచుంబనో
ద్యోగముసేయమేల్కొనిన । దొంగయుజేతికి జిక్కకుండునే?

ఇంతకును నా కదృష్టరేఖ లేకపోబట్టియే అతని కాధైర్యము లేక పారిపోయినాడు అహాహా ఆ సకలకళ్యాణసంపన్నుడు ఆ చతుర్దశభువనైక సుందరుండు ఆ భూలోకపంచబాణుడు నన్ను [illegible]వాగ్ని

మధ్యమున దించి పారిపోయినాడు కద! నా ప్రాణములెట్లు నిలుచును. ఓహో లతికలార మీరాయవస్థయే నాకును బట్టినది మిమ్ములను మారుతవిటుండు డాడించుచున్నాడు నన్ను మారవిటుం డాడించుచున్నాడు. నాకు జరిగిన పరాభవము నితరులు వినిన నవ్వుదురు. ఓయీ విరసుడా! అర్ధాంతరసుఖసమయ చలితచిత్తా నీవు మహాపాపుడవు సుమి! ఏమందువా?

ఉ. ఎవ్వరులేరు వేళయిది । యేయని కొంపకుజిచ్చు వెట్టితా
 నవ్వలడాగియుండిందు । రంతకురీతిన్నిదర్పను న్నా
 నువ్వుపుజెక్కి లిన్ బుణికి । మక్కువజుంబ ముంబొనర్చిన
 న్నిప్విధిమన్మథాగ్నినల । యింతువె! వానికి నీకుభేదమే.

కానివానికంటె నీవెదుగాత్ముడవు యేమందువా! చిచ్చుదగిలిన కొంప లోబాటందలి వారెల్ల మరణింతురు నీవో నాశరీరమునకు మన్మథాగ్నికి దరికొల్పి పోవుటచే జావుబ్రతుకుల మధ్య నూగుచున్నాను కావున నీకంటె నాతడే ఘనుడు ఔరా! మన్మథాకార! మన్మనోహర! పిశాచమువలె బాధించుచున్నావుకదా!

సీ. కనులుమూసినగాని । కమ్మవిల్తునిబోలు
  నీయాకృతియెలోచు । నిక్కమముగ
 మనసునందైన నీ । మందహాసనుశోభి
  తాస్యంబెదోచు మ । హానుభావ!
 మెటుతలద్రిప్పిన । నటనేకనంబడు
  నీలలితాకార । లీలనాకు
 నేపువ్వునగమును । నేపరికించిన
  నీమోహనాంగ మే । న్నిధియెలోచు

గీ. గాని దృష్టినిదానింవ । గానుపడవు
 నాదుపాప్రరబ్ధమేమొ సూ । నశరరూప

ఇంతభయమేలకిల్లైన । గ్రాంతిరప్రు
స్వల్పసుఖమందియుంతనే । పారిపోన !

(17 పాట.)

అయ్యయ్యో యీపింహాగ్ని నన్నతికంత కంతంబునొందించుచున్నది.
దైవమా ! నాకేదిదిక్కు (చెయిచూచికొని ఆశ్చర్యముతో) ఘోరార !
ఇదేమివిచిత్రిమి నావ్రేలియుంగరము మార్చఁబడిన దే ! ఇదెవ్వనియుంగు
రియకమైయుండవచ్చును (చూచి) ఓహో విజయసారధియను పేరున్న
న్నదే ! ఈతడెవ్వఁడు చెప్పుమా ! ఒకవేళ శ్రీకృష్ణుఁడు కాఁడుకద ! కాఁడు
ఆ శ్రీకృష్ణభగవంతుఁడు వందిసిలకాంతిగల దేహమువాఁడని యందురు.
నామనశ్శోకము మామంగుఁరియక రస్కరుఁడు పదియార్వనె పసిం
డిచాయగలవాఁడు అయి నిఁచు దిక్కిన సిగిచూచెదను.

ఓ విజయసారధి న మాంగుఁరియకమా !

మ. తపనియాన్వయమందఁబుట్టితివి గో । త్రిశ్రేశిరత్నాల శు
ద్ధపరీక్షనడిదేరినాంసుశ్రీ । త్రంసాంగుఁరైతిత్రిచే
గృపదాల్పందగు దీని చెప్పగడవే ! । ఏరాజచౌరుత్రిండున
న్నుపలాలించికలించి యెందరిగె నో । హా యుంగ్రిమా ! కో
[పమా !

ఏమిదీ ! నాకు ఒత్తుత్తరమీయకున్నదే ! హుం ఎట్లిచ్చును.

కం. పుట్టినది రాళ్ళలోపల
మెట్టినదా ! రాకులంబు । మిత్రితయారా
పట్టులతో నెటుచెప్పును
గుట్టును విపరింప గఠిన । కులమే కాదా

(పర్యంకమున జేయివైవగా జిత్రిఫలకము దొఱకును)

ఓహో యీపటమెందుండివచ్చినది ! ఓహో ఆనెరకానిచిత్తరువు కాఁ
డుకద ! ఓహోసందియమేమి ! నేను కలలోగాంచిన రూపమునకును

ఈపటములోని రూపమునకును సుంతయుభేదములేదు. ఆహా యెంత అందము యెంతమనోహరము కేవలము నవమన్మధుడే! ఔరా!

శా. ఓహో యీ ముఖచంద్రమండల కళా । వ్యూహాంబుహాదీ [ఘణపుం
బాహాకల్పక శాఖవైభవము సా । మ్రాజ్యేందిరాస్థానమై
యాహా యెన్నరమెంత యొప్పె నొకో! యీ । యందంబువీక్షిం [చినన్
మోహాంబోనిధిమున్గరే తరుణు లీ । భూమీస్థలిన్ దైవమా॥

ఆహా! ఈమనోజ్ఞమూర్తిని వర్ణింప నేనెంతదానను

చం. నునుహాయలైన మీసల మ । నోజ్ఞతజల్గురయు త్తరీయమున్
బనివడి వీవిఁ యొప్పవలె । వాటుగ బాహులమధ్యవేయు సొం
పును భువనత్రయైకరమ । బొందినవానిని వీనిసుందరం
బును దిలకింపవేల్పునన । బోణులకైన మరుల్ జనింపవే॥

ఔరా! ఇట్టి చతుర్దశ భువనమోహనుడవైన నీకిట్టిసమయమున భయమేలకలుగవలెనోయి అదియంతయు నాదురదృష్టమే! నిన్ననేల ఓస రసశేఖర!

ఉ. వచ్చినవాడవీవుసుమ । వాటికనన్ననేల కాంచితో
గ్రిచ్చరబోక నాకుగల । గన్పడనేలొకో యంతబోక నా
పచ్చలయుంగరంబు పరి । వర్తనమున్ బొనరించి డెందమున్
మృచ్ఛిలి ముద్దుబుట్టుకొని । మిక్కిలి భీతిని బారిపోయెదే॥

అగుగాక పోయెడువాడవు పోక నిమోహనాకారముగల చిత్రఫలకమిందుంచి పోవనేల దీనినిగాంచినంత కాలము నేను మన్మథాగ్నికి దహింపవలసినదే కదా! ఓహో మోహనాకార!

(18 పాట.)

ఉ. కండలుదేరినట్టి భుజ । కాండము, వక్షము పొంగలించిన
ట్లుండెను సత్కళావిభవ । మొప్పుచు వక్త్రము పూర్ణ చంద్రికా

మండలిమించె విక్రమ ము । మానుషమై తనరారె నెంతయుం
రెండవమన్మథుండనగు । సన్గన స్త్రీలు విరాళిమగ్గరే॥

అన్నన్నా ! నేపటమున జూచికొని యెంతస వలపుచేనలసి సొలసి మలయుచున్న అక్కటా యీపంచబాణుండు నన్ను బంచత్వము నొందించునకదా ! అయిన నను విడిజాడ ని పుష్పవాటికయందలి పుష్పలతానికుంజ మహీరుహములనడిగి తెలిసికొందునుగాక (లేచి)

సీ. వేగజెప్పరె నాకు । విజయసారథివార్త
హితవుమీరంగ బుష్ప । లతికలార
చూచినారే యోయి । శోకవృక్షములార !
నామనశ్చోరుని । సీమలోన
అరసిరేమి యలి । యటవినావే పుల
కాసి, గాంతార న । గంబులార
పొడగాన లేదుగా । భువనమోహనమూర్తి
నీకానలో ఫల । గేకులార !

గీ. కానకజ్యోత్స్నవగు మల్లి । కామతల్లి
పరిమళంబుల వెదజల్లు । పద్మవల్లి
కాంతుగన్నారె మీరు సు । గంధవల్లి
ప్రియముగూర్పుడు నో గులా । బీమతల్లి.

(ఆశ్చర్యముతో) ఆహా! యేమిది ! నాప్రియమైన గులాబీ లతనున్న పుష్పరాజ మెందుబోయినది చెప్పుమా ! ఓ హో నాసుమనస్సును తస్కరించినవాడే యీ సుమనస్సును గూడ దస్కరించినాడు కాబోలును (క్రిందజూచి) ఇదిగో పద్మహలకులిశరేఖాంచితమైన యీ విజయసారథిచరణచిహ్నము లగుపడుచున్నవి ఔరా రా ! ఎంతసాహసుడు ఎంత నెఱకాడు ! ఓ గులాబీప్రసూనలతామతల్లీ ! నీవును నావలెనే పరాభవింపబడితివికదా !

చం. జననుత సుందరంబుగల । స్కంధము నెక్కి సుబాహుశాఖలన్
బనివడి నొత్తిగించి పరు । వంబగు బత్రికపోలసీమచుం
బనమొనరించి భూషలగు । బంగరుగిండ్ల విమర్శ జేసి తా
మనపుమనస్సులన్గుటిల । మార్గణము చేతహరించెనక్కటా॥

ఆవిషయమున నాశ్చర్యము లేదు శిక్షచేయజాలిన నావంటి ప్రౌఢాంగనసుమనస్సునే హరించిన వగకాడు నీసుమనస్సును తస్కరింపనాశ్చర్యమా! అక్కటా ఆమాయకాడు నన్నావిధంబుగ భంగముసేయుతరిని నాకు మెలుకువయేవచ్చినచో నేనాతని నేమిచేయుదునో నామనస్సునకే తెలియును.

ఉ. కన్నులవిచ్చిచూడగను । కన్ భుజపాశములన్దగిల్చి వ
ద్దన్నను దంతఘాతముల । హా యనిపించుచు జోడుగుండ్లనా
పెన్నురమందునాటి గుటీ । పెట్టిపగిల్చి దెఱల్చిబల్మినా
కన్నులవిల్తుసంగరము । ఖంబున గెల్చి పరాభవింపనే॥

అక్కటా! ఎందులకీగంతులు యెందులకీయాకాశహాననములు చేజారినవానిమీద నెన్ని పరుషోక్తులాడిన నేమిలాభము! ఉస్ అబ్బా! ఆపంచబాణునకు దోడీ సుధాకరుండు కూడ గిరణాగ్నుల నామీద నెదజల్లుచున్నాడే! ఎట్లు సైరింతును ఓరి నిశాటచంద్ర

మ. అదిగో గల్పకడంతికిన్ మగడవై । యాశంగనామండలీ
వదనోపాధికి సబ్బుబిళ్ళవయుం ది । వ్యశ్రేణికిం డిండిమై
హృదయాహ్లాదసుధారసంబునకు నీ । వే మూలమై యుండియున్
మదనక్రూర నరేంద్రు గొల్చుట గదా । మాస్త్రీల నిట్లేచ్చుటల్॥

అక్కటా! అంతకంతకు కంతుసంతాపము హెచ్చుచున్నది కనీయుపవమున నిల్వజాల (ప్రక్కమీద జేరి) హా సహోదరీమణులార!

(మూర్ఛిల్లును)

(పరిమళ, వల్లిక ప్రవేశించెదరు)

పరిమ — అక్కా! ప్రసూన! ఎందులకే పిలచితివి?
వల్లి — ఏమే అక్కా! పిలచినను పలుకవేమే
ప్రసూ — (పలుకక విచారము నభినయించును)
పరి — సోదరీ! ప్రసూన: అదేమే అట్లు విచారించుచు బలుకకున్నావు?
వల్లి — దీనికేదో పిశాచ మావహించినదే నిజముసామాట నమ్ముము
పరి — పిశాచము లేదు పీడాలేదూరుకుండుము. మనలనే ఆశ్రయించి బ్రతుకుచున్న భూత పిశాచరాక్షసులు మనలనేపట్టి బాధించువా! అక్కా! ఇదేమే వెక్కి వెక్కి యేడ్చుచున్నావు నీవిచారకారణమేమనగా (లేవనెత్తును)
వల్లి — చిన్నక్కా పరిమళా! నామాటగేటుబుచ్చితివి యీసారియైన దీనిం బిశాచము పట్టినట్లునమ్మెదవా! చూడుము.
ప్రసూ — (కన్నులుతుడిచికొని) ఏమిగ్రహమే వల్లికా!
వల్లి — ఏమి గ్రహమో నీవెఱుగవా! బాధపడుచున్నదానవు కామగ్రహము.
ప్రసూ — నన్నుగాదు నిన్ను బట్టినది.
వల్లి — అవునదియునిజమే నిన్నుగామగ్రహముబట్టెను నీవునన్నుంలబట్టితివి నీకంటె మాబాధయే యెక్కువక నీకు శైత్యోపచారములు సేయలేక మా ప్రాణములమీదికి వచ్చును.
పరిమ — అవునే వల్లి! నీవనినమాటసత్యమే ఏమందువా!
చం. ఉడుకుచు ఘర్మబిందువుల । నొప్పుచు దెల్లదనంబుజెంది స్రైవడకెడు వేడియూర్పులకు । వాడెబ్రినాళపుగావిమోవి యీపడతికి గాముకగ్రహము । పట్టినదన్న నబద్ధమౌనె! యెవ్వడో సునునస్సు మ్మచ్చిలి । వంబుగ బర్విడెనంచు నెంచెదన్॥
వల్లి — ఇంకను సందియమేమి అక్కా ప్రసూన మన మహేంద్రుండొజేంగించిన శాపవిమోచనప్రకారము నియంగులీయక మేము

న్మథాకారుండైన నపహరించినాఁడో ! ఏదీ నీపాణి పల్లవమును
జూపుమా ! (చూచును)

ప్రసూన—(చేతినిజూపక దాచికొనును)

పరిమ—అక్కా నీకు మాకంటె ప్రియులున్నవారే ఎవ్వఁడేమిచేసెనో
చెప్పుము మేము నీ మనికతమూర్చెదము.

ప్రసూ—సోదరీమణులారా ! ఏమని చెప్పుదు నేనాయవస్థ!

(19 పాట)

చం. ముసుగిడి నిద్రవోవనొక । మోహనమూర్తిఁ బటంబుద్రోసి తా
గసిసి బసిండి చెక్కిళులు । గ్రన్నన ముద్దిడియంగుళీయక
ప్రసవములన్ మనస్సును బి । రానహరించినన్ స్మరాగ్నిలో
వెస బడద్రోసిపోయె గను । పింపక యేమని చెప్పుదాననే॥

వల్లి—ఇక నేమి సురేశ్వరుని శాపమిప్పటికి దీరినది నీవు కృతార్థురాల
వైనావు. సంతోషించుటకు మారుగ సంతాపించెద వేమె వెఱ్ఱి
దాన ?

ప్రసూ—ఏమి సంతోషమే అర్థాంతర సంతోషము అనఁగనక్కఱలేదు

పరిమ—అక్కా నీమాటలకు నవ్వువచ్చుచున్నదే ! ఏమందువా పర
పురుషుఁడువచ్చి నీముసుగుదీసి చెక్కిలి ముద్దుబెట్టుకొని వ్రేలి
యుంగరమును సంగ్రహించి యికనేమిపనులు చేసెనో ! అపు
డైన నీకు మెలకువ రానందులకు తెలిసినదా సిగ్గు సిగ్గు.

ప్రసూ—అవును నీమాట సత్యమేనా నైనమఱపట్లు చేసినదిప్పుడేమి
సేయుదును.

ఉ. ఎప్పుడు మేలుకొంచు గృహ । మెల్ల జరించుచు గాచుచుండి యే
చప్పుడువిన్న దొంగయని । సత్వరమేగెడు గేహమేధికిన్
దప్పక ముప్పువచ్చుతరు । ణంబున దొంగలు కొంపదోచినన్
గప్పును కండ్లపై బొఱలు । కానరు పెద్దమనెత్తినుంచుటన్॥

కావున నాకు నటుతో జరిగినది ఆ జగన్మోహనాకారుని చిత్రపటము
గూడ నాపురికట్టులోనుంచి పోయినాను (చూపును)

20 పాట.

పరి—(పుచ్చుకొని) ఆహా యెంత సౌందర్యరాశివే నీవు మాటల జె
ప్పిన నేనేమెరా యనుకొంటిని

ఉ. ఈతనియందమీసొగసు । నీ వగహావనవైభవంబు నీ
యాతతశాఖా వల్లికల । యందము చందము పుష్పబాణ ప్ర
ఖ్యాతపు జాదమట్లమరు । గంధరసుండు సకలాంగసుందరుం
డైతన రారు వీనిగని । సంతనె యచ్చరలైన మెచ్చరే॥

వల్లి—(తనలో) ఈ పటము నుజూడగనే మాయక్క పరిమళకు నో
రూరుచున్నట్లు తోచుచున్నది (ప్రకాశము) అక్కా! అదేమే!
కనురెప్పవాల్పక చూచుచున్నావు నీవుకూడ ప్రసూనావస్థనే
తాల్చినావా! యేమి।

పరిమ—అదెమే అట్లనుచున్నావి!

వల్లి—నీ వైఖరిచూడ నట్లగపడుచున్నావ పాపము క్రొత్తరైక పటు
క్కున బగిలిపోయెనుగదే.

పరిమ—(చూచుకొని) ఓసీ వల్లికా! నీవు మూలనున్నది ముంగిట బె
ట్టుటకు నెఱజాణవు కదా!

వల్లి—నన్నేమందువే! నీ యవయవములే బైటబెట్టినవి.

పరి—నీవావలకు లేచిపొమ్ము మంచిదానవు కావు

వల్లి—నా కెందులకు నేనూరుకొందును లే

ప్రసూ—చెల్లెరా! పరిమళా! వల్లికతో నేమికాని నిన్ను జేతులుప
ట్టుకొని బ్రతిమాలుచున్నాను.

ఉ॥ ఈపటరూపధారిని మ । దీయమనోహరు నెట్లు తెచ్చి నా
తాపమువాపెదో సుమి! ప కే దంబులబట్టెద నొట్టు బెట్టెదన్

సైపగజాల మన్మథుడు । సారెకుసారెకు బూవుటమ్ములన్
నాపయివేసి చిత్తము వ్ర । ణమ్ముగ జేసి యలంచె జెల్లెలా.

పరి—అక్కా నీవంత బ్రతిమాల నక్కరలేదు కాని యీ దొంగ యెందు దాగుకునని పోవుదును. యిట్టివాడే దొరికిన వీనికి నేమి శిక్ష చేసినను చేయవలసినదే.

వల్లి—ఆ శిక్ష యెట్టిదో కొంచెము చెప్పుమూ వినెదను.

పరి—ఓసీ! నీవు పరిహాసకురాలవు యెట్లు చెప్పగలను.

వల్లి—ఊరుపేర లేని శెట్టిని గొట్టుకొని పోయినట్లున్నది నీమాట.

పరి—అట్లయిన నేమిశిక్ష చేయవలెనో నేను చెప్పుటకంటె మన ప్రసూనయే చెప్పిన బాగుండును.

ప్రసూ—చెల్లెలా! అట్టివానికేమి శిక్ష చేసినను చేయవలసినదే యిట్టిదని నేను చెప్పజాలను నాతో సమానముగ బరిభవమునొందిన యీగులాబీ యొక్క చెప్పవలసి యున్నది.

వల్లి—అజ్ఞానవల్లి అదేమి చెప్పగలుగు నీవే ఆతని జోరత్వసమయమున జూచిననేమి చేయుదువో నీవే చెప్పుమా!

ప్రసూ—ఏమి శిక్ష చేయుదునా.

ఉ. కన్నులవిచ్చిచూడ, (అనుపద్యమును మరల జదువుచు)

పరిమ—బళిబళి! నిజముగ నాతడట్టి ఘన శిక్ష కర్హుండే మంచిశాసనము నేర్పరచితివే.

ప్రసూ—ఈసుపాకాలాపములతో నేమి కాని నాయవస్థ నారసి తరువాత నేమి చేయవలయునో అట్లు చేయుము.

ఉ. నిష్ఫలకుప్ప లోకమొగి । నెత్తినిబోసినరీతినయ్యె నీ
దెప్పరమైన చంద్రికలు । తీవరమై వలిగాలిమంటపై
రొప్పుచునుండెమన్మథుడు । రోషముతోనగలించెడెందమున్
జెప్పగజాలనాదయిన । జీవము నిల్చుటసున్న చెల్లెలా.

[మూర్ఛిల్లును]

పరిమ—(తనలో) ఓహో! ఈకార్యభారమును నేనెట్లు నిర్వహింపం గలనో తెలియకున్నది. యీ పటము జూడగనే నామనసు కూడ జలించినది యీమెకంటె సౌందర్యవతి యెక్కువగ నున్నది. ఆమె చెప్పుచున్నది. నేను చెప్పుటకు వీలుగాకున్నది. సురలను వరింపుమని తాను వలచిన దమయంతి కడకుపోయిన నలుని యవస్థ ననుభవించుచున్నాను అక్కటా తాను వలచి పురుషుని చెంతకుబోయి నాయక్కను వరింపుమని పలుకుట బహు దుస్తరముకదా! తరువాత నేమి జరిగినను సరియే యాతని చెంతకుబోయి వెదకెదను గాక! నాకష్టము మాత్రిము గట్టెక్కదు గదా! (ప్రకాశము) అక్కా! లెమ్ము లెమ్ము. యిట్టి దైన్యము నీపొలిన సన్ను మేముచూడ జాలము. ఎట్లైన కష్టపడి యీమోహనాంగుని దోడితెచ్చెదను. అంతవఱకు సహించి కాలము లెక్కపెట్టుకొనుచుండుము.

వల్లి—పరిమళా! నీవు దూరముగా బోయినందుల కూరకే పోదు సుమీ!

పరిమ—ఊరకే పోక యేమి ఫలము కలుగునే

వల్లి—నీకోరిక తీరుటయే నీకు బ్రీతిఫలము

పరిమ—నాకోరిక యేమి?

వల్లి—ఏదో నీవెఱుగవా! అదియే.

పరి—అది యనగా.

వల్లి—అది యనగా నదియే నోరూరినప్పుడు చింతకాయదినుట.

ప్రిసూ—ఓసీ వల్లీ! నీచమత్కారమునకిది సమయము కాదు. నీవు ప్రారంభించుము పరిమళా! నీ వెంత త్వరలో వెతకి యీమోహనాంగుని దెచ్చెదవో సుమీ! నీవు వచ్చువఱకును బ్రాణముల బిగబట్టుకొని యుండెదను. భూతంబు నొకదానిని నీవెంటగొని పొమ్ము, నీకు సాయపడును.

(21 పాట.)

పరి—అట్లే చేసెదను చెల్లెలా! వల్లీ సఖీ యక్కడను పుల్లవిరుపు మాటలాడి మనసును చెడ గొట్టకుము విజయసారధిని తోడి తెచ్చువరకును శైత్యోపచారముల సేయుచుండుము.

వల్లి—అట్లే చేయుచుండెదను. కాని నీ వాతని నెంతకాలమునకు జూతువో అంతవరకు విరాళిచే నిలువనోపను నీవు గూడ గొంత చందన చర్చయుచి తాలంకారములను నళినదళమ్ములను నొసంగెద గొంపోదువా!

పరి—ఎందుల కే.

వల్లి—మధ్యత్రోవలో మన్మధుండడ్డపడి వేధించునేమో విరహప్రశాంతి వస్తువులు చెంతనుండుట మంచిది.

పరి—ఛీ గయ్యాళిగంప నావంతు వాటిని నీవే యనుభవింపుము.

వల్లి—అబ్బో మీయిద్దరికే చాలవు నావంతకును రానిచ్చెదరా!

ప్రసూ—అతిప్రసంగమును మాని పరిమళనుబంపివేయుము.

వల్లి—నేను దానిని బంపనక్కఱ లేదు. నీకంటె ముందుగ దానికే ఆత్రముగ నున్నది. క్షణములో దిగంతముల దాటును.

[అంతట తెరపడును]

3 వ రంగము—అరణ్యాంతరము.

[విజయసారధి ప్రవేశించును]

విజయసారధి—ఓహో! ఈయరణ్యమున భూతరాక్షసులే సంచరించును కాని మానవ సంచారముండునని తోచుటలేదు. యిట్టి భయంకరారణ్యమున నున్నను సఫలీకృత మనోరథుండనైతినిగదా యని సంతోషము ప్రసూన బాహాలింగన సౌఖ్యము లభింపలేను కదా యని సంతాపమును గలుగుచున్నవి.

చం. విడువగజాలనీవనము । వేడుకనావెనువెంటవచ్చి యా
పడతిప్రసూనవల్లినిజ । బాహులతాసుఖవైభవంబునా
కిడుననుకోర్కెనన్వెనుక । కీడ్చుచునేదిమొనర్చువాడ ముం
దడుగిడరాళ్ళుసాగవుక । దః! భవితవ్య మికెట్లులున్నదో.

యిపుడు సంశయాకాశమధ్యమునబడి దారి తెలియక కొట్టుకొనుచున్నాను. ఔరా! ఆప్రతిసూనమాహాత్మ్య మేమనందును.

సీ. పికకోకిలలపంక్తి । జోకవిన్పుచునున్న
నాసుధాలాపయే । యనుచుదోచు
నేపుష్పపుంబోద । యేపుజూచినగాని
యామోహనాంగియే । యనిభ్రమింతు
నేమయూరపుపింఛ । మీక్షించుచుండిన
నాబర్హకేశయం । చాత్మదలతు
నేప్రసూనగుళుచ్ఛ । మీక్షించుచుండిన
నాగుచ్ఛకుచయని । యదరిపడుదు
గీ. సకటవనమెల్లనాప్రసూ । నాంగిమయమె
యన్యొనాయాత్మయంతయు । నదియెయొండె
గానిచేతికిజిక్కదు । కలచికలచి
వేయుచున్నదినేనేమి । సేయువాడ.

ఔరా! మిక్కిలి యలసి సొలసి యున్నాను నాకు నిద్దురయైన రాకయున్నదే! నిన్నటి రేయి యెల్ల నా ప్రసూన సుందరమును వర్ణించుటచేతను మారపరితాపము చేతను నాకన్నులలోనే క్షీణించి పోయినది పాడికండ్లు పడిపోయినవి. రాళ్ళుకట్టినను నారెప్పలు వ్రాలవని తోచెడిని అన్నా యెంతపుఱచి పోదునన్నను నాకా ప్రసూన మఱపురాదయ్యో కదా! హాప్రసూన!

(22 పాట.)

మ. శ్రీమచేనిద్దురవోవుచుండ నెవఁడో ǂ స్వర్ణాంగుళీరత్నమున్
సుమనస్సున్ హరియించె నంచుగడునీ ǂ సుఁ జెందికోపించినో!
రమణీ! చిత్రపటంబు నీవు ప్రియమా ǂ రంగన్విలోకించినో
కుమతుండంచు నుద్వేగపోసితివొ కో ǂ ర్కుల్మీర బ్రేమించినో.

అన్నన్నా! అదృష్టహీనుఁడను గదా! హా ప్రసూన నామీఁద దయరా లేదా వేగవచ్చి నన్ను కౌఁగిట జేర్పరాదా! యింతచలమా ఓకలవా జంఘీ! నన్నింతయాఁచిన నీకేమిఫలము ఓరీ మన్మథహాతక! నన్నెంత చేసితివిరా!

చం. సుమశర! నాకు నీవటబ్రి ǂ సూన ప్రసూన ప్రసూనయన్న మం
త్రము నుపదేశమిచ్చితివి ǂ తథ్యముగా ఫలియింపకుండినన్
గ్రమముగ నీనికేతనము ǂ గంధులపాలగు వాహనంబు వృ
క్షములనుబట్టు చాపమును ǂ గానుగ పాలగు శరాళి వాడవే.

అక్కటా! యీయరణ్యమున నాయాలాప మాలించువారెవ్వరు అయిన నా మనోహారికీ శుకపికాదులచే సందేశమంపెదను.

సీ. కేకలేటికి నాకు ǂ వ్యాకులంబెసఁగింప
రే! కేకులారా ఆ ǂ కేకిచకు
వికవికలేలయో ǂ శుకములారా! నాకు
వంతదెల్పరె! కీర ǂ వాణికిపుడు
కుహుకుహుంకేలయుం ǂ చలగూపులార నా
యార్తి జెప్పరె! యంచ ǂ యానకిపుడు
ఘురఘురలేలయో ǂ కిరులార నా బాధ
కోర్కె జెప్పరె! గజ ǂ కుంభకుచకు
గీ. హరివరములార నావిర ǂ హార్తినిపుడు
హరిసుమధ్యకు జెప్పరే ǂ యాదరమున
మీకు జేమోడ్చి మ్రొక్కెద ǂ మృగములార
ఆప్రసూననునను గల్ప ǂ రయ్యకరుణ.

ఏమీ ! మీలో నెవ్వరు నాకీ యుపకారమును జేయదలచలేదు ! ఏలప్రత్యుత్తరమీయకున్నారు. (ఆలోచించి) ఆ తెలిసినది మీకామెను జూచిన నసూయమోహ ! ఏమందుగా !

సీ. కచభారమునఁ జూచి కనలి కేకులు పారు
 చిలుకలు పల్కుకే చెట్లఁబట్టు
 నడలకై గర్వంబు సడలి యంచలు పారు
 గుచములకై కరుల్ కొండఁబట్టు
 కౌను శూన్యతకయి గగనంబు మిన్నంటె
 గోదమ సింగంబులు గుహాలదూరె
 వదనంబునకు నోడి చదలంటె జందురుండు
 ముంగురుల్ గని పారె భృంగతతులు
గీ. కుందనము పై రుచికి నోడి కొలిమిఁబడియె
 జిష్ణుఫలంగు కెనరాక చెట్టులెక్కె
 నంత చేనాప్రసూనకు నరులెమీరం
 లనుమతింతురె ! నాకు సౌఖ్యంబు సేయ.

ఇంతసేపును ఆప్రసూనకు నాపరితాపవార్త దెలుపుటకై తెగవాశితిసి కాని సార్థకము లేకపోవుట సరియేకదా పైపెచ్చు విదాహముచేత గుత్తుక యెండిపోయి మాటరాకున్నది అల్లదే జలాశయము పోయి జల మారగించి వచ్చెదను గాక (జలపానముచేసివచ్చి) ఆహా ! ఎంతదాహమైనది. అబ్బా యిప్పుడు నాకాయాసము కన్పించుచున్నది. యీ తియమామిడి క్రిందనున్న తెల్లరాతి పలకపై నించుకసేపు విశ్రమించెదను గాక (పోయిపండుకొనును.)

పరిమళ — (ప్రవేశించితనలో) మాప్రసూన సుమనస్సుల నపహరించినవిజయసారథి యీయశోకారణ్యముననుండెనని మాపరిచారికయైన భూతరాణి చెప్పినది ఆ తడెందుండెనోకదా ! అయినను వెతకెదను కాని దైవకృపవలన నాతడు కన్పడునుగాక !

చం. పటమునవానిరూపమును । బాగుగజూచినయంతనాకును
  త్కటమగుమన్మథాగ్నికియ । థాయుధలయ్యెమనంబు నందుచే
  నెటువచియింతువానిదరి । కేగిబకావలిగూడుమంచు, న
  క్కట ! తనుగోరుబుర్జుబర । కాంతినుజేర్చుట కష్టమెంతయుఁ
అగుగాక యిప్పుడు నేనేమి చేసినను నాకుత్తుక నుత్తరించువారు లేరు. మావల్లిక యాపగ్రిసూన చెంతనే నాకు గూడ నీ చిత్రిపటధారిని జూచుటచే విరాళి కలైనని కథాసూచన జేసియే యున్నది. యింతకును ఆవిజయసారథి కన్పడిన పిమ్మట గదా (ముందుచూచి) ఔరా ! ఏమి! నాయదృష్టము ఆ చెట్టు క్రిందనున్న తెల్లరాతిపలకపై నెవ్వరో పరుండి యున్నవారు తప్పక యామోహనాంగుడే కావచ్చును బలే బలే యిప్పుడు కదా ! నా మనోరథ వృక్షము చిగురించి పూచి కాచినది. యిక ఫలించుటయే యవశిష్టము ఏలఫలింపకుండును.

(2ి పాట.)

గీ. వనితయనుపేరు పల్కినం । తనెశిలయును
  కఱగినీరయిపాఱదే । కాలువలుగ
  సుందరాంగిని నే వీని । జూచిపలుక
  గడియలో పాదదాసుడు । కాడె! తలప.

కాని యీజగన్మోహనా కారుని సౌందర్యము చిత్రిపటమునకన్న వేయిమడుంగు లధికముగ నున్నది. ఆహా వీని వర్ణింపనాతరమా నన్ను బుట్టించిన జేజమ్మకు దరమా !

సీ. విపులమైయున్నట్టి । వీనివక్షస్సీమ
      పచ్చవిల్కానికి । రచ్చపట్టు
  కళ్యాణచిహ్నముల్ । గలవీనినెమ్మోము
      మహితశారదచంద్రి । మండలంబు
  ఆజానుబాహుల । యందంబుబరికింప

గల్పప్రసూనశా | ఖలనుబోలు
భాగ్యలక్షణముల | బఱగునీతఁడు మూర్తి
సిరియురంబుననున్న | హరినిబోలు
గీ. నద్దిరా! చక్రవర్తియే | యనగదగిన
వీనినవమోహనాంగునే | వెలదిమిన్న
జెట్టబట్టునో! అదియెయీ | స్త్రీలజాతి
నెంతయునుధన్యురాలని | యెంచవలయు.

కానిమ్మాతఁడు లేచునటుల నన్యోపదేశంబుగ బల్కరించెదనుగాక !

శా. ఓపున్నాగవనస్పృతీవరమ! యీ | యుగ్రాటవీభూమిలో
బ్రాఁకిక్కంతయు లేకనిద్రిలుచునే | ప్రాంతంబునన్ బుష్పవ
ల్లీపద్మాక్షులునిన్ను బొందుటకునై | లీలావిలాసంబులన్
జేపట్టంగమకించినారలిదెవి | చ్చేసుంగదే తెల్పికన్.

వి-పా—(ఆతురతతో మేల్కాంచి) ఏమీ! పద్మాక్షులా! వచ్చినా
రా నన్ను జేపట్టనున్నారా! ఏరీఏరీ యెంకున్నవారలు (వెతకిప
రిమళనుజూచి) ఓహో కాంతామణీ! ఎవ్వతెవీవు నన్ను జేపట్ట
వచ్చిన పద్మాక్షులేరో నీవేనా! రెండవదియేది!

పరిమ—ఓహో బాగున్నది మీరెవ్వరు మీతో జెప్పినవారెవ్వరు
మిమ్ము బొందుటకు వచ్చిన పద్మాక్షులెవ్వరు

వి-స—ఆ! లలనామణీ! ఇప్పుడేకదా! నీవట్లు పలికితివి

పరిమ—నేనునిన్ను గూర్చి పలికినానా! ఎంతసిగ్గులేదయ్యా! అంత
యాతురతపడి నన్నట్లడుగుదగునా! జాలుజాలు నడావిడిపెండ్లి
కొడుకు పేరంటాండ్రనెత్తుకొని పోయినట్లున్నది నీచర్య.

వి-సా—(తనలో) ఈమె యెవ్వతెచెప్పుమా! నా కామాతురతనన్నిట్లు
పరాభవించే యీసుందరాంగి కేవలమాప్రసూన యాకార
ములదాల్చినది కాని నిజముగా నాప్రసూనైకావలి కాదు అ

ట్లుగుటచే దానికిది చెల్లెలో అక్కయో యైయుండవచ్చును. కా
నిమ్ము దీనిరాకకు గారణమేదో యరసెదనుగాక (ప్రకాశము)
కాంతా! అట్లయిన నీవిప్పుడెవ్వరిని గూర్చి ప్రస్తావన జేసితివి!

పరిమ—ఏమని ప్రస్తాపించినాను

వి-సా—ఓపున్నాగమ నీవుప్రాపులేకయుండుట దగదు నిన్ను బొం
గరకు నీలీలావిలాసంబుల జేపట్టుటకును బుష్పవల్లీపద్మాక్షు
లు వేచియున్నారు నీవు మైమరచియుండక లేచిరమ్ము అని నీ
వు పలుకుచుండగనే నేను మేల్కొని యెదుట జూడ నీవుకన్ప
డితివి కావున నావిధమైన సంభాషణ నెవరితో జేసితివి!

పరి—ఇక్కడ పూలతోటక పున్నాగమొక్కటి తటస్థించినది దానిని
గూర్చి పలుకుచున్నాను అంతియే కాని నిన్ను కాదు.

వి-సా—రమణీమణీ! నాచెంత నేల గొంకెదవు పున్నాగమనంబున
శ్రేష్ఠమన కర్థము లేదా! నేను పున్నాగమును కానా నీవు పద్మవ
ల్లివి కావా! నిప్రాపు నాకు దగదా! నిన్ను నన్నలముకొనుట
దప్పా! కావున నాపై కినగోముల నుడువకుము

పరి—చాలుచాలు నెట్టిమగవాడవనుచు వగకాడా! బహుచక్కగాస
మర్థించితివే!

(24 పాట)

వి-సా—ప్రియురాల! ఎంతచతురతగా దప్పుకొంటివే

పరి—అదిగో ప్రియురాల! యని సంబోధించుచుంటివే జాగ్రతసుమా

వి సా—అట్లుగాకున్న మనోహరీ! యని యందునులే

పరి—ఏమీ నీకు నేను మనోహరినా?

వి-సా—పోనిమ్ము నీకు గోపమేల జీవితేశ్వరీ యని యందునులే?

పరి—ఓహోహోహో తొండముదిరి యూసరవిల్లి యగునందురిది యే
కాబోలును

వి-సా—అట్లయిన నీవే రేమో చెప్పుము

పరి—నాపేరుతో నీకుబని యేమున్నది?

వి—తారకమంత్రముగ జపించుకొందును

పరి—జపించిన నీకేమి లాభము?

వి-సా—ముక్తి నిబొందెదను

పరి—ఎందునుండి ముక్తి నందెదవు?

వి-సా—కందర్పునుండి

పరి—కందర్పబాధ యంతమిక్కుటముగ నున్నదా నీకు?

వి-సా—ఆసందియమేమి! భరింపశక్యము కానిదై యున్నది

పరి—ఆబాధమీకేనా! యితరులకుగూడ నట్లుండునా!

వి-సా—ఉండకేమి! అందరికిని సమానమే

పరి—బుగ్గలుపొడిచి) అట్లయిన సిగ్గులేదో

వి-సా—నేనేమియపచారమును చేసితిని!

పరి—ఒకటి యా రెండా మూడా నాల్గా! నీవుచేసినవన్నియు నపచారములే

వి-సా—ఏదీ నేనుచేసిన తప్పులేవో చెప్పుమా

పరి—నీతప్పులు చెప్పిన నే వేసిన శిక్షకు పాత్రుడ వయ్యెదవా!

వి-సా—ఆ ముమ్మాటికి నీవు చేయుశిక్షకు పాత్రుడనే

పరి—అట్లయిన నీతప్పులు చెప్పెదను లెక్కపెట్టుకొనుము

సీ. సర్వభోగము మాన నిస్తలంబున బాద
ము చుటయే నీకు నొక్కతప్పు
తరువాత నిద్రించు తరుణిముసుంగును
దవిలి తీయుటయె రెండవది తప్పు
అగుగాక మా చెలి యరుణకపోలంబు
గవిసి ముద్దిడుట మూడవదితప్పు
సరసత కేక మా సతి వేడ్కోలినన్నియుం
గరము గైకొనుట నాల్గవది తప్పు

గీ. పిదపఁబ్రియ దగిన మూగులా । బీకుసుమము
దస్కరించుటనై దప । తప్పుసుమ్ము
నాలోయు నెన్నెన్ని తప్పులు । మాటునుండి
చేసితివో! యెఱుఁగదోయి నూ । చెలియమిన్న

వి-సా—సరే చెప్పితివి కాని ఆతప్పులన్నియు నేనే చేసినానని యెట్లు చెప్పగలవు?

పరి—అతెక్కలి కాని రూపములుమిది యే దీనియందలి రూపమును నీ రూపమునొక్కటియే

వి-సా—మనోహారీ

పరి—అదిగో మరల నాపదమే పాడుచున్నావే (వ్రేలితో బెదరించును)

వి-సా—కోపపడకుము నీపేరు చెప్పకున్నంతవరకు నిన్ను బ్రియురాల అ' యనకమానను

పరి—నాపేరు పరిమళ! ఏమి నీతప్పిదములనొప్పికొనెదవా! లేదా

వి-సా—నీవు చెప్పిన కార్యములలో నొక్క కార్యమునకు సంబంధించినదోషమును మాత్రమొప్పుకొనెదను.

పరి—అం దేది?

వి-సా—పుష్పాపహారణదోషము

పరి—తక్కినవో?

వి-సా—తక్కిన దోషముల కాబకావలియే కారకురాలు

పరి—ఏమి యెందుచేత?

వి-సా—ఏమందువా

ఉ. చెంతకు జేరగాని నుప । సీల నొకందునుబట్టియా యయ
స్కాంతములాగినట్టుల బ । కావలి సర్వజగత్ప్రమోకవి
భ్రాంతమనోహరాకృతి బి । రాననను నేదరి జేర్చికొంచునా
వింతపనుల్ బొనర్చికొనె । వేఱుగ నాయెడ దోషమున్నదే?

పరి—ఓహోహో వన్నెకాడా! నీహృదయమంత చపలమని నిందించు
కొనరాదా! తనబంగారము మంచిది కానప్పుడుగంసాలిదోష
మేమున్నది అన్నా! ఎంతవాడవోయి! హుంతకారి! నిన్నెం
తటి శిక్షలను చేసినను దోషములేదు

వి-సా—సరే మంచిదియో చెడ్డదియో చేసినాను ఆదోషములనెల్ల నీ
వుగడుసుదానవై నానెత్తినేరుద్దితివి యిందుకునన్ను శిక్షించు
టకు మీప్రసూనయొక్కతెయే చాలదుసుమీ!

పరి—మరెవ్వరు కావలయును? భూతరాశిని గూడ బిలుపింతునా!

వి-సా—అబ్బే యిందఱకు భూతరాశియేమి సేయగలదు? రెండవదం
డనాధికారివినీవే

పరి—అటులైన నన్ను శిక్షింపుమనెదవా!

వి-సా—తప్పక శిక్షింపవలసినదే కాని యింతకుముందు మన్మథబాధ
నీకేకాని యితరులకు లేదాయనియు సిగ్గు లేదాయనియు నా
బుగ్గలు పొడిచితివే! మీప్రసూన కూడ విరహార్తిగృ శిం
చుచున్నదా? దయయుంచి చెప్పుమా ప్రియురాల!

పరి—మాప్రసూనయెట్లున్న నీకేమి నీవు మిక్కిలి నిర్దాక్షిణ్యుడవుకదా

వి-సా—అందులకేకదా శిక్షింపుమనుచుంటిని?

పరి—నీకేమిశిక్షచేయుమనెదవో చెప్పుమా చేసెదను.

వి-సా—ఇదిగో జెప్పెదవిను.

చ॥ అనుపమబాహుపాశముల । నల్లన న్బిగియించినాయురం
బునకును సూటిచేసిగుత్తి । లోపకయుండగ గెబ్బగుండ్లబా
రునుస్మరవహ్నిగాల్చినబ । రుల్ హాసియించెదు నట్టికార్యముల్
వనితరో! యొన్నడున్సలుప । బాపమువోవును శుద్ధిగాంచెదన్

పరి—ఓహోహో! మహారసికుడవే! అట్టిశిక్షననుభవింప లేవే
మోసుమీ!

వి-సా—ఏమో ! యెట్లోకన్నులమూసికొని యనుభవించెను ఆమెకట్టి పరితాపముగలుగ జేసిన యిన్నిక్షణమున విడచిపెట్టరాదు.

పరి—నీకామెయెడల జాలికూడగలదా నిహృదయ మినుపముక్కయే యేలకఉగును?

వి-సా—అన్నన్నా ! ఆమెకట్టిపరితాపమును కలుచేసిన నేను తెలివిమాలిననాడనుసుమీ ! పరిమళా ! ఆప్రసూననికేమి కావలయునో చెప్పుమా !

పరి—నాకామె అక్కగారు.

వి-సా—అటులైననికేమి ! నీయెడలనాకు స్వాతంత్ర్యమున్నది.

పరి—ఏమీ ! స్వాతంత్ర్యమా !

వి-సా—చనువు.

పరి—ఏదీమొదటనన్న స్వాతంత్ర్యమనుమాట దిగిపలుకుము అంతలోనే భయపడెదవేల !

వి-సా—మొదటనుండియు నన్నీ భయమే బాధచేసినది

పరి—అటులైన దొంగపనులకేల సిద్ధపడితివి ?

వి-సా—ఆమన్మథుడాముందు త్రోవనుజూపింపనేనట్ల పోదలచితిని.

పరి—ఏముందుత్రోవ.

వి-సా—అదియే (పరిమళమును జూపును)

పరి—ఓహో ! నావైపునకు జూపుచున్నావే !

వి-సా—నీవు నామనస్సును హరించినావుకదా !

పరి—ఓయీ ! విజయసారథి! నీటక్కరితనమునా చెంతజెల్లదుసుమా!

వి-సా—ప్రియురాల !

ఉ. మారుడుసేరుడై కుసుమ మార్గణపంక్తినగల్చినామ
స్సారముసంగ్రహించెమన జాలను నీమృదుబాహులందునన్
జేరిచియాసుధారసము జిందెడునీయధరామృతంబుసాం
పారగబోసినిల్పగదె! ప్రాణచయంబుప్రసూనసోదరీ.

పరిమ—ఓహో విజయసారధి !

ఉ. ఎక్కడ నేర్చితీవగల । నెంతయుసిగ్గును లేకయుండవా
యెక్కడదాపిధంబుగయ । హాస్త్రియోనిధిముంచివైచిన
న్నిక్కడజూడగానె నను । నేలుమటంచును మేలమాడగో
టక్కరికాడ. చాలికద । డాలు. కూరిమిచోటికేగుమా.

(25 పాట.)

వి-సా—పరిమళా ! నివట్లసిన నేనేమందును.

ఉ. కూరిమిసీమెడన్ గలను । కోమలి చేసినతప్పు సైచుమా
మామునిసాక్షిగానిదె ప్ర । మాణము జేసెద నిన్ను నామనో
దారగస్వీకరించెదను । తథ్యమునమ్ముమదీయప్రాణికా
ధారమవీవె యెట్లొక్క । త్రాణ జేయనె సన్నుతించెదన్.

(సమీపించును)

పరి—ఓహో గట్టిరసికుడవే ! చాలదూరమువచ్చి శ్రమచెందినావు.
యీపథమైనసంసమెంద నేర్చితివిదూరముననిల్చిమాట్లాడుము

వి-సా—పరిమళా ! నిల్వజాలనుకదా !

పరి—అట్లయిన నెందైనమునుగుము.

వి-సా—నీలావణ్యసరసిలో మునిగెదను (సమీపించును.)

పరి—ఆ తాళుము తాళుము విజయసారధి !

ఉ. కాంచిన కాంతనెల్లగుతు । కంబునగూడగ నెంచునిన్ను నే
చంచలనేత్రియేలకొను । షట్పదసంతతి పూవు పూవునన్
సంచరణంబుసేయుగతి । సాగదుసౌమ్యిక చంచలాత్ములన్
వంచనకాండ్రమిమ్ము నమ్మగ । వారల ఖిన్నవారలుందురే.

అప్పుడక్కడ మాయక్కనుంతచేసితివి నన్నిక్కడనేమోయుద్ధరింతువట
ఆహా మీమాటలు బహుసరసముగానున్నవికదా !

వి-సా— మనోహారి ! కోపపడకుము చంద్రునకుగళంకమువలెనేధీర

పుర్షులకు కాలవశంబున జంచలభయము భయముగూడ సంభవించునా నీచెలిలేచిన నేమి యాగ్రహించునో యనితత్తరము నాదురదృష్టము వలనగలిగినది ప్రస్తుతము నీకటాక్షముకలిగిన దరువాత నీయొక్క ప్రసూనయలుక పూన్పికొనెదను యిప్పటికి క్షమించినన్నేలుకొనుము.

పరి—అట్లైన మాప్రసూన చెంత కేపోయి క్షమార్పణ జెప్పికొనుము. దాసివలననే నీవిరాళినడంచికొని సౌఖ్యపడుము.

వి-సా—అంతవరకు బ్రాణములు నిలచునా! తొలుత నీయనుగ్రహమును సంపాదించికొనినగాని ప్రసూనకటాక్షముదొరకదుకదా

పరి—నీప్రాణములు నిలువ కెక్కడికిబోవును యీపూవుగొమ్మకుగట్టి వేయుము.

వి-సా—అట్లైన నీపూవుంగొమ్మను గట్టినేతునా! (పరిమళచేయి పట్టుకొనును.)

పరి—ఆసాహసుడా! నాచెయివిడువుము నేనుపోవలయును.

వి-సా—ఎందుబోయెదవు.

పరి—నాయిచ్చవచ్చినచోటికి

వి-సా—నన్నుగూడ గొంపోరాదా!

పరి—పెండ్లికిబోవుచు బిల్లినెత్తికొనిపోయినట్లు నీవునాతోనెందులకు?

వి-సా—ఇంకెందులకు బెండ్లికే

పరి—ఎవ్వరికి

వి-సా—మనకిర్వురకును

పరి—ఓహో సరసమూమించుచున్నదే

వి-సా—సరసముమించినది కనుకనే సరసకు జేరుచున్నాను

పరి—ఓయీ వన్నెకాడ! నాకుగోపమువచ్చి జోడుగుండ్లబారుచేయించి కొట్టించెదను సుమీ

వి.సా—యీవిజయసారథి తపంబు ఫలియించినదనే తలంచెదను వేగనాశిక్షను నీవేచేయుమా

పరి—ఆవిజయసారథి చెంతనెన్ని గుణంబులున్నవో నీచెంతగూడనన్ని గుణంబులున్నవి సుమీ

వి.సా—ఆరాధచెంత నెంతరసికతయున్నదో నీచెంతగూడనంతరసికతయున్నదికదా !

పరి—నేనురాధనా !

వి.సా—నేను కృష్ణుడనైనప్పుడు నీవురాధ వేలకాకుందువు?

పరి—అట్లైన నీకు నేవిడకత్తెనా.

వి.సా—కాదు ప్రాణేశ్వరివి

పరి—ఓహో మాయకాడ ! చాలు జాలు నీయిచ్చకములు.

ఉ. కార్యముదీఱునంతకును గమ్మనిమాటల స్త్రీలచిత్తముల్
చౌర్యముజేసితీరగనె చక్కగనెత్తిని జేయిపెట్టగాం
ధైర్యముతోడ బోవుదురు పృథ్విని బుద్ధులనన్నవచ్చునే
భార్యకెదిక్కు లేదు వెల భామలసుష్టుగజూచువారలే?

వి.సా—ఓమనోహరాంగి ! అట్లైన నీకునమ్మకముగనుండునట్లు శపథముచేయుచున్నాను వినుము.

చం. పరిమళసాక్షిగా గుసుమ బాణునిసాక్షి ప్రసూనసాక్షి బా
భరముసాక్షి యాయమృత భానునిసాక్షి మనంబుసాక్షిగా
దరుణిరో ! యాప్రసూనసుచి దాహము మాన్పిననిన్ను నీవసుం
ధరమవిణి నంతకాలమును దప్పకయేలెదసుమ్ము కోమలీ

పరి—ఈవాక్యములు యదార్థములేకద ?

వి.సా—ఇంతకంటె యథార్థములే లేవు.

పరి—మాప్రసూనకు సిమీదననుగ్రహము వచ్చునోరాదో కదా

చి-సా—నీయనుగ్రహమున నామెకుఃపుత్రిము కరుణలాకుండున్నా
అన్నిటికిని నీవెకర్తవు

పరి—అట్లైన రమ్ముపోవుదము ముందామెకటాక్షమునకు పాత్రు
నిగాజేసినపిమ్మట మీపాదసేవనే నంగీకరించెదను.

(ఇద్దరునిష్క్రమించెదరు)



సంగీత గులోబకావళి నాటకము.

చతుర్థాంకము.

1 రంగము పరిమళమందిరము

(విజయసారథి పరిమళతో బ్రవేశించును)

వి-సా—రమణీ! పరిమళ! యీనాఁడు నాకొక్కటిస్మృతికివచ్చినది

పరి—అది యేది?

వి-సా—ఏమందునా!

ఉ. వండినసుప్రసాదమును । భక్ష్యము లాదిగ భోజ్యవస్తువుల్
దండిగ బాత్రియందునయ । ధావిధివర్ధన జేసియుంచ, నె
వ్వండో! భుజింపరాదప్పు । పట్టగనాటివిధాన మెల్లనో
యండజయాన! నాకుస్మృతి । యయ్యెనికే మనిచెప్పువాడనే ॥

పరి—జహారసికాగ్రగణ్యా! నీకప్పుడు నోరూరినది కాఁబోలును

వి-సా—ఊరిననేమి సేయుదును యజమానుల యాజ్ఞ కావలయును గదా!

పరి—నీ చతురతకనుగొంటినిలే యిప్పుడును నోరూరు చున్నదికాఁబోలును.

వి-సా—ఇప్పుడు మనసూరుచున్నది

పరి—జీవితేశ్వర! తాళుముతాళుము.

చం. సకల కళావిధానుడవు । సత్వరవృత్తికి బూననా నె! యే
రికనొకధర్మముంగలదు । ప్రేమమెయిన్ మనుమాఁబ్రసూనసా

యిక మాశసిన్ పరింపవో కో! యిప్పుడు ముందుగ దానితో డగూ
డకనపు బొందఫర్మము! చక్కని, విమ్మటదాని గానెకో ॥

కావున నాకెంను నేను సమ్మతిబరచువరకును నిరోధియుండ
వలెను.

వి-సా—అక్క యా ఆమె నాయెడల నాగ్రహమును బూనినదే
మోకదా!

పరి—అంతకేకదా! నేను సమ్మతి పొందితునని చెప్పితిని

హ్రిసూ—(చటాలున ప్రవేశించిచూచినుక్కు-మీద వ్రేలు పెట్టుకొనును)

పరి—అక్క! రమ్ము సంశయింపకుము

హ్రిసూ—ఓసీ! ఈతడెవ్వడో ముందు జెప్పుము

పరి—తరువాత జెప్పెదముందు గూర్చుండుము

హ్రిసూ—ఓసీ! పరిమళ!

చ. సుదతిరో! యీతడెవ్వడో కో! సుతయుసిగ్గు దొలంగి నమ్ములన్
మదిదలపోయకుండ కయె సుందర సీమకు దెచ్చినావు సి
మదమునెు! వీడు తస్కరుని పోదిరిగోచుచుండె జాలచాల్
పదపదపంపి వేయుమిక బాపురె! చేష్టలు తెల్లనయ్యె డిక ॥

పరి—అక్క! నీవనినట్లీ పురుషుడు తస్కరుడేసుమి!

హ్రిసూ—తస్కరుడని యెరింగియు నెందులకు దెచ్చితివి!

పరి—శిక్షించుటకు.

హ్రిసూ—ఏమీ! పర్యంకమునందు బాదుకొని బెట్టి శిక్షింపదలచితివో!

పరి—ఏమో పెద్దదానవు నీవు జెప్పినచేతనే శిక్షింప జేయ దెచ్చితిని
మహారాజ పుత్రుడనుకదా! యని పర్యంకమున గూర్చుండబె
ట్టితిని మనసుమనస్సుల నపహరించినవిటకాడీతడే.

హ్రిసూ—అవునతడే! ఆమొగిమె చెప్పు చున్నది ఓయీ నీవెవ్వడవు

వి-సా—నేనమరావతీ పురాధీశ్వరుని పుత్రుడను విజయసారథి
యందురు.

ప్రసూ—నీవాపేరునకు దగినవాడవే ఆ శ్రీకృష్ణుని చర్యలన్నియును
నీమొగముననే తాండవమాడుచున్నవి

వి. సా—మీరును రాధయంశలను పుణికిపుచ్చుకొన్నవారలు

ప్రసూ—ఓయీ నాతో సరాగములాడెదవా!

వి. సా—రాగిలతికతో సరాగముగాక విరాగమా

పరి—(తనలో) ఇప్పుడిచట నేను పరాగు (నిష్క్రమించును)

ప్రసూ—ఓహో నెఱజాణ కాడా! యెంత ధైర్యశాలివి!

వి. సా—నాధైర్యమును నీవే కొల్లగొట్టితివి కదా

ప్రసూ—కొల్లగొట్టనేర్పుసిదా! నాదా!

వి. సా—ఆవిషయమున మనయిద్దర మొక్కటియే కదా;

ప్రసూ—ఏమీ నీతో నన్ను గెలుపుకొనుచున్నావా!

వి. సా—అంతులకే కదా! నాజపము

ప్రసూ—ఏమి జపము జేయుచున్నావు?

వి. సా—త్ర్యక్షరీ మంత్రజపము

ప్రసూ—ఏదీ! ఆమంత్రమును నాచెంతనొకసారి యుచ్చరింపుము

వి. సా—ప్రసూన ప్రసూన ప్రసూన

ప్రసూ—ఔరా యెంతవాడవు నీకీమంత్రము నెవ్వరుపదేశించిరి?

వి. సా—మన్మథయోగి

ప్రసూ—ఆమంత్రము నీకు సుఫలసిద్ధినీజాలదు. ఇకనాజపమును
మానుము.

వి. సా—ఎట్లుసుఫలసిద్ధినీయదు? ఆమంత్రమును నాజీవితాంతముననే
విసర్జించుట.

ప్రసూ—ఓహో కడురసికుడవే!

వి. సా—నీవనుగ్రహించినపుడు కదా!

ప్రసూ—ఏమీ! నిన్ను నేననుగ్రహింపవలయునుగా! తస్కరుడా

ఉ. దొంగ విధాననాదుపువ్వు । తోటను జేరిమదీయయుంగరం
బుంగొని నాకపోలమున । ముద్దిడి నాసుమనమ్ము నెంతయున్
దొంగిలి పోయి నట్టిపిట । ధుర్తుని కేలమదీయ సద్భుజా
లింగన సౌఖ్యమేడనిక । లేచి పురంబున కేగుమోహరీ ॥

వి-సా—ఏమీా ! నీకపోలముల నేను ముద్దిడు కొన్న యానవాలున్న దే
మోచూడనిమ్ము (దరికిజేరును)

(26 పాట)

ప్రిసూ—ఓయీ ! చాలుజాలు దూరముననిలచి మాట్లాడుము

వి-సా—నేనాయానవాలు జూచినగాని యెట్లునమ్మగును ?

ప్రిసూ—అట్లైన నన్ను ముట్టుకొనక దూరముననుండి చూడుము.
మకరికాపత్రాంచితమైన నాగండస్థలమున నీ రదనాంబర ము
ద్రి యెట్లు కనుపించుచున్నదో (చూపును)

వి-సా—ప్రిసూన ! అయ్యదినారదనాంబర ముద్రియగునో కాదో ము
ద్దుబెట్టుకొని సరిచూతునా !

ప్రిసూ— ఆ ఆ అంటవలదు దూరముననిలచి మాట్లాడుము.

వి-సా—మనోహరీ! యీవిజయసారథి యరసికుడు నీవిషయమై చా
లా పక్షపాతమునుజేసినాడు సుమీ ! ఏమందువా !

చం. త్వరపడితో భయంపడితొ । తన్విరొ సీదగు నొక్కచెక్కిలిన్
గురుతునుపెట్టి నాడ నది । కూడను యోగ్యులు పక్షపాతమున్
జరిపిన దోషమానుకదె । సత్వరమిప్పుడె ముద్దుపెట్టి యి
ర్వురును సమానవైభవము । బొందగ జేసెద సమ్మతింపవే॥

(ముద్దు పెట్టుకొనబోవును)

ప్రిసూ—(లోస్రిసినైచి) ఆ ఆ సాహసుడా నన్నంటవలదు నీవునిజము
గ హరివంటివాడవుకదా.

వి-సా—నలినాక్షి ! నన్నంత వానితో బోల్చినందుల కానందించితిని.

ప్రి-సూ—హరియనవిష్ణువనితలంచితివా యేమి? క్రోతివంటివాడవని నాయభిప్రాయము

వి-సా—నీవెట్టులన్ననునాకు విధాయమే

ప్రి-సూ—ఎందుచేత

వి-సా—నామనః ప్రియురాలవగుటచేత

ప్రిసూ—ఏమీ నేను నీకు భార్యనా?

వి-సా—అంతకంటె నెక్కుడుదానవే

ప్రిసూ—చాలుచాలు నీసరసము ఓయి మానవతీమానధనాపహారీ!

ఉ. ఎంతటి శాంతకామినిబలే! యవరాండ్రు వసించునట్టిశు
ద్ధాంతము జేరి నిద్రిలిన యంగన చెక్కిలిముద్దులాడెదే
మంతన మా సతీమణుల మానసముల్ హరియింపజాలుజాల్
రంతలికేల పొమ్మికబి రానను వచ్చిన క్రోవబట్టుమీ.

వి-సా—ప్రియురాల! ఎట్లుపోవగలను!

శా. నీలావణ్యకళా విలాసగుణము న్నీకెల్లనమ్మించెనీ
యాలోలాంబక పాతపాశములు నా యంగంబు బంధించెనే
నేలాపోవుదు గాన్ల సాగవుమనం బేప్రొద్దు నిన్నేకనో
శాలాగత్నంపు! సత్కృపాభిరతి నా ప్రాణంబులన్నిల్పుమా.

27 పాట

ప్రిసూ—ఓయీదూరమున నుండి మాటలాడుము

సీ. వగలాడపోగరేల, నగరారేతగనాటు
తగవేలమగవాడ తలగరాదె

వి-సా—బిగువేల వగరాడి జిగిదూలె బగవేల
తగురీతినేలగా దగదెభామ

ప్రిసూ—కులుకేలపలుకేల కయ్యాలుకేలఝుళుకేల
వలపేలనీవింక తొలగరాదె

వి-సా—పలలేని తులలేని పలుబాగు లందినీ
చలమేల నన్నేలు జలజగంధి

ప్రిసూ—గీ. మరుని బారికి నోర్వను సరసతిలక
తగదు వేయుద్ధమునకు నిశా త్రిపురలగూల్ప

వి-సా—కాలునైనను హరునైన గడతుగాని
నిన్నుగన హెచ్చినవిరాళి నిల్వజాల.

ప్రిసూ—ఓవిజయసారథి! ఏమిఇట్లు న్యాయముగ మాట్లాడెదవు

వి-సా—ఇందేమి యన్యాయము పున్నది?

ప్రిసూ—కం. పరోయన్యాయమునన్
మీదట పలపుంబజనింప మేలేనీకున్
నాదా! మాబోటులకున్
లేనా! యాపకీర్తిచాలు లే పోగాదా,

విసా—ఓ ప్రిసూనైకావలి!

సీ. సైపుమా తప్పునా పాపమా! ననుబ్రోవ
గోపమాకృపనేలు కోవెచెలియ

ప్రిసూ—తాళుమా! నాకోడ మేలమా! యిదికాని
కాలమాంతగదువి కారమూన

వి-సా—నేరమా! యింతని స్వామీమానన్నేల
భారమా చేరుమా సారసాక్షి

ప్రిసూ—సారమా సతులసం సారమాయింతవి
చారమా పోనా సారహారం

వి-సా—గీ. నామనోహరి! నాయింతి నాపురంధ్రి
యేలుపఱకును నినువిడ జాల చెలియ (పట్టుకొనును)

ప్రిసూ—అలసితివి నీవునను గూడ సొలయ జేసి
నావువగపేల నన్నేలు కోవెసఖుడ.

(ఇద్దరును పాణిగ్రహణము చేసి కొందురు)

వి-సా—ప్రియురాల! ప్రసూన! ఇప్పటికిఁ గదా! నేను చరితార్థుడనైతిని

(తెరలో) అమ్మా ప్రసూనా, యేమి చేయుచుంటివి?

వి-సా—మనోహరీ! ఆముసలిమాట లాడునది యెవ్వతె మనకథకంతరాయము గలిగించుచున్నదే?

ప్రసూ—ప్రాణేశ్వర! అది మాయమ్మ మీరిచ్చటనే యుండుడు. దానినవలకు సాగదోలి వచ్చెదను

వి-సా—దేవవేశ్యయని ప్రసిద్ధిగాంచి నీకును మాతృగ్రహ బాధ కలదా!

ప్రసూ—నాథా! తల్లి లేకుండ బిడ్డలుందురా!

రాగలత—(ప్రవేశించి చూచి) ఓసీ ప్రసూ! అయ్యో అయ్యో యింత చేసినదే! ఏమి వింత యెంత ఆశ్చర్యము ఆ,ఆ,ఆ (ఆశ్చర్యమభినయించు)

ప్రసూ—తల్లీ! ఈతడొక పాంథుడు. మన యారణ్యమున మార్గము దెలియక తత్తరపడుచుండ నంతట గొన్ని వ్యాఘ్రములు పట్టి యీతని బాధించుచుండ దయదలంచి యీతని విపత్తుమాన్పి దుర్గముల నైనదాచి రక్షింపదలచి యిటకు దోడి తెచ్చితిని.

రాగ—ఆ,ఆ, ఏమివింత! పాపమీతనికి గ్రహ బాధ లేకుండ దుర్గములలో భద్రపఱచి రక్షింపదెచ్చితివా! అలాగునా! నీ సిగ్గుబొగ్గులుగాను! అట్లనకపోతే కామగ్రహ బాధమున్న గుహదుర్గముల డాచదలచి తెచ్చితిననరాదో! అప్పుడే నీకెంత స్వాతంత్ర్యము వచ్చినదే అనేకజనుల కండ్లలో దుమ్ముజల్లి ద్రవ్యమును గడించిన మహాప్రౌఢను అట్టినాకన్నులనే మీరు దుమ్ము జల్లుచున్నారుగా?

ప్రసూ—నామాట నమ్మకున్న మనపరిమళ నడుగుము

రాగల—సరిసరి ప్రసూనసంబంధియేకదా ! పరిమళయు నీయాటనే అడియనాడును. చాలుజాలుఁబోకిరిపిల్ల వానినవలకుదరిమివేయుము. లేకున్న మిమ్ములనేమి చేసెదనో చూడుము

పరిమళ—(ప్రవేశించి) అమ్మా ! ఏందులకింత కోపము నిజంబుగ నీ పాంధుడు గ్రహబాధచే దపించుచున్నమాట సత్యమే నేనెఱుంగుదును

రాగల—ఛీఛీ పో బనికిమాలిన దానా ! మీరిరువురు నొకబడిలో జదివినవారేకారా !

ప్రసూ—తల్లీ ! ఆపత్తున మునింగియున్న వానిని రక్షించుట లోకధర్మముకదా.

రాగ—మీధర్మములుతగుల బడినట్లేయున్నవి. యింతకాలమైనది. మన కులములో మిమ్ములను బోలిన వెఱ్ఱిముండల నెన్నడును జూచియుండలేదు. ఆకులాపోకలా ! అత్తరుషుచీరలా ఆభరణములా ఛీఛీపాడుగంపలార ! నాకడుపున జెడబుట్టినారు గదే మిమ్ములనిట్టు భీకరారణ్యము ముఖ్యనిట్టి భూతరాక్షసకులములలో నెందులకుంచినాననుకొన్నారు చూచిరి వారినెల్లకాసుగవ్వలు లేక వలచుట కనుకొంటిరా యెందులకింత చర్యచివర దవుకుడునకు సిద్ధపడురకనైనది. కాసైన లేక కాయమొసంగు కక్కుర్తిలకు గౌరవఫలము కూడదక్కునా !

వి-సా—(తనలో) ఈముసలి ముండకు ధనము కూడ గావలయునా !

ప్రసూ—తల్లీ వాని కాసులకో మనకేల ఆపత్తుమాన్పుటకై కదా కోడి తెచ్చితిని?

రాగ—ఆపత్తుకాదు ఆపొత్తుకూర్చుటకు దోడితెచ్చితివి నీటక్కరి వేసంబులనే నెఱుంగనా ! ఓయి నీపేరేమి?

వి-సా—విజసారధియందురు.

రాగ — నీవెంత గొప్పదైన వేశ్యలగుడ్లకూళ్లుగా యుంటివా! ఆధర్మముల
నేమైన నెఱుగుదువా!

వి-సా — నాకు దెలియదు. నేనిదివరకీసంగతి యెఱుంగను

రాగ — నేను చెప్పుచున్నాను వినుము యీ వెంగలి గుంపలతో నీ శౌ
ర్యము కానేరదు. ఇదివరకీమాటలతో నున్నదని తలంపుము

సీ. వాటమా నీతేనె । మాటలు మా వెల
గాజులకు వగాల । మూటలగునె
నీజరీ ఖండవా । నీటుమాటల కుప్పం
జేసెదు బనార్సు । చీరలగునె
నీటక్కు నీహొయల్ । నీ టెక్కు మా వార
సతులకు రత్నభూ । షణములగునె
నీసరాగంబులు । నీపొత్తు, సుంకంపు
నెలతకు కడుపులు । నిండగలవె!

గీ. ఏల శుష్కప్రియంబులు । లీలముంచ
జాలు పొమ్మింక మీసర । సాలవెల్ల
నవలబెట్టుడు ముందుగ । రవలనగల
నిచ్చిమాట్లాడు లేకున్న । నేగుమిపుడె.

అల్లనా మాటదాటి పోగం బోతుతనము జూపించితివేని నిన్నిప్పుడే చం
పించివైచెదను.

ప్రిసూ — అమ్మా ఆమహానుభావునిమీద కోపముబూనకమ్మ దైవ
ము నాకు మహాసుందరాంగుని కూర్చినాడు నేను వరించి తె
చ్చితి నీయల్లునిగ భావించి కరుణించి యేలుకొనుము

రాగ — ఓసీ నిర్భాగ్యురాల! అతడెట్టివాడే యగుగాక. ధనమీయకున్న
నీతనిని మీరు బొందుట వలనుపడదు అరువుపనికిరాదు రొ

క్కముగుమ్మ్గటించవలెను యిట్టి తాటోటిమాటల చెప్పువాడు
నాకల్లుడా ! ఓరి ద్వారమువద్ద నెవడురా !
భూతము—(ప్రవేశించు) అల్లలలలా ఆహా తల్లీ యిదిగో వచ్చితినేమి
యాజ్ఞయోనిరూపింపుడు
రాగ—ఈమానవకీటకమును దీసికొనిపోయి యొక యగాధమైన పా
డునూతిలో బడద్రోసిగమ్ము
భూత—మహాప్రసాదము తల్లీ ! అరరరరా అరెమురాత్మా అరెక్షితి
యామ రారా నీభరతముగట్టెదను (పట్టుకొనును)
ప్రసూ—హాతల్లీ రక్షించుము ⎫ కాళ్లమీద బడుగురు
పరి—అయ్యో జననీ శాంతింపుసుమా ⎭
వి-సా—(తనలో) అక్కటా ! ఇదేమి మాయదైవమా
ఉ. ఎప్పటికేయవస్థఘటి కే యిల్లునొ దైవమెఱుంగు గాని హా
చెప్పగ నేర్తురే యొరులు కే జీవులు కర్మలతోను బద్ధులె
దెప్పరమైనకష్టజల కే ధిఁ బడియున్నచు లేచిసౌఖ్యమొ
క్కప్పుడు పొందుచుందురు మ కే హాత్ములకైన నెఱుంగశక్యమే
నాచరిత్రము మాయానాటకముగ నున్నది కదా! వెలయాండ్రకేడ భూ
తసహాయమేడ చాలఆశ్చర్యముగ నున్నది కదా ! దేమి పురాకృత
దుష్కర్మఫలమో కాని యీరాగవల్లి చూపునామీద నెప్పుడు తీక్ష్ణ
ముగ సోకినదో అప్పుడే నాధైర్యమెల్ల పంచబాగాళమైనది యేమిసే
యుదును దైవమా ! నేదియును తోచకున్నదే?
ప్రసూ—హా తల్లీ ! రాగవల్లీ
గీ. కరుణరక్షింపుమమ్మ నా కే కన్నతల్లి
యీమహాత్ముని దయచేత కే నేలుసుమ్ము
మామనోహరునే నీవు కే మంటగలప
మాకుబ్రతుకేల చంపుము కే మమ్ముగూడ.

పల్లవి—హాజననీ! రక్షింపుమురక్షింపుము

చ. కడుపునగన్న పుత్రికలు కాంతునిగా నొకనిన్వరింపనీ
వడుగఁ బ్రేమ నాని నను యోచితవృత్తిఁ జూచి మోదముం
బడవలెగాని యాతనిని బట్టివధించిన నీకు శ్రేయమే
పడతికినల్లునిన్ననిన భాగ్యము కల్గు మఱెక్కడున్నదే?

(పదములబడును)

రాగ—(తని వేసి) ఓసీకలుగాకులార! మీమాటలను నేను విశ్వ సించుదానను కాను. నేను మీకు నిక్కముగ దగ్గినే అయిన యెడల దొలుత నాకుఁ జెప్పియే యీతని నిటకుఁదోడ్తురు కౌరా మీకెంతి స్వాతంత్ర్యము వచ్చినది యీముసలిముండ బ్రతికి యుండగనే వచ్చినదని యెంచితిరిగా! నాసమ్మతి లేని యీకార్యమును మాత్రము నేను జరుగనిచ్చుదానను కాను. ఓయీభూతరాజా! యీమహీపాలకుమారు గ్రహముచు గొంపోయి పాడునూతిని ద్రోసిరమ్ము.

భూత—చిత్తము. అరె రాజగ్రహామారు న్నిన్ను కుంభీపాతనరకము బడద్రోసెదను (భుజము లుపట్టుకొనును)

వి-సా—(తనలో) ఇదియేమి శాపమోకాని యీముసలిదానికి బ్రత్యుత్తర మీయజాలకున్నానే (ప్రకాశము) అయ్యా భూతరాజా నాదొక్కమనవి యీవేశ్యమాతను మనవిచేసికొనమిమ్ము అమ్మా రాగవల్లి నామాట నొక్కటాలింపుము.

ఉ. తల్లులకెల్ల దల్లివిర రాగవల్లి విరాగవల్లి! నీ
పిల్లలు సాదరమ్మునను బిల్వగవచ్చితి నంతెకాని నా
వల్లను లేదు దోషము ర వంతయు నన్విడనాడుమమ్మ నీ
యల్లునిగౌరవంబు గర మాత్మ డెఱుంగును నేను పోయెదన్

28 పాట

రాగ—ఓయీ నిన్ను జూచిన నాయొడలు మండుచున్నది ఓరీభూత
మా యింకనూ చూచెదవేమి?

భూత—అగో రాజాధమా రారా (తీసికొని పోవును)

(అందరు నిష్క్రమించెదరు)

2 వ రంగము అరణ్యాంతరము

(ఇద్దరుమొఱుకలు ప్రవేశించెదరు)

1. మొఱు—ఓరే మర్రిగా! యీయాలకింకేట సాలించి యింటికాడికి బో
దాము రారా

2. మొఱు—ఓరయ్యా ఉండేరి యీమొదు మొదకాడే దోబందిపిల్లదూ
రిందేరి దాని సంపి కూరందుకుందాము రా (తెరలో) హా మహా
నుభావులార! పుణ్య పురుషులార యీపాడునూతిలో బడియు
న్న నన్ను బైటకుదీసి రక్షింపుడు మీకు బుణ్యముండును

1. మొఱు—ఓరేయి అదేందో నూతిలో అరుస్తాందేరి

2. ఎఱు—ఓరి నియబ్బడిసిగోయా పాపము పాడునూతిలో పడ్డాడురా!
రచ్చించాలని ఓండ్రిపెట్టుచున్నాడు (మరల నూతిలో) అయ్య
లార నేనీనూతిలో గ్రహచారము చాలక పడిపోతిని నన్నుద్ధ
రించుడు.

1. మొఱు—ఓరేయి మర్రిన్నా! పాపము నాగోంగని నీగోంగలీము
జెట్టినూతిలో యేసి బైలకు లాగుదాము రారా

2. మొఱు—ఔనురా మాదొడ్డపున్నా గోంగాదిరా ముడెట్టు (అట్లుచే
యగా విజయసారధి కురూపముతో బైలకు వచ్చును)

1. మొఱు—(భయమునభినయించుచు) ఓరబాబు ఓరయ్యా యిదేం
దిరా యీలాగున్నాదోయి

గీ. మనిసి కాదుర కాలిన । మానిమోడు

2 ఎరుక — ఎలుగుగొడ్డులాగున్నది । యేమొకనర !

1 ఎరుక — అబ్బాయిది యేందో మొకమట్టు । లడలబెట్టె

2 ఎరుక - బాబా మింగేసురారయ్యా । పలుగుపరుగు.

(పారిపోవుదురు)

వి-సా — (తనయాకారమును జూచికొని) హా మాలదైవము ! నన్నింత కురూపునిగ జేసితివి.

సీ. పదియారువన్నె య । నపసిడిచాయనారంగు
దైవమా ! యిపుడెంగు । దాచినావు
షోడశ సత్కళీ । శోభితంబగు ముఖకాంతి
నోసనాశిన ! యెందు । ద్రోసినావు
బాహూబాహుల ఖలద్వైభ । వంబిప్పుడోనన
గ్రహములారా యెందు । గాల్చినారు
నాదువిజ్ఞాన సం । పాదనంబో భ్రాంత
చిత్తతియా ! యెట ద్రాతి । వేసినారు

గీ. కటకటా సుంతయైనను । కాయకాంతి
వేకయార్చిన పెనుకొంప్వి । పిలగాను
భయదమై దుర్భరంబయి । పాడువడియె
నాదు మేనేమి సేయుదు । నాదిదేవ !

ఈవికృతికి కారణమా పానుసూతిని బడుటచేతనే యని తలంపవలసి యున్నది ఆహా విధాత్రుని చేష్టలు తెలిసికొనుట శక్యము కాదుకద !

(అంతట నిగ్రోఆడుది కూతుతోడను కొడుకుతోడను ప్రవేశించును)

ఆడుది — హా నన్ను గట్టుకొన్నోడ హా నామగడ ! హా నావలపులోడ యెందోయినావు యెందు సచ్చేవురా అయ్యయ్యో అబ్బల్లో యీకరువుకాలాన యీకిరాతదినాల యీపిల్లోల్లని పోసించలే

క నచ్చి పోంతుడా రా రా నాశోకరాశికనూ! నన్నుడికిం
చడ మీలాగా యీపిల్లోల్లు అది కావాలయిది కావాల అని
యేడిపించితినేస్తున్నారు నాముద్దులమగడా. నాయొత్తిమగడా నా
గాగాలమగడా! అయ్యో పలుకాడవేంటి?

పిల్లవాడు—ఓలమ్మా నూగా బేడే నాకు కోతిమాంసం కావాలే

పిల్లది—ఓలమ్మ మాయయ్యేడే నాకిరిబ్బిమాంసం కావాల

ఆడుది—ఓలిశాబు డల్లా! సంపకల్లా (ముందుసూచి) అదుగో రామీ
బాబు (విజయసారధిం జేరి) ఓరి నాముద్దులమగడా ఓరి నాబ
గాలమొగుడా కనపడ్డావంటోరి అన్నా దొంగమగడా యీపి
ల్లలిని నన్ను పోసించాలని నాకల్లోగ్గి గుమ్మోసి సంసారంయిడి
సి పారిపోయొచ్చావా యీపిల్లోలు అది కావాలయిది కా
వాల అని యేడిపిస్తూన్నారు గందా యీకరువు కాలాన ఆడ
దానియేలా యీల్లనిపోసస్తానను కొన్నావు యీపాటికి లేచి
రారా (చెయిపట్టుకొనును)

వి-సా—ఛీ వెధవా! (తప్పిన్చి) నీయందమంగుకొని తిన్నట్లేయున్న
ది నీవు నాకు భార్యవటె?

పిల్లవాడు—ఓరి బాబు మాఅమ్మను కొడతావెంటిరో (చెయిపట్టును)

పిల్లది—మాఅయ్య మాశాబు మాతల్లినికొట్టకురో (చెయిపట్టకొను)

ఆడుది—సాలుసాలు యీపాటికిరా యీబిగువెంగలకు నాకు నీవు
మగడవు కాకపోవు నీకు నే నాలిని కాకపోను యీపిల్లలు నా
కు గలగలేదంటే పోతుందనుకొన్నావా యేంటి అదుగో సూ
చుకో అచ్చుమచ్చు నిపోలికే యీపిల్లోల్లు

పిల్లవాడు—ఓరయ్యరాయే మిగోయి (మీద బడును వి-సా—త్రో
యును)

పిల్లది—మాఅయ్య మాశాబురారా (మీదబడ ద్రోసివైచెను)

(ఇట్లొకరిని విడచి యొకరు దబడి చేతులుబట్టుకొని లాగుచుండ విడపించుకొనుచు విజయసారథి)

వి-సా—అక్కటా! ఇదియేమి విచిత్రము దైవమా యీయమంగళరూపము నొసంగినందులకే పరితపించుచుండ నియమంగళ సంసారమును గూడ నాకస్మికముగ నెత్తిని గుద్దదలచితివా! దైవమా! నాకేమిగతి యొల్లినళ చక్రవర్తి యంతవానికి గూడ యీవిధమైన విరూపము నొసంగితివి కాని యీవిధమైన యమంగళ సంసారము నంటగట్టలేదు. కాలగతి యెట్లున్నదో కదా యిపుడు నేనెవ్వడనో నాకే తెలియకున్నది (స్మృతినభినయించి) ఓహోహో మఱచితినే నావ్రేలి యుంగరపుంప్రభావము నన్ను ఆరాగవల్లి ప్రస్నథి నజ్ఞప్తియున్న యెడల నిట్టి దుర్గతి పట్టకపోవును కదా! అయిన గడచినదానికి జింతింప రాదు (వ్రుంగరముక్రిందరాచు)

భూతము—(ప్రవేశించి) అరరరరా అల్లల్లల్లా మహాప్రభో సంసిద్ధుడనైనాను నాకేమి యాజ్ఞ?

వి-సా—ఓయీ భూతరాజా! ముందీ యమంగళుల నవలకుదరిమి వేయుము

భూత—చిత్తము ఓగోగి దురాత్ములార మీభరతము బట్టెద రండు (కొట్టును)

ఆడుది—(పిల్లలతీసికొని) ఓరి శాబదెక్కడి పెనుభూతమురో (పారిపోవును)

భూత—స్వామి! ఆనిగోలను పారదోలితి నికేమియాజ్ఞ?

వి-సా—ఓయీ ముందుగ నా దురూపముబోవునట్లు చేయుము

భూత—అటులైన మీపాత్రిచ్ఛదమును గప్పుకొనుడు సురూపులగుదురు (వస్త్రమిచ్చును)

వి-సా—(ఆ వస్త్రమును గప్పుకొనును సురూపుడయి నిలచి ప్రకాశ ము గ)ఓయీ భూతరాజ! నీవుచేసిన మహోపకారముల కి నేక వందనంబులొనరించుచున్నాను. నీవు నాదైవమవు కానిదాసు డవుకావుసుమి. నివ్వుపోయి ప్రసూనను పరిమళను రాగవల్లిని మువ్వురును దోడ్కొని వచ్చి నాపదముల చెంతబెట్టుము

భూత—మహాప్రసాదము

వి-సా—ఓయీ యిదంతయునద్భుత నాటకముగనున్నది కదా! నిజముగ నాకు మతియేపోయినది ఔరా! దైవసంకల్పము (భూతము రాగవల్లీ ప్రసూన పరిమళలను దోడ్కొని వచ్చును)

భూత—స్వామి మీయాజ్ఞాప్రకారము వీరిని దెచ్చి మీపాదములకర్పించితి.

వి-సా—మంచిది యికనునీవలన గావలసిన కార్యమున్నది నిలువు

రాగ—మహానుభావ! విజయసారధి!

గీ. తప్పుజేసితి నీయెడ నెప్పులాడ
తెలివిలేనట్టి దానను దీనురాల
నన్ను రక్షింపుమయ్యా వందనములివిగో
తొయ్యలుల తప్పుదండంబు కొసరికిద.

(నమస్కరించును)

వి-సా—ఛీ క్రూరురాల! నన్ను ముట్టకుము దూరమున నిలుపుము

ప్రసూ—గీ. సకలలోకైకవందిత సచ్చరిత్ర!
నందనంబిదె కొనుమయ్య డెందమలర (నమస్కరించును)

పరిమ—విజయసారధి మారమా విన్నపముల
నతులజేకొనుమయ్యా వందనములివిగో (నమస్కరించును)

వి-సా—ఓ మాయా వేశ్యలార! మీరికనాతో సంభాషింప నర్హులుకారు అవలకుబొండు

ఉ. నమ్మగరాదు మిమ్ము వెలనాతుల మాయలమారి వారలన్
అమ్మొయినేను వేషిన దయన్ గనజాలకనన్ను బాడుకూ

పన్మునన్ దాఁ బ్రకాశింపఁ జనదను గను బొంగునాకనే
కొమ్మ దొరనిమ్ము నందని గూలిచి ధారుణి శాంతి జేసెదన్
(కత్తి దూయును)

రాగ — హా బాలికలార ! రక్షించుడు రక్షించుడు (ప్రసూన వెనుకకు బోవును)

ప్రసూ — అమ్మా ! నీకింతంబున మా ప్రాణములుగూడ పోవు మార్గము సిద్ధమైనది కానా: నిన్నిపుడు రక్షించునది ప్రాణేశ్వరా !

మ. తొలుతన్ గజ కెట్టి మేఘములె తోడ్తో వర్షధారాళిచే
నలరం జేయవె సజ్జనావళికి శ్రీ యం బేర్మిం బైనపై
రలుకంబూనుచు శాంతినందగ దెనా ధా ! తెల్వి లేనట్టియీ
తులువన్ బ్రాదగు తల్లి బ్రోవగదె సంతోషంబుగా మ్రొక్కెదన్.

రాగ — స్వామి ! నీవు మహానుభావుఁడవు సర్వజ్ఞుఁడవు నేవాడు దాని నవివేకిని అజ్ఞానంబునను అహంభావముచేతను మీయెడల మహాపరాధమును జేసియుంటిని పిచ్చుకమీఁద బ్రహ్మాస్త్రంబు బరివోసినట్లు కాటికిగాళ్ళుసాచికొని చావసిద్ధముగనున్న యీమూఢురాల్లము మీసలిమీఁదనా నీవు కత్తిదూయుట ! కావున న్ను రక్షించుము శరణాగతని నివంటివారిని చంపరాదు.

వి-సా — ? నీదురాత్మురాల ! నీకెక్కడిము సలితము నీ వెక్కడగా టికిగాళ్ళుసాచినా(ఁ).

ఉ. ఘాతసహాయమున్నదని పొంగుచు గన్నులగానకుండ నీ
కూతులు వేడుకొనిడినను గూపమునన్ బడద్రోసినావు ఛీ
పాతకురాల ! నీదయిన ప్రాణములన్ హరియింపకున్నచో
భూతలజీవకోటికిని మూడదె ! గొప్పవిపత్తుఘోరకీ.

హరి — నిజముగ నీముండ జేసినదంతయు ఘాతుకకృత్యమే తల్లియనిమర లజాలి వేయుచున్నది కాని తప్పక దీనిని బరిమార్చవలసినదే

అమ్మా అప్పుడు మే మెంత చెప్పినను మామాటలువిశ్వసించినావు
కావుకద! ఇపుడు ప్రాణముమీదకు వచ్చినది యేమిచేసెదవు
మేము బ్రతిమాలిన మాంత్రి మింతను వినునా?

రాగ—బిడ్డా! మరియొక సమిధ వేయకుమా అసలేచావుకుసిద్ధమైనే
నుండ విషముగూడబోసెద వేమే? నీకుపుణ్యముండును ఆమహా
త్మునితో జెప్పి బ్రతికించుకొనుము.

వి- సా—లేదు లేదు ప్రసూనపరిమళ లేకాక బ్రహ్మాదులువచ్చిచెప్పి
నను రాగవల్లిని ముందుజంపి తరువాత దానికూతుల నానూత
ద్రోయించెదను.

ప్రసూ—అక్కటా ముసలిదానియవివేకమువలన మాప్రాణము మీ
దకు గూడవచ్చినదికదా! ప్రాణేశ్వర!

చం. ఇనుమున నగ్నిహోత్రునకు నెంతయుసమ్మెటపెట్ల దుర్దశల్
దనరినరీతినీముసలి దానికతంబునమమ్ముగూడనీ
ఘనతరకోపవహ్నిశిఖ గాల్చెదవే! దయరాదె! నీ వెమా
తనువుల బ్రాణమంచునిర తంబునునమ్మినవారి నెంతువే!

వి-సా—ప్రసూన! ఇకనీచతురతనాచెంతబనికిరాదు ఆదుష్టురాలితనూజ
లుకారామీరు! అందుచేమీరును దోషులే యెట్లయిన భోగ
ము జాతినినమ్మరాదు.

పరి—జీవితేశ్వర! నవమల్లికాలతల నగ్నిపాలు సేయుటధర్మ
ము కాదు.

సీ. ప్రాణమేవిజయసా రథియంచునమ్మిన
నీసతీమణులమ్రిం దింపనగునె!

వి.సా—పరిమళా! యింకేటి ప్రాణంబుమీకేను
ఆనాడెమనలస్నే హంబుబాసె

ప్రసూ—బ్రతుకేల విజయసా రథియాగ్రహించిన
జగమేలమననేల సౌఖ్యమేల

వి-సా—మీతల్లి నను జంపి । మిమ్ములబ్రతికించు
నిట్టిమాటలనింక । గట్టుమబల.
రాగ-గీ—ముదితనంబునమతి చెడి । పోయినన్ను
జిక్కు బెట్టితి నన్నుర । క్షింపుమయ్య
వి-సా—ముదితనం బేలగర్వవి । స్ఫూర్తి చేత
నన్ను బరిమార్పదలచితి । వన్నెలాడి.
ఓయీ భూతరాజ ! ముందీ ముండకండకొవ్వడచిరమ్ము.
భూత—ఓసీ రాదమ్ము నిన్ను ను నీభూతమును గూడ మింగివైచెదను
(పట్టుకొనును.)
రాగ—బాబూరక్షించుము ఏమే పిల్లలార ! ఊరుకొనెదరేమే వేగనా
కడ్డుపడరే యీభూతము నన్ను జంపుచున్నదే !
వి-సా—ఓసీ రాగలత నీభూతమిపుడెందుబోయినదే
రాగ—నాయన ! తండ్రీ నీభూతమువచ్చి నాభూతమును మాయము
చేసినది రక్షించు బాబూ అపరాధిని.

29 పాట.

వి-సా—ఓసీ ! గయ్యాళి నీవు చేసినయపరాధమునకు జాలినశిక్షయే
లేదు నిన్ను కజంపవలసిన నీవప్పుడునన్ను విడచితివా ! నేనునిన్ను
విడచుటకు

రాగ-—బాబూ తండ్రీ ! ముదినెధవరు నాకును నీకును బోలికరారా !
ముసిలితనమువచ్చినకొలది మరాశ అగ్రహము అసూయకాం
క హెచ్చగును సుజ్ఞానమా ! వయసుతో బాటుముదిరిపోయి,
చావు సమీపమునకువచ్చునప్పుడు గుమ్మడిపాదు కుక్కమూతి
పిందెలనుబెట్టినట్లు ఘోరకార్యములను జేయించుచున్నది.
నీవుగొప్పవాడవు మనుచువాడవు బ్రిజ్ఞాననిధివి అందగాడవు
దయాపరుడవు పరాక్రమయుతుడవు నిగ్రహానుగ్రహసమర్థుడ

కావున నన్ను రక్షించి నీయార్తత్రాణపరాయణ బిరుద మును నిలుపుకొనుము తేనియలొలుకు నీమాట కాటికిగా బ్బసాధి. నాకుజావు తప్పదుగాని యీనాయమ్ముపిల్లలకై ప్రేమపో వ్వగుటచే వీరలనిప్పియురాండ్రనువిడచిచావలేకున్నాను. నేను బ్రతుకుటయు వీరలకింతగంజికాచి పోయుటకేసుమా యింత కును వెఱ్ఱిఅల్లుడా! నిర్భాగ్యపు అత్తముసలిముండ తెలివిత క్కువచేత ఏదోకాని పనిచేస్తే చేయుగాక ఘనుడైన అల్లుడు కాడా ఆదేశ్రీవను నడచిన నలుగురునవ్వరా నీకుదగని అపకీ ర్తికాదా! చూచినానా! శ్రీరామునంతవానికి ఆపదియైన తాటకినిజంపినాడన్న యపకీర్తి దిగంతములవఱకును బాలికను జంపు లదెప్పపొంపులవఱకును వచ్చినది అదిమాన్పుకొనగలిగినా డా రాముడు కావున నన్ను రక్షించుము.

వి-సా.—ఓహో రాగలతా నీమాటలనేర్పునకు మాత్రముమెచ్చితినము రాలేసుమీ! నీవిప్పుడేమోహిప్పుచిగిరించినను మాట్లాడితివి. నీ పడుచుతనమున నెంతచమత్కారముగ మాట్లాడితివోకదా!

రాగ.—బాబూ నిన్నుగూర్చి పెద నగీ శరీరమెల్ల వడకు ప్రారంభమైనది కాసరక్షించితినన్న మాటగా వచ్చితివా! అప్పుడు బ్రతికితినిగా యనిసంభ్రమమున నెంతయైన నాగగలను వేయుయేల యీపి ల్లలవయసులో నేను మాట్లాడి నేకొండలు కొండంత సరైనా మాయింటిచుట్టు బ్రదక్షిణము సేయవలశినదే ఆపాటిచమత్కా రము లేకున్న మాబోగముజాతిలో బుట్టనేల దయ అనుగ్రహించితిన నిచల్లనిమాట చెప్పితివా! అప్పుడు నాప్రాణములు బొందె లో జేరును.

వి-సా.—రాగలతా! నీవెన్ని పదముల బాడినను రక్షించుటమాత్రము కల్ల భూతమా! దీనినింగొంపొమ్ము.

రాగ—అయ్యో బాబూ రక్షించుము యింతసేపు నా మాటలు హాయిగ నాలకించితివి కదా! యని దయచే విడతువనుకొంటిని కదా తండ్రీ యీపిల్లలకు ఏప్రియురాండ్రకు మాతృదానంబు సేయుము (మొక్కును.)

వి-సా—నిన్ను జంపుటయు నీ సూతుండ్రకు గారాగారశిక్షయు రెండును తప్పవు.

రాగ—అయ్యో అయ్యో యింక నా బ్రతుకెందుకు బాబు అటులైన నీ మొసలిముండను జంపివేయుము పిల్లలార! బ్రతిమాలరేమే

ప్రసూ—అమ్మా కొంపకు జిచ్చుపెట్టినావు కదా! మేమూర్పలేము.

పరి.చు—జీవితేశ్వర!

సీ. స్వర్గనాకసులపై | బాణుచేసె నవహ్ని
  శరము పిచ్చుకలపై | బరపనగునె

వి-సా—రాక్షసులను మ్రింగు | రాకాసినిట్టి
  సంశయింతునె యగ్ని | శరము విడువ

ప్రసూ—అసమవిక్రమకళా | రసికుడవగు నీకు
  ముసలిముండల జంప | యశముకలదె

వి-సా—నాపరాక్రమమెంత | యేపుగ్రిందైన
  ననుజంపభూరిబు | ననుపలేదె!

రాగ—గీ. సుగుణముల పుట్టినిల్లయు | సోధనుడవు
  క్రియకునను జంపనీకపు | కీర్తి కాదె!

వి-సా—కీర్తియో యపకీర్తియో | యార్చిబెట్టి
  బూనుకొన్నట్టి నిన్ను జం | పుదు నిజంబు

ప్రసూ—స్వామి! ఆడువాండ్రము అవివేకులము అల్పజాతివారము అపరాధులము శరణార్థులము. నీవో యాశ్రితకల్పశాఖివి అనుపమపరాక్రమశాలివి అధికకుల సంజాతుండవు ఆర్తత్రాణపరా

యణుండవు పురుషుడవు విజ్ఞానివి నిగ్రహానుగ్రహ సమర్థుడవు నాతల్లి భీకరమైన కార్యము చేసినమాట సత్యము రక్షింపుమని వేవిధముల వేడుచున్నాము ప్రాణేశ్వర దయ యుంచు మమ్మే లుకొనుము (పదములమీదబడును)

వి-సా—ప్రియురాల లెమ్ము నిన్ను బరిమళను చేకొంటిని రాగవల్లిని రక్షించితిని

ప్రిసూ—కృతార్థురాలను

పరిమ—ధన్యురాలను

రాగ—అమ్మయ్యా ! యిప్పటికి గడాబ్రతికితిని అల్లుడా దీర్ఘాయుష్మంతుండవై చిరకాలము నాపిల్లల నేలుకొనుచు జీవించుముమీకునాకు దోచిన వైభవముతో బెండ్లిచేసిపంపెదరండి (అందరునిష్క్రమించెదరు)

సంగీత గులోబకావళి నాటకము.

పంచమాంకము.

రంగము అరణ్యము

(విజయనాద. విజయకీర్తి విజయసింహ విజయరథులు ప్రవేశము)

వి-నా—తమ్ములారా !

చం. విసువక శ్రద్ధతోడ నట పీస్థలముల్ చరియించినాము పెం
పెసగు బకావళీవనము దేశను కానగరాదు సుంతయున్
బ్రసవము దెత్తు మంచుమన పైగురుడాసను బెట్టికొంచు! దా
దెసలనుజూచు వ్యర్థపుగ తిన్ మనమేగుట సిగ్గుకాదొకో?

వి-కీ—అన్నా అందులకేమి సేయుమనెదవు మనమోపినంతవఱకుదిరిగి చూచితిమికాని యాప్రసూన వనమెచ్చట నున్నదో కానరాదయ్యె నందులకు మనమేమి సేయవలయును.

వి-సి—అన్నలారా! జ్యోతిష్కుఁడు చెప్పుటయే కాని ఆప్రసూనయు నావనమునుండుట కల్లయని నే తలంచెదను

వి-ర—మీరందరన్ని విధముల యోజించుచున్నారు కాని ఆ గులాబీ పూవును దెచ్చిరాచినంత మాత్రమున శాస్త్రనకర్మ ననుసరించి మనతండ్రికి గలిగినయంధత్వము మానునాఅదివట్టికల్ల.

వి-నా—తమ్ములారా ! మీరట్లెన్నటికిని దలంపవలదు ఆదైవజ్ఞుని వాక్యములసత్యములే యైన నాతఁడు చెప్పినప్రకారము మనతమ్ముని జూచుట తోడనేతండ్రి కంధత్వము రానేల కావునమనమే ఆవనమునుగానలేక పోయినాము.

వి-కీ—అన్నా అందులకిప్పుడేమి సేయుమనెదవు?

వి-నా.__ పరిసవరాజమును లేకుండ దక్షిణగారి మొగిమల్లె చూతు రేమాయె?

వి-సిం.___ఎట్లు జూచినను తప్పులేదు కానిమేము తప్పక తెచ్చెదమని నీ పుత్రోత్సవ తనే ప్రగల్భము లాడితివి అదియే మనకిప్పుడు హాని యైనది.

వి.ర.___అన్నలారా! ప్రగల్భములాడక యేమిచేయుమనెదరు మూవల నగావని చెప్పినప్పుడే మన తలలు క్రిందుచును అప్పటికీ ప్రగల్భములాడియో ఆయాపదను తప్పించినాము యికముందు గతిజూడుడు నేనిక పురంబునకు రాను మా అత్తవారింటికి బోయి జీవింతును.

వి-సిం.___ఎంత చెడినను అత్తవారింట జీవించుటకంటె హైన్యము లేదు యోగ్యులై వర్తకవృత్తినై జీవింపనెంచితిము.

(తెర లేచును)

ఉ. ఇప్పటికి తరాయనులకే వెల్లచూదాటి ప్రసూనము లోటులో నొప్పుగులాబిపూవులనెటులు గులో సమాహూతి నాలసింప రా దో ప్పులకు ప్రరాల తడ ఉండక నావెదువెంటరంపు నే చెప్పిన వొప్పునన్ గురుప్రభు చేతనభీష్టములందగ లెడిన్॥

వి-నా.___తమ్ములారా! ఆలకించుడు నెవ్వరో ప్రసూనపూ దోటలోని గులాబీపూవులను సమకూర్చినారని చెప్పుచున్నారు.

వి-కీ.___అది నిశ్చయమే అయినయెడల మనము నఖ్వరము వానిని మోసపుచ్చియో నాలుగువాయించియో యా ప్రసవరాజము ను సంగ్రహించుకొని పోవుదుచితము.

వి-సిం.___అది మంచియూహ

వి-ర.___వాడు మనలనే పీచమడచిన నేమిచేసెదరు?

వి-నా.___తరువాత యెట్లో చేయుదము వానియింటకు రారండు.

(విజయసారథి ప్రసూన పరిమళి అనగ సేన ప్రవేశించెదరు)

వి-సా—తరుణులార మెల్లగనడచి నావెంటరండు

ప్రసూ—చిత్తము

వి-నా—(సమీపించి) అయ్యా నీవెవ్వండవు యెందునిమిత్తమెచ్చటకు బోయి వచ్చుచున్నావు?

వి-సా—అయ్యలార! మీరెవ్వరు?

వి-నా—మేము మాంత్రికులము

వి-సా—నేను ప్రసూనయను బకావలివనమునకేగి యంధత్వమును మాన్పజాలిన గులాబీపూవును దెచ్చుటకుబోయి సఫలీకృత మనోరథుండనై స్వదేశమునకు బోవుచున్నాను.

వి-కీ—ఆహా మహానుభావ! అదిరాచిన వస్తువను పోవునా! ఆశ్చర్యము కదా! ఏం దయయుంచి యొకసారి చూడనిండు.

(తెరలో)

గీ. ఓమహాత్ములార ! ఓపుణ్యాకరులార
దిక్కులేనివాడ ! దీనజనుడ
నాకగుడ్డిమాన్ప ! రే దయాకరులార
మీకుపుణ్యమొదవు ! సాకరయ్య॥

వి-సా—ఓరీ గుడ్డివాడ నివిటురమ్ము నీయంధత్వమునుబోగొట్టెదను.

గుడ్డివాడు—(ప్రవేశించి) అయ్యా యిదిగో వచ్చితి నాగుడ్డిని మాన్పుడు. మీకివే పదివేలదండములు.

వి-సా—(పూవును వాసికనులకు రాయును)

గుడ్డివా—ఆహాహా స్వామీ! నాకీ ప్రపంచకమెంతచక్కగ గనుపించుచున్నదో అయ్యలార! యికనే బ్రతుకగలను నాకు శల విండు.

వి-సా—మంచిది పొమ్ము

వి-నా.—మహాత్మా నీవవతారపురుషుడవు మఱియొక్కసారి యీ పూవు
ను చూడనిమ్ము.

వి-సా.—ఇదే చూడుము (పూవు నిచ్చును)

వి-నా.—ఆహా యెంతచక్కగనున్నదో యెన్ని వర్ణములు కలదియో
ఎంతమహత్మ్యమున్నదో

వి-కీ.—ఏదీ నేనుకూడ జూచెదను (పుచ్చుకొని పారిపోవును)

(తక్కిన ముగ్గురు విజయసారంగుని గొట్టి పారిపోవుదురు)

పరిసూ.—హా ప్రాణేశ్వర! మోసము వాటిల్లినదికదా

వి-సా.—(లేచి) ఆహా ఆపదసంప్రాప్తించినదికదా దైవమా!

ఉ. మాయలమారిశుంఠలని మానసమందు దలంపకుండ నా
యాయువు దారవోసిన మహాత్తరపుష్పము జూడనీయ హా
యీయెడ దస్కరించి చని నెంతయు నిక్కరితాత్ములక్కటా
చేయనిదేమి నాకికను జీవము[illegible] బసియేల చేడెరో॥

30 పాట.

పరిసూ.—ప్రాణేశ్వర! ఊరడిల్లుము కాలగతి యిట్లుండ మనమేమి సే
యగలము యింతకును మిమ్ముల ప్రాణములతో విడచినందు
లకు సంతోషింపవలెను.

పరి.—నాథా మీ దయాగసమే మిమ్మింత చేసినది

అనం.—అక్కలార! మనమందరమీగతి మనోవ్యథచే బరితపింపనల
సిన గతి కాచుకొనియుండ మఱియొకలాగేల జరుగును.

వి-సా.— ఉ. చేడియలార! యూపరిసశేఖరమేహరి యించి పోవనీ
పాపశరీరమేలయిక వైభవమేల గృహంబులేల మీ
పొందులసౌఖ్యమేల పిత గుప్పిడితనంబున నన్నుచెట్లా! ప
ట్లాడిన కీలుబొమ్మగతి నుర్వినిగూలితి నింక దైవమా॥


(చేతులను నేలమీద చరుచును)

భూతము—(ప్రవేశించి) ఆహా మహాప్రభో యిదిగో వచ్చినాను నావలన గావలసిన కార్యమేమో చెప్పుడు.

వి సా—(ఆశ్చర్యముతో) ఓహోహో నామందమతి నాకిదివఱకే యుంగరప్రభావము జ్ఞాపకముండియున్న నాతస్కరులా ప్రసూనమును హరించి యుండరుకద. అన్నలిద్దఱు తప్పక అనగ నే సేనఖైదులోనుండి నేను విడిపించిన నాసోదరులు కావలయును లేక యితరులకీప్రసూనము లభించునా? మంచిది నాజనకునియంధత్వము వారికృతముగ జరుగవలసిన విధానమున్నదియెట్లయినను నాతండ్రికాబాధ తొలగుటయే నా యభిప్రాయము కావున నా ప్రసూనము నావలన సంపాదింపబడినట్లు నేను నిరూపించుకొనలేకపోలేను ఓయీ భూతరాజ నన్ను నానందపురంబోయి యమరావతీపుర బాహ్యసీమనొక కోటగట్టి యుంచుము.

భూత—మహాప్రసాదము.

(అందరు నిష్క్రమింతురు)



సంగీత గులేబకావలి నాటకము.

ప్రస్తావన.

1వ రంగము అమరావతీపుర సభాభవనము.

(వీరకేసరి మహారాజు సవిశారదుండు విజయనాయకుడు విజయకీర్తి విజయసింహుడు విజయబంధుడు ప్రవేశించెదరు)

వీరకే—కుమారులార! మీరు నాపాలిటి భగవంతులు కాని కేవలకుమారులు కారోయి యేమనగా

మ. పలుకష్టంబులకోర్చి భీకరవనప్రాంతంబులో నాబకా
వలి పూదోట గులాబిపుష్పమును దీర్ఘప్రయత్నశక్తిని తెచ్చి క
న్నులకున్ రాచి జగంబు జూడగల ధన్యున్ జేసినారయ్య కే
వలమున్ బుత్రులె! నన్నుగాచినగల దక్షశ్రేణియం చెంచెదన్!

బిడ్డలార మీరీ కార్యముచేత బిఖ్యాతమును బొందినగాని కీర్తిగొనినారు నాకు మిక్కిలి యానందమైనది కాని యచ్చోట నేమి విశేషములున్నవో చెప్పి నాకు మోదమును గూర్పుడు పుత్రులార!

వి-నా—తండ్రి అక్కడి విశేషంబులు చెప్పుట కొక్కటియా రెండా అనేకములు మధ్యమధ్య రాక్షసులు పెనుభూతములు మమ్మెదుర్కొనుచుండ వాటిని సంహరించి యింద్రోద్యానమును బోలిన యా బకావళి పూదోటవెతకి యందు నానావర్ణవిభాసమానమైన పుష్పముల నేకము లుండనీయొక్క ప్రసవము నేకోసి తెచ్చితిమి.

వీర—కుర్రలా ! మీరాబకావళిని జూచినారా !
వి.కీ—అది తప్పదారిగ నెందో మైమఱచి నిద్రించినది దానిసన్నిధికి
బోయిన నంతకాయముకలుగునని భీతిచే పరాన వచ్చితిమి.
వీర కే—వత్సలార ! చక్కనియూహ చేసినారోయి మీ నిష్కామత
కు నేను సంతసించితిని.
ధీవి—మహారాజ ! వీరి ప్రభావమింత వర్ణనాతీతముగ నుండునని నే
ననుకొనలేదు కాని వీరి పితృభక్తి వీరికి సాయపడినది.
ప్రతిహారి—(ప్రవేశించి) అయ్యా ద్వారమువద్ద నెవ్వడో మీయాజ్ఞకొ
ఱకై వేచియున్నాడు.
వీర—వేగ బ్రవేశపెట్టుము.
ప్రతి.—చిత్తము (నిష్క్రమించును,
(సునందుడు ప్రవేశించును)
సునంద—మహారాజ ! నేను భానుమతీపురాధీశ్వరుని ప్రధానామా
త్యుడను నిన్నును సపుత్రమిత్రామాత్య యుతముగ విందున
కు రమ్మని పిలువుమని నన్ను బంపించుటచే వచ్చితిని కావున
మీరు దయచేయవలయును
వీర కే—ఏమీ ! భానుమతీపు రెక్కడిదోయి మేమెన్నడును వినియై
న నుండలేదే !
సునంద—మహ రాజ ! మీపురమునకొక క్రోశమాత్రదూరమున
గొప్పకోట నిర్మించుకొనియున్నవారు మిమ్ములను దోడ్కొని
పోవుటకు ద్వారముచెంత రథములు వేచియున్నవి.
ధీవి—ఓహో ! ఆశ్చర్యముగ నున్నదే మహారాజా మనమాకొత్తరా
జును తప్పక వీక్షింపవలసినదే అతిడెవ్వడో మహాపురుషుడని
తోచుచున్నది.
వీర కే—మంత్రి మనమిట్టి సంతోషసమయమునను పుత్రులవలనగలి
గిన కన్నులకల్మి ఫలించునట్లు పురమేదో చూతము రమ్ము.

ఛవి — చిత్తము (అందరు నిష్క్రమింతురు)

'వ రంగము భానుమతీపుర దుర్గభవనము

(విజయసారథి కనకలత ప్రవేశించెదరు)

కనక — వత్సా ! విజయసారథీ! నే నిప్పటికిగదా కృతార్థురాలనైతి నిను జూచినందువలన నీతండ్రి కంధత్వము ప్రాప్తించ నీవేగి యెన్నో కష్టములంది గులాబీప్రసూనమును దెచ్చితివి కాని నీ తండ్రిగారి కామసంతోషము నీవలనే కలిగిన సంతసింతునోయి

వి-సా — అమ్మా ! అంతకు బదిరెట్లు సంతోషమిప్పుడందగలవు

సునందుడు — (ప్రవేశించి) మహా రాజపుత్రా మీయాజ్ఞచేత వీర కేసరి మహారాజును సపుత్రామాత్యకముగ దోడి తెచ్చితిని.

వి-సా — అట్లైన వారిని బ్రవేశపెట్టుము అమ్మా నీవు లోనికిబోయి నావార్త వచ్చినపిమ్మట గోడండ్రతో రమ్ము.

కనక — నాయనా ! అటులే చేసెదను (నిష్క్రమించును)

(వీర కేసరి మహీపాలుడు పుత్రులతో ధవళాంగ మునితో బ్రవేశించును)

విసా — (లేచి చేతులుజోడించి)

ఉ. వందనమో నృపాలకుల ! వారిధిచంద్ర సుమస్తరాణ్మణీ
బృందకిరీటరత్నరుచి ! బెంపెసలారెడు పాదపీఠ ! నీ
నందనులట్లు నన్ను గరు ! ణన్గనుమయ్య సమస్తసజ్జనా
నందకరంబుగాదె ! సుజ ! నస్తుత నీచరితంబు భూవరా॥

వీర — ఓహో ! వత్సా ! నీవెవ్వండవో కాని సవినయ సౌశీల్యాది గుణంబులు సంస్తవనీయంబులుకదా !

ధీవి — (తనలో) ఈతడు మాకనకలతా దేవిపుత్రుడు విజయసారథి వలె గనుపట్టుచున్నాడే !

వి -నా — (తమ్ములతో) తమ్ములార ! ఈతడు మనల ననంగసేనయను

వేశ్య చెరలోనుండి విముక్తి జేసిన దని శోచుచున్నది సుమీ.

వి-కీ— అన్నా, అంతేకాక మనమిద్దరమే చావగొట్టి గులాబీ పుష్పమును దెచ్చినాము మనగుట్టు తప్పక బయలుబెట్టును.

వి-సి—మీలో నీవారు తత్తరపడకుడు వీడే ఆపుష్పమును దీసికొనివచ్చినట్టు నిదర్శనమేమి చూపగలడు.

వి-ర—నిజముగ నతడే మైన మనకార్యములను వెలిబుచ్చక మానడు.

వీరకే—అయ్యా! అభినవరాకుమార! నిజముగ నీతపశ్శక్తిచేత నిర్మింపబడిన దివ్యభవనంబును జూచుటకే కాబోలును నేడు నాయంధత్వమును బోగొట్టికొని యానందించుచున్నాను.

వి-సా—అయ్యా మీయంధత్వ మెవ్వనివలన దొలగినదో చెప్పెదరా!

వీర—నాకుమారులైన విజయనాదాదులు బకావలియను ప్రసూనవనములోని గులాబీపూవును దెచ్చియీనాడే నాకుదృష్టివైభవము నొసంగినారు.

వి సా—ఓహో ఆలాగునా ఆబకావలి వనమోగాండెనో అబకావలి యెట్టిదో వీరెఱుగుదురా.

వీ-ర—పిచ్చివాడా యెఱుంగకున్న బుష్పము నెట్లు తేగలిగిరి

వి-సా— అట్లయిన బకావలినిటకు రప్పించెదను దాని నిజమిపుడే తెలియగలదు.

ప్రసూ—(ప్రవేశించి) మహీరమణా! పూజ్యుడా! ప్రసూనయనుబకావలి మీకిదే నమస్కరించుచున్నది (నమస్కరించును)

వీరకే—సాధ్వీ చిరంజీవి వగుదువుగాక! నీవేనా బకావలివి!

ప్రసూ—ఆర్యా నేనే. ఆగులాబీపుష్పము నీమహాత్ముడు తెచ్చినాడు కాని మీయీ కుమారులు తేలేదు.

వీర—ఓహో మంత్రీ! ఇది కడువిచిత్రముగనున్నదే!

దీవి — మహారాజా! ఆప్రసూనవలననే సంపూర్ణముగ దచ్చరిత్రమును వింటిమి త్వరపడనేల! ప్రసూన! అటువంటి నాపుష్పము వీరి కెట్లు లభించినది?

ప్రసూ — మధ్యమార్గంబున నొక మహాత్ముని గొట్టి తస్కరించుకొని వచ్చినారు.

వీరకే — నాయనా విజయనాదా! ఇదేమోయి యిట్టి కార్యమును జేసితిరా.

వి-నా — తండ్రీ! వారట్లలాడుచున్నారు మేమే తెచ్చితిమి యీకాంతకూడ ప్రసూనకాంతట్లు చెప్పుచున్నది.

వి-సా — మహారాజ మన కేక మాట మీకు మాయలు పుష్పమును దెచ్చెదము మీకుజెప్పి మధ్యమార్గంబునకోర పురంబున

గీ. వేశ్యయింటఁ జూదమాడియు విభవమెల్ల
గోలుపడి బందిఖానలోఁ గుళ్ళుచున్న
వీరి నల్వుర నేనట విడచిపుచ్చి
నాను ననదగు వీపుల నా నామము॥

వీరి వీపులమీద నా మొహరు గలదో లేదో పరీక్షింపుడు.

వీర — పుత్రులార! ఏదీ మీవీపుల జూడనిండు (తేచిచూచి) ఔరా ఏ తపముచేసితిరో యీతడు విడిపించకున్న మీగతి యేమగునో కదా! అయ్యో యీనాడు వినాయసి యున్నదే! నీపేరు విజయసారథియా!

వి-సా — ఔ నానుము విజయసారథి యని యందురు వీరినో తెంచి బందెలోనుంచిన యనంగసేనకూడ యిప్పుడు రాగలదు.

అనంగసేన — (ప్రవేశించి) పూజ్యులకు నా నమస్కారము (రాజునకు నమస్కరించి)

ఓవిజయనాదాది పుత్రులార! మిమ్ముల నేను ద్యూతమునన్

డించి చెఱలో బెట్టె నీవిజయ సారథి నన్ను గెల్చి మిమ్ముల విడిపించ లేదా? ఆవిసాయను గుఱుతియది కాదా!

వి-నా. ఔనుమమ్మింత కంటె లాఘువ పఱచకుము.

పరిమళ—(ప్రవేశించి) పూజ్యులకు నావందనంబులు మహారాజ! నేను ప్రసూన చెల్లెలను పరిమళయనుదాననుయీ విజయసారథిమావనంబు నందల గులాబీపూవులు దెచ్చి మిమ్మిరుపురస్కరించి మధ్యను అనంగసేనను కోడ్కొనిపచ్చుచుండ నిపురుషునిఁ గొట్టియా ప్రసూనమును యీనవ్వారు నుతిస్కరించి తెచ్చినారు.

వీర—వనితామణులారా మీసాక్ష్యములిక చాలును మంత్రీ! నేనీవిజయసారథి మాటలాడుటకు నాల్కతడబడుచున్నది గావున

చం. సరగ వచింపు మీవిజయ సారథి యెవ్వడొ! వీనిగాంచగా
గలగెమనంబు నాసుతుని గాంచిన కైవడినాదు సత్కళల్
వఱగను వీని మోమునను భావము వగతులన్ జలించె! నీ
సరసున గులాబిసుము సంగ్రహ కారణమేమొ వేగమే.

ధని—మహారాజ! మీహృదయ మట్లులుండుటకు గారణము లేక పోలేదు. ఓయీ! విజయసారథి నీవాగులాబీ పుష్ప సంగ్రహణమునకు గారణమేమి,

వి-సా—ఆర్యులార! చెప్పెద నాలకింపుడు

చం. ననుగనులార గాంచినతండ్రి రణంబున నా జనకుండు గృద్ధి య
య్యెననుచు నాదుతల్లి వచింపగ నా సడికోర్వ లేక భీ
షణగహనంబులం గడచి చయ్యన నాసుమమున్ గ్రహించి యీ
వనితల గూడి వచ్చుచును భంగము జెందినవాడ వీరిచే.

వీరకే—అమాత్యశేఖర! ఇదేమి ఆశ్చర్యమోయి కానిమ్ము విజయసారథి మీతల్లినిటకు రప్పింపగలవా!

వి-సా—అభ్యంతరమేమి!

కనకలత—(ప్రవేశించి) ప్రాణేశ్వర ! నమస్కారము

వీరకే—ఓహో జీవితేశ్వరి! (కౌగలించుకొని)

ఉ. అన్నులమిన్న! నీదుహృదయంబున గోపము పూనగాదగున్
నిన్నను నీకుమానునివ నీస్థలులందునడించి తెంచునన్
మన్ననసేయుమానుగణ మందిరి! యెన్ని దినాలనుండియో
కన్నులు కాలిపోవ మిము గాంచగ నేటికి గంటిధన్యతన్.

కనక—జీవితేశ్వర దైవ నిర్ణయ మట్టులుండె నెవ్వారేమి సేయగలరు

వీర—బిడ్డా! విజయసారధి ! నిజముగ నివెనాపుత్రుడవని యెఱుగనునోయి

ఉ. చిన్నికుమార! నిక్కసన జేటులభించునటంచు వంతచే
నిన్నును నీకుతల్లిని వ నీస్థలిపాలొనరించినాడ నా
పున్నెముచేత గంటి నిను బూవును దెచ్చి సముద్ధరించినా
వన్న! కుమారచంద్రుడవ హా! నినుసన్నుతి నేయశక్యమే

వి-సా—జనకా! నాజన్మనక్షత్ర వైభవంబట్టిది కనుక మీరట్లు చేసినారు అందుదప్పేమి యున్నది

ప్రసూ—మహారాజ! నేను ప్రసూనను కానని మీకు సందేహముండి యుండ వచ్చును మీకిపుడు దేవేంద్రునిచే విశదీకరింప జేసెదను

ఇంద్రుడు—(ప్రవేశించి) వీరకేసరిమహారాజ! భవతాంశ్రియోస్తు విజయోస్తు

వీర—మహేంద్ర! మాయభివాదనముల నంగీకరించి యీరత్నపీఠమునలంకరింపుడు

అందరు—నమస్కరింతురు

ఇంద్ర—ఓవత్సలార! మీకందరకు భద్రంబులు కలుగుగాక! వీరకే

గీ. ఈప్రసూన బకావలి యేనిజమ్ము
విజయసారధి యేగులా బీసుసమ్ము

దెచ్చి పరిభవమందిన । సచ్చరితుకు
సందియము లేదు వీరల । సాకుమింక.

వీరకే__మహాప్రసాదము దేవ! దేవ వేశ్యలంతలుపట్టమహిషులుగ
బరిగణింపబడుదురాయని సంశయమందుచున్నాను.

ఇంద్రు__రాజకంఠీరవ! నీకు సందియమక్కరలేదు యేమందువా!

సీ. ఈబరావలియేమ । దీయసభాసలి
  గానాట్యలతయౌ । రంభసుమ్ము
ఈపరిమళయే । హీనగానముచేత
  బ్రమదంబొసగు నా । ఘృతాచియె సుమ్ము
ఒంగా హుబొమ్మయా । నంగసేనయె నోహా
  పికలుల జేయు మే । నకయె సుమ్ము
విజయసారథయెమా । విబుధసన్నుతుడైన
  విక్రమభూపాల । చక్రవర్తి.

గీ. కాసివేశ్యలటంచు । హీనముగను
 జూడవలదయ్య యీసు । సుందరుల
 శాపవశమున నిక్కి । సతులరీతి
 నుండవిధిగ్రహించెనో । యుర్వినాథ.

వీర__ఓహో పురందరసార్వభౌమ! ఆలాగునా అనుగ్రహించి వీరల
శాపక్రమముగూడ నెఱిగింపుడు.

ఇంద్రు__రాజా! తొల్లి విక్రమార్కుడు మా దేవలోకముకు వచ్చిన
ప్పుడు రంభా మేనక యూర్వసులు నాట్యముసేయుచు నారినా
ట్యకళ నవి తానందమది తత్కాలమున మృదంగమును వాయిం
చిన విక్రమార్కునిపై భ్రాంతిలిగి నాట్యవిశేషంబున నప్ర
మత్తలై సంచరించు చున్న సమయమున జూచినప్పుడు నేనరిగి
భూలోకమున బుట్టుడని శపించితిని అప్పుడీయచ్చరలు భయమం
ది శాపవిమోచనక్రమము నెఱింగింపుడన నెవ్వడు వచ్చినీయం
గుళీయకమును హరియించునో వాడే మీకు విక్రమార్కాంశ
చేతబుట్టిన భర్తయగునని యు నెవ్వడు జూదమున ననంగసేన

నోడించునో అతడేభర్తయనియు వారియనంతరమునదిరిగి దేవ
లోకమునకు వత్తురనియు నానతిచ్చితిని.

వీ-ర—ఓహో! సురాధ్యక్షా! అలాగునా! యింద్రసూన తపము
తోనిమిత్తములేకుండ నీమీదివ్యసందర్శనఫలము నాకుగలుగ
జేసినది మీకరుణచే వీరినెల్ల నేలికొందును.

ఇంద్రు—విజయసారధి! నీవీకాంతలతో సుఖంబునుండుము రాజ్యాధి
కారముగూడ నీయధీనమే కాగలదు నీయాజ్ఞలకాశితులే చా
లును మఱియునీకేమికావలయును.

వి-సా—మహానుభావ శచీకళత్ర!

ఉ. ఆకులగాలిమెక్కుచును హార్మ్యశిలాదపమాతరించినన్
జేకురనట్టిదివ్యకుల శేఖరుమిమ్ములజూడగంటినో
నాకరమామనోహర! యనంతఫలంబులుగాచినాడనా
వ్యాకులమెల్లదీఱెప్రసవంబున దండ్రికిగుర్తిమాన్పితిన్.

అయినను యిట్లగుగాక.

గీ. మహినిదార్జన్య మెంతయు మాయుగాక
క్షితిసమస్తఫలాఢ్యయై చెలగుగాక
సద్గుణంబులమాణిక్యశర్మ కృతులు
తరణిశశితారకమ్ముగా దనరుగాక.

ఇంద్రు—తథాఽస్తు.

(అందరునిష్క్రమింతురు.)

ఇది శ్రీకాశ్యపస గోత్రపవిత్ర చరిత్రధామ వంశపయోనిధిపూర్ణ
సుధాకర నారసింహార్యతనూభవ వెంకట సుబ్బరాయగురుకరు
ణాలబ్ధసాహిత్యవిభవజన విధేయ సంపూర్ణరామాయ
ణాద్యనేక నాటకరచనాధౌరేయ శ్రీమాణిక్య
శర్మప్రణీతంబైన సంగీత గులోబకావళి
యనునాటకము షష్ఠాంకములు
సంపూర్ణము.

ఈ నాటకమునందలి కీర్తనలు.

(1) అనుబంధము—వీరకేసరి, కన్నడరాగము త్రిశ్రగతి

1 అకటా ! యీజగ । మంధకారమై యెన్ను । నిక నేనెటులా । సైరించె
దనో । సకలేంద్రియముల । చక్షుర్లేమూలము । వికలమైపోవనే।
విధిభరియించెద॥

2 ఎందులకీబ్రతుకు । యెందులకీజన్మ । యెందులకీరాజ్య । మెందుల
కీసిరి॥ అకటా॥

(2) అనుబంధము మంత్రి శ్రీరాగము చాపు

1 శాంతిలుము వీరకే । సరిమహీరమణా । శాంతిలుము
సంచితఫలములు । శమము మనలనేలునే॥ శాంతి॥

2 తలక్రిందుగాను పె॥ స్నానమాచరించినను । తొలగునే పూర్వక ।
ర్మములుకట్టెరు ... యె॥ ఇలరక్షగలిగిన మ । హీపతియెచ్చుకా।
నలనతులేనట్టి । యబలుంను వగల్లు॥ శాంతిలు॥

3 ఏగడియకే పుట్టు । డెట్టి సుఖదుఃఖములు । బాగునోగులచేత । పరి
పవిల్లునుదాని] జాగులేంగడివాడు సర్వేశుడేసుమ్మ । జోగియేమె
యుగును వ । సుధరాస్థలిమీద॥ శాంతిలుము॥

(3) అనుబంధము వి-నా పీల్వారాగము ఏకతాళము

1 అలుగకుమయ్యా ని । యంధత్వము బాపగలము॥ అలుగ॥
అడవుల గొండలు గుహలను । అరసియరసి జట్టముపాల్।
పడిమైనను నాగులాబి । ప్రసనంబును దెత్తుమయ్య॥ అలుగ॥

2 నీకు కుమారులమైయును । మీకనులగునర్పలేమొ।
శోకిముసికమానుడా ప్రి । సూనమ్మును దేవగలము॥ అలుగకు॥

3 ఈమాత్రపుగార్యము కె । యింత కోపగింపనే।
స్వామికార్యముదీర్పగ । జాలరె మీయాత్మసుతులు॥ అలు॥

4 పాతాళము బెకలించియు । స్వర్గమునుచు జొచ్చియైన।
బ్రీతిసేయజాలుగులా । బీపుష్పము దేవగలము॥ అలు॥

(4) అనుబంధము వి-సా పీల్వా, ఏకతాళము

1 ఆహా! విధినేతా । అవిలంఘ్యము । అనవేద్యము । అనవేక్ష్యము॥
ఆహా విధి॥
అపురాకృతకర్మ । అజునైన బాధించు । నేపగిదినిదప్పు । నెంతయు
నాకిట॥ ఆహా విధి॥

2 అజుడు కుమ్మరి కూట । హరుడు ముష్టిత్తుట । హరిజన్మలెత్తుట ।
ఆకర్మచేతగాదే॥ ఆహావి॥

(5) అనుబంధము కనకలత॥ కాంభోజి ఆది, వినుత సుగుణశీలవరస

1 దాటరాదు కదరా ! సి । తల్లిమాటవినరా॥ దాట॥
పతినినునను నియడుపుల । పాలుచేసియున్న । దు
ర్గతిజలనిధి ముగ్గననిను । గాంచిమనెడు దాన ! సుగుణా భర
ణా । తెగదువనులకేగగా॥ దాటరా॥

2 వి-సా-మనసి వినగదమ్మా నా ।మాటజేర్పుమమ్మా॥ మనవి॥
అగలీసనుగినగినంధు । డైన తండ్రివంత నే నేగతినో తీర్పకు
న్న హితవె ! నాకు జనని । మనసి । చనని । క్షణములోన న
చ్చెదనే॥ మనవి॥

3 కనక--నిను నేవిడనాడనట్రి । నిముసముయుగమూరా। మనగజాలనిన్ను
విడిచి । మానుముసుకుమారా । వినరా । మనరా । విజయ
సారథి కుమార॥ దాటరాద॥

వి-సా-భయము లేదుతల్లి నాదు । ప్రార్థనవినరాదా । నయముచేయ
గనులనాకు । న్యాయమగునుగాదా ! వలదా । వరదా । నం
బు నియుమమ్మ పోదు॥ మనవి॥

(6) అనుబంధము-వి-సా-కళ్యాణి, రూపకము

1 ఔరా ! యీపురమెంతో । అందమైనది । చూడజూడ॥ ఔరా॥
గగనముంటుసౌధరాజి । కాలిచున్నదీ॥ అబ్బురముగ॥ ఔరా॥

2 పచ్చాకులపందిరులను । పచ్చని తోరణములచే ।
పచ్చవిల్తుడాడునట్టి । రచ్చపట్టున లెనెంచుము॥ నారా॥
3 ఇందీవర నేత్రులమై । చందనముల సౌరభములు । గ్రిందుకొనియెనీ
పురంబు ।కందర్పుని కటపట్టు॥ ఔరా॥

(7) అనుబంధము వి-సా బేహాగు-అట

అహా యీ మోహ । నాంగి యెంత । అందకత్తెయోకదా ?।
మహాపురంధ్రి కేల యిట్టి మహిమకల్గ నేర్చునే।
సా-కీ-ఆహా । ఈమెయూర్వశిదేవ భామినియై యుండవచ్చు।
లేకయున్న నిలావణ్యసుందరంబొప్పునే ।
మహాతపంబుసేయునెవడో । మహినిదీనిజేకొనుగా॥ ఆహా॥

(8) అనుబంధము-అనంగసేన-అఠాణా ఆది

1 ఎవడో యీపురుషు । డెంతసుందరాంగుడో॥ ఎవడో॥
కంతుడో । శ్రీరమాకాంతుడో । లేక జాయంతుడో । గంధ
ర్వకాంతుడేమో కాని॥ ఎవడో॥
2 అల్లదేమోహము జా । బిల్లి పూవులనొసగి । పల్లవములబట్టి । యుల్లస
మాడుమోహి॥ ఎవడో॥
3 ఈ దిరాయింతని। ముద్దులాడని చెలి। మొద్దనరాదవేయి।సుద్దులికేలా
కో॥ ఎవడో॥

(9) అనుబంధము-అనంగసేన పల్లవి, శంకరాభరణ, త్రిపుట

1 వింతమాట । వినారే । సరసూలార॥ వింత॥
మీనకేతువిశిఖంబుల నా । మేను డెంకోగులియగసాగెను।
పూనె ముత్తియంబులు జంగుద్రిడు । భూమి యూకసంబులు నా
నాడెడుమీరు॥ వినరే॥
2 శంఖము వ పురమటుగూసెను । చక్రివాకయుగమల్లాడెను
అర్ధచంద్రు కమ్మెదలలమెను । అమ్రిలాడ బిసములు వలగొ
నమీరు॥ వినరే॥

(10) అనుబంధము-వి-సారథి అనంగసేనల డైలాగు రాగమాలిక । ఏ
గూచున్నాడే అనువరస-రూపకము

అనం- కాంతా పోకగునే । బకావలీ ఘోరాటవుల॥ కాంతా॥
భూతదైత్యతతికి వాస । భూమి దుర్మ్ముఖారులౌగద॥ కాంతా॥
నిను నేను బాసినట్టి । నిముస మొక్క యుగమౌగద । యెందరేగి
మరలివచ్చిరే దయాలవాలమౌనుము॥ కాంతాపోవ॥

వి-సా-2 కళ్యాణీ పోకతీరగు । కలత జెందభయమేమే॥
అ । మూల్యమైన పరిసవరాజన। ముదేవతె జనకునకై॥కళ్యా

అనం-3 శ్రీరాగరసాబ్ధిమున్ని । చేరిరే యెనరైనదానికి । ఆ రామానుజ
లోలుడ । వై కార్యము జెరుపవో కో॥ కాంతా॥

వి-సా-4 కలికిరో కన్నడసేతువె । కార్యదీక్షవిషయమునే । చెలగి గు
లాబీపుష్పము । చెచ్చెరగోసి వచ్చువాడ॥ కళ్యాణి॥

అనం-5 ఓ భూపాలకుమార ! । ఓ సుకుమారశరీర ! । పారిభవదీక్షను
నాసుమ । రాజన్మును గాని తెమ్మా॥

(11) అనుబంధము-వి సా భైరవి, ఆది

ఎంతో । భీకారమైయున్నది । యీ కాంతారమార్గంబహా॥
ఎంతో॥

బెబ్బులు లోకవంక । బొబ్బలు పెట్టగ । తబ్బిబ్బుగాగుండె
తల్లడమందె॥ ఎంతో॥

2 క్రూరజంతువుల । యారూపులనిగి । ఘోరమోర్గూచు
గం । శ్రీరామయ్యో॥ ఎంతో॥

(12) అనుబంధము-వి-సా । బేహాగు-రూపకము

ఎంతశోభ । యెంతఅందము । యీ యుపవన॥ మెంత॥
ఎంతచూచిన తనివితీరదు । కంతునకు నివాససీమ॥ ఎంత॥

2 అల్లవె! విరియగబూచిన । మల్లెలు మరివిరజాజులు ।
కొల్లలుగా బరిమళముల । గుప్పుచు నొప్పుచునుండెను॥ ఎంత॥

3 అలరులమకరందమ్ములు । నానగించి బంభరములు । నలలితగా
నముబాడెను । శ్రీవణములకు హాయిగాను॥ ఎంత॥

4 పరిమళసుగంధమ్ములగొని । మసలుచుమలయానిలుడు ।
ల్లసమాడుచు దీవచెలుల । వెసనాట్యంబుల దేర్చెను॥ ఎంత॥

(13) అనుబంధము-వి-సా సింధుకమాచి రూపకము

అద్దిరా! యీనాగులాలి! యాదమెంతో చోద్యమో॥ అద్దిరా॥
ముద్దుబెట్టుకొనెద నెంత । మోహనాకారమో॥ అద్దిరా॥

2 ఆప్రియా కాంత యధగ । మట్లురుచుల మెప్పనే ।
క్షిప్యముగా దృష్టివిభవ । సిద్ధియొసగకుందునె॥ అద్ది॥

(14) అనుబంధము-వి-సా సురట, ఆది

1 ఆహా । యీ తేజంబు । ఆప్యసూ వల్లి । వదనామండలమే
మొకో॥

అద్దిరా । కెళలనుద్దరా । యమృతపుసుద్దరా ! ముద్దాల
మూటరా । వద్దా రివ్వారు । వచ్చాజేర నెవరు ॥ ఆహా॥

2 మించురా । కాంతుల । మించురా । తళుక్కులసంచురా । కో
ర్కెలవించురా । ఇంచూవిల్కానికి । సంచితభాగ్యము॥ ఆ
హాయీ॥

(15) అనుబంధము-వి-సా కాంభోజి-ఏక

ఆహాయీ । వసితలా । వన్యజలా । జాకర బనందగుఁ॥ఆహా॥
అరవిందమునవ్వమొగము । కరములు పొందమ్మి తూండ్లు।
కక్రివాకములుకుచములు । శైవాలముకచభరమ్ము॥ ఆహా॥

2 కనుగవమీనములబోలు । కటితోర్కిక్కు డుపైడిరాయి।
చనుపునని కాంతసరసి । స్నానమాడవలదెనరులు॥ ఆహాయీ॥

(16) అనుబంధము-ప్రిసూన-దర్బారు-రూపకము.

ఇదియేమిమాయయో । కలయో । ఎవఁడో నరుజేరి కలచిపో
యెను॥ ఇదివి॥

వానిసు దరము నుతింప । వశమేబ్రహ్మాదులకును ॥ ఇది॥

2 నవమన్మథునాకారము । భువనత్రయమోహనుడే ।
అవిరళముగ నాచెక్కిలి । అట్టెచుంబనము చేసెను॥ ఇది॥

3 పూదీవలబోలినతన । భుజములనను గదియించెను॥
లీలముద్దులాడియంత । కేళిదేలకుండ జనెను॥ ఇది॥

4 కడుముదంబుచేత నేను । కనులదెఱచి చూడగాను।
వడినెందేగెనో నాకీ । యొడ గన్పడదేమి సేతు॥ ఇది॥

(17) అనుబంధము-ప్రసూన-నాదనామక్రియ-త్రిపుట

ఎటులా । సైతూ నీవిరాళి । అయ్యయ్యో॥ ఎటు॥
కటకటానా । కలనూత్రోచి । కన్నూలాకూ । కరవైతీవా॥
అయ్యయ్యో॥

2 ముద్దూలాడ । ముద్దూబెట్టి । తద్దాయూనెటు । తరలీపోతివి॥అ

3 మారూడెంతో । కూర్రూడైనా ! సారామెల్లా । సంగ్రహించె॥ అయ్యయ్యో॥

(18) అనుబంధము-ప్రసూ-కాంభోజి-అట

1 ఎందూలకేగీతో । సుందారాకారానా । పొందూగూడక పోతివా॥
అందగాడనటంచు గర్వము । జెందినాయందంబునీసరి । జెందదని నిస్పృహానుయొకము । ద్వందిసంతసమందిపోయితె॥ఎందూ

2 యిచ్చలేకున్నచో । వచ్చినాత్రోవానే । గ్రిచ్చరపోకనా । గండస్థలముమోవి । యచ్చుగుద్దిపోవ । నగునేనన్నీయొడ । పచ్చవిల్తునిబారి । పడద్రోసిపోదువె॥ సచ్చరితుడవు నీకుదెలియదె । మచ్చకంటుల నేపరాదని । మృచ్ఛదనమున ముద్దుగొనిచన । వచ్చిపాడవటంచు నెంచెద॥ ఎందూ॥

(19) అనుబంధము—ప్రసూన, హిందుస్తానీతోడి, ఆది
ఏమని చెప్పుదునే। నాపరితాప॥ మేమని॥
కోమలినిద్రపోవ। కోడెకాడెవడోవచ్చి। నాముద్దుచెక్కిలి
పేరిమముద్దిడిపోయె॥ ఏమ॥
2 వానిమోహనాకార। వైభవమేమందు। సూనశరునినిమిం
చి। శోభిల్లుచున్నవాడే॥ ఏమని॥
3 వేలియుంగరముగులా। బీసుమమునునాదు। జాలిమనస్సును।
సంగ్రహించిపోయెనే॥ ఏమ॥

(20) అనుబంధము-డైలాగు—సింధుకమూచి-ఆది
ప్రసూ—కాంచితేవానిమోహనా। కారము। చంచలాక్షిరో చిత్ర
పటరూపము॥ కాం॥
పరి—ఔనె వీనిబోలగలడెయా కాముడుం ధాత్రి। ఘనసుందరీమనో
భిరాముడు॥ ఔనె॥
వల్లి—ఏమిచోద్యమమ్మ వీనిరూపము। ఆకామసుందరంబు ఖండించు
కాయము॥ ఏమి॥
ప్రసూ—కాంచికాంత నూరుబారికాగ్రదే। వీనిమించికౌగలించ
కున్న జన్మమే॥ కాంచి॥
పరి—చిత్రపటపురూపె యింతయొప్పగా। వీ జీవకళల శక్యమౌనె
చెప్పగా॥ ఔనె॥
వల్లి.—సారసాక్షులార యేమిసేతుమే। చేయిజారెపోయె నెందుగాంచు
వారమే॥ ఏమి॥

(21) అనుబంధము-ప్రసూన-ఆభేరి-ఆది
చనుమమ్మా। పరిమళా। సరసూనిం దేవా॥ తటియించూడా
వానా। తనిదెచ్చుదాక। యెటునావిటునా। పటుబాహులచేర్చ
దవో। తాళజాలనేనిక॥ చనుమమ్మా॥

2 గడియారెండుకయుగమాను । గడెనాకీవేళ । లలనా । కుటిలనా । వలకేనినిగూర్పగదే । సిదామేలు మరువను॥ చనుమ॥

(22) అనుబంధము-వి-సా— బెంగాళీ-ఝంపె ఛాపు

ఆహా ప్రసూనా । హా నామన్మోహారీ॥ ఆహా॥

కరుణించియేలా । నాకడకీవ్రరావా॥ ఆహా ప్ర॥

2 యెందూజూచిననీదే । యందాము పొడసూపు।

అందావుచేతిక । అదినాపారబ్ధామా॥ ఆహా ప్ర॥

(23) అనుబంధము-పరిమళ-(అయిపడమునిమనిచెర-వరస)

కళలకుకలువచెలికి । దులాగు మొగము । నలునువాడె హా । అలరువిల్తుడే । అధికసుందరుడే।కలయి । కలకు । లచులలనయెంతధన్యయో యెంతమాన్యమో । యెంతగణ్యయో । యెంతపుణ్యయే । యెంతశీలయో॥ కళ॥

(24) అనుబంధము పరిమళ-హంసధ్వని ఆది-డైలాగు

చాలుజాలునోపురుషా । సతులజూచి కల్కరింపజెల్లునె॥ చాలు॥

ఇందునొక్క పున్నాగముగూరిచి । కుందలతకు జేకూర్పగబల్కగ । సందుచేసికొని సరిసత్వంబును । గొనకుంచు గ్రిగుకొనగ బల్కెదు॥ చాలు॥

వి-సా-2 మందయానకోపమేల । నాయందు దోషమేమినన్ను జెందిన॥ మంద॥

కుందలతపునీప్రచూడ నేనును । చందనంపువృక్షవరము కానవె। పొందుగూడ సౌఖ్యమనుభవింతును । యిందువదన వేగనన్ను జేకొను॥ మందయా॥

(25) అనుబంధము వి-స-పరి-డైలాగు మోహాన అట

వి-సా-మోహనాంగియేలుకోవే । మోహమూపజాలనే । పోజాలనె । విడజాలనె॥

ఆమారుండుశరములనా । సారంబునడచెమనా । సారననుగొనిప్రా
ణా । ధారివయిమారుఁ । కీరివ యికేళిగో దెబ్బను॥ మో॥

పరి—విజ । యాసారధియికని । విన్నపంబు । చాలుపో । యికనేల
పో యిక దాళుపో ।

నీసరసతయు దెలిసెనుకో । విరసములు చెల్లవుపో । పరుషముల వి
ననికపో । సురసతులకెనయగు సుందరులయాపొత్తు రాదిక॥ విజ॥

(26) అనుబంధము-ప్రిసూని-వి-సా-దైలాగు-హంసుస్తానితోడి-ఏక

ప్రిసూ—చాలుచాలు దూరముంకుమా । నినరసత్వమెల్లాను । పర
సత్వమగాన॥ చా॥

వి-సా-కోమలాంగి తప్పుసెపు । యింతకోపామ । నినుప్రేమూపు
మ । నాకు। గో॥

ప్రిసూ-టక్కరికాడానా । చెక్కిలినిదిర్పింప । గిక్కునసంటితి । గాని
చూపింతునె॥ చా॥

వి-సా-కల్కిరో నామోవి । కాన్క యూనో కాదో । కులుక్కతో జూపిం
పకున్నానమ్మాను॥

(27) అనుబంధము-వి-సా-ప్రిసూ దైలాగు-కేదార-రూపకము

వి-సా-దయగనుమా । తరుణీ । తాళజాల । ఏలకోవె॥ దయ॥

ప్రిసూ-తగదికపోరుమణా । తాళ్మెజెందినీపుకిని॥ తగ॥

వి-సా-విరాళిసైపగదే । మరాళిబోలినగదె । విగానపు । కరాననను ।
సరాసరిగవరింపుమిక॥ దయ॥

ప్రిసూ-పరాభవింపవెనన్ । విగానబోలినలెయీ । సరోజముఖి। కరం
బుగొన । దరంబగునె । భరింపనిక॥ తగది॥

వి-సా-నీ । కౌగిలిదయనీ । యంగదెతరుణీ । వీలాసగతి। నలంచగదె।
సలాములివె వీలాసినిరో॥ దయ॥

ప్రిసూ-నా । కౌగిలితగునా । నీకిదె ప్రాణా । ధారమెమన । సారునె
సుర । నారుల సుఖసారముగాన॥ తగదిక॥

(28) అనుబంధము-వి-సా-రాగ-పీల్వా-రూపకము ద్రైలాగు

వి-సా-దయగనుమా । రాగవల్లీ । తప్పుచేసినానునీ।
తనయులుపిల్వగవచ్చితి । దరలువాడనె॥ దయ॥
రాగ-తస్కరుడా నిన్నువిడువ । దండింపకమాననిపుడు।
ముమ్కరమేనామేసుతల । ముద్దులాడగా॥ తస్క॥
ప్రిసూ-అమ్మమేమువరియించితి మమ్మనీవిడువుమమ్మ।
ఇమ్మెయికూతులబతులగా । నెనయజేయుమా॥
రాగ- కూతులైననా యూజను । గానకదొంగనొకనిగూడ।
ఖ్యాతిమెనేసమ్మతింప । కడకుబోగదె॥ తస్క॥
పరి-ఏలయింతయాగ్రహంబు । జాలిలేదెనీకుమదిని।
తాలిమిగొనివాని మాకు। దయితుజేయుమా

(29) అనుబంధము-ద్రైలాగు కమాచి-అట

రాగవల్లి-తప్పుచేసితినెట్టటోనా ।తండ్రినమరంక్షిపుమా । యొప్పులాడ
వునాగుపిల్లల । నొప్పుగావరియింపుమా॥ తప్పు॥
వి-సా-నిన్ను నీమున్నరికమును నే । నున్ను జేగుకయుందునే । యెన్ను
విధములవేడిననునన్ । మన్ననంబును జేసనే॥ నిన్ను॥
ప్రిసూ- తెలివితక్కువ ముసలినుండను । చలముచేసాధింతువే
ఫలమెనీకపకీర్తికాదా ! ప్రాణదానంబీగదే॥ తెలి॥
ప-రి-క్షత్రియుడనై ముసలిదానిని । జంపగౌరవముందునే।
ఆత్రిపడితాటకనుజంపిన । యఘుయుబాసెనె రాముడు॥ క్ష॥
వి-సా-ఏలబ్రతిమాలంగ మిమ్మిక । యేలదలపనుపొంతికన్।
మేలమాడుటకాదు శిక్షకు మీారుకూడ సమర్థులే॥

(30) అనుబంధము వి-సా-ముఖారి-ఆది

హోయింతులార! । యింకేమిబ్రతుకు॥ హా॥

1 ఆప్రసవముచోరూ । లపహరించిపోవగా।

యీప్ర । పంచ । మేల । నాకిక॥ హోయింతు॥

2 జనకునిగుర్తింపనాన్న । సాధించినానని।

మానసమందున సంతసమాదితి॥ హా॥

సంపూర్ణము.

సంగీత కృష్ణలీల. వెల 1—0—0.

(గ్రంథకర్త)

(సంపన్ముడుంబ శింగరాచార్యులుగారు.)

(జగ్గయ్యపేట)

ఇందు శ్రీకృష్ణుని జననము మొదలు కంసవధ వఱకు విపులముగా వ్రాయబడినది. ప్రదర్శకుల కనుకూలముగా నుండునట్లు కొన్ని నూతనరంగములు చేర్చబడినవి. రాధాకృష్ణుల సంభాషణ మతివిచిత్రముగా నుండును. ఇట్టి నూతన పద్ధతులతో నిదివర కెవ్వరును వ్రాసి యుండలేదు. బ్ర॥ శ్రీ॥ వేదమూర్తులైన కేతవరపు రామకృష్ణశాస్త్రులుగారిచే బహు చక్కఁగా వ్రాయఁబడిన కీర్తనలు, పాటలు, దీనికనుబంధముగాఁ జేర్చఁబడినవి. కొద్దిప్రతులు మాత్రమే గలవు. త్వరపడుడు.

సంపూర్ణ రామాయణము వెల రు 1—4—0.

(గ్రంథకర్త-కొడాలి సత్యనారాయణరావుగారు.)

ఈనాటకము ప్రచురము కాకముందే యనేక నాటకసమాజములవారు ప్రదర్శింప నుద్యుక్తులై యున్నారు. రంగస్థలములకు దీని యుపయోగము కిదియే తార్కాణము. మృదుమధురమగు శైలి, ఇందు చక్కని సాంగ్సు కూడఁ గలవు.

త్వరపడుడు.—ఆలస్యము చేసినచోఁ బ్రతులు దొరకవు.

వలయువారు:—

కురుకూరి సుబ్బారావు, బుక్ సెల్లర్.

భీమడోలు కృష్ణాజిల్లా,

...వ్రాయవలెను.

National Library,
Calcut...
DBA000004521TEL

కంఠాభరణము.

వెల రు. 1—0—0.

(గ్రంథకర్త: పానుగంటి లక్ష్మీనరసింహరావుగారు)

ఈనాటకము చదువుట మొదలిడినతోడనే చిరునవ్వు, చదువుచున్నకొలది నవ్వు, వెఱ్ఱిరామశాస్త్రిలమాటలు వినుటతోడనే ఇక మఱి నవ్వు, సుబ్బలక్ష్మి వెఱ్ఱిరామశాస్త్రిల సంభాషణము కడుపుబ్బ నట్టుల నవ్వు. శ్రీకృష్ణారావునకు రుక్మిణికి జరుగు సంభాషణము విని పరిశుద్ధమగు నానందము. నవాబుగారి కోర్టు. రంగాసాహెబు పకపక నవ్వు. ఇకను ఆసుకవుల ధోరణి. సుబ్బిసెట్టి వచ్చినప్పుడు చెప్పనక్కరయే లేదు. ఒకసారి చదివినవాండ్ల కిందలి వెఱ్ఱిరామశాస్త్రిలు కనులయెదుట పాటలుపాడుచు తాండవమాడుచున్నట్లుండును. సుబ్బిసెట్టి పలుకులు, సరసము చెవులకు వినబడునట్లుండును. ఆసుకవుల గంగామహోత్తరంగ ఘోషము చెవులలో గింగురుమని మ్రోగుచుండును. రుక్మిణీ సుధామధురాలాపనములు మనసునకు చక్కని నీతిని బోధించుచుండును. పాలపొంగువలె ఒక్కసారి వచ్చునవ్వు తీరకాదు. మెలుగులాటి యుత్తరువలె స్వచ్ఛగంగోదకమువలె చారుశారదపూర్ణిమా చంద్రబింబమువలె ఆనందజనకముగ మనోహరముగ నుండును.

రాధాకృష్ణ.

వెల రు. 1—0—0.

(పానుగంటి లక్ష్మీనరసింహరావుగారు)

చక్కని చిన్న నాటకము. రాధకును, శ్రీకృష్ణునకు గలప్రేమ జీవాత్మకును, పరమాత్మకును గల యాధ్యాత్మిక సంబంధమువంటిది గాదని ఈనాటకము బోధించును. శారదుని హాస్యప్రసంగములు ఆనందజనకములు. ఈనాటకము చదువుచుండగా కలియుగము మాటమరచి నాకాంతమరచి మరచి నాదైన పురుషజన్మంబుకూడ నింతగా నేనురాధికా కాంతనైతి. భక్తిరసప్రధానమైన నాటకరాజము.

కలభాషిణి.

వెల రు. 0—12—0.

(గ్రంథకర్త: కవిరాజ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారు)

ఇది శృంగారపు ముద్ద. స్వర్గలోక వేశ్యకాంతల చమత్కారములు. ఇద్దరు రంభలు, ఇద్దరు నలకూబరులు. నొకరి కొకరు తెలియక చేసిన మహాద్భుతములు. మృదుమధురగానము, నారదుని చర్యలు, ఎంతయో వింతగా నానావృత్తములతో వర్ణింపబడినది.

ప్రద్యుమ్నోపాఖ్యానం.

పద్యకావ్యము వెల 0—12—0

(గ్రంథకర్త: శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు)

ఇందు మన్మథుడు ప్రద్యుమ్నుడై పుట్టి, యొక చేపచే మ్రింగబడుటయు, రతి మాయావతియై, శంబరునింట వానిం బెంచి పెండ్లిచేసుకొనుటయు, లోనగు చిత్రములున్నవి. కల్పనలు నూతన ఫక్కిగా వ్రాయబడినవి.

భక్తచింతామణి.

పద్యకావ్యము వెల రు. 0—8—0.

(గ్రంథకర్త: వడ్డాది సుబ్బారాయుడుగారు)

ఇది పదమూడవకూర్పు. భక్తిరసప్రధానము. వేలకువేలు ఖర్చు అగుచున్నవి. ప్రతివారి హస్తమందున వుండి తీరవలసిన పుస్తకరాజమిదియే దీనిగురించి విశేషము వ్రాయబనిలేదు.

వలయువారు:—కురుకూరి సుబ్బారావు,

బుక్కు సెల్లర్,

భీమడోలు, కృష్ణాజిల్లా.